

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

Voice of the leader

రాష్ట్రంలో ఏ వర్గమైనా సంతోషంగా ఉందా? ఉద్యోగులు జీతమడిగితే జైలుకెళ్లే దుస్థితి తెచ్చిందెవరు? వెయ్యి తప్పులు చేసిన తుగ్లక్ సీఎంనుంచి రాష్ట్రాన్ని మనమే కాపాడుకోవాలి. 25 ఏళ్ల క్రితమే యువతకు ఐటీ అనే ఆయుధమిచ్చాను. దాన్ని ఓటుగా మార్చి విచక్షణతో ప్రయోగించండి. వైసీపీ ప్రభుత్వానికి కౌంట్‌డౌన్ మొదలైంది. 82 రోజుల్లో సర్కారుకు నూకలు చెల్లడం ఖాయం.

\- చంద్రబాబునాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER

నేడు అరకు, మండపేటలో రా.. కదలిరా సభలు

7

ఇంత నీచుడివా జగన్: ధూళిపాళ్ల

6

ఏపీ సర్కారుకు సుప్రీంలో ఎదురుదెబ్బ

6

# రాయలసీమ ద్రోహి జగన్‌రెడ్డి

## ఐదేళ్లలో సీమకు చేసిందేమిటి? ◆ కడప గడ్డపై చంద్రబాబు సింహగర్జన



- సొంత జిల్లాకు ఈ సీఎం ఏం చేశారు?
- వచ్చే ఎన్నికల్లో పులివెందులలో టీడీపీ గెలవడం ఖాయం
- జగనన్న బాణం రివర్స్ గేర్‌లో వస్తోంది
- విలువలు లేని వ్యక్తులు రాజకీయాలకు అనర్హులు
- బాబాయిని చంపిందెవరు?
- అధికారంలోకి వచ్చాక కరెంటు చార్జీలు పెంచం

4

6 కౌంట్‌డౌన్ కామెంట్రీ



వైసీపీ పాలనలో రాష్ట్రంలోని ఏ వర్గమూ సంతోషంగా లేదు. ఉద్యోగులు జీతాలు అడిగితే -జైలుకెళ్లాల్సిన పరిస్థితి. వెయ్యి తప్పులు చేసిన జగన్ కౌంట్‌డౌన్ మొదలైంది. అహంభావి పతనం తప్పదు.

రా.. కదలిరా సభలో చంద్రబాబు ఆగ్రహం

ఏ ఖర్మం చేసుకుందో
ఆరు కోట్ల ఆంధ్ర జనం!
ఐదేళ్లుగ పీడించెను..
జగనురూప దుష్టగ్రహం!!

ఏ వర్గం -మెచ్చెనులే
వైకాపా ఏలుబడి..!
కుప్పకూలు టైమొచ్చెను
వైసీపీ బతుకు బండి!!

ఒకటి కాదు రెండు కాదు
నీ తప్పులు.. వెయ్యి!
'తప్పు'కోను ఛాన్స్ లేదు
జనం తీసె గొయ్యి!!

కౌంటుడౌను మొదలెట్టెను
తెలుగు జాతి దిక్సూచి..!
రాజకీయ దోపిడీకి
పోగాలం దాపురించి!!

\-మహాదేవ

## కోడికత్తి కేసులో అసలు ముద్దాయి జగన్‌రెడ్డే

- కోర్టుకు హాజరవ్వకుండా దళిత బిడ్డ శ్రీను జీవితాన్ని నాశనం చేస్తున్న జగన్
- అంబేద్కర్ విగ్రహాన్ని తాకే అర్హత కూడా జగన్‌కు లేదు
- మండిపడ్డ టీడీపీ నేతలు అచ్చెన్నాయుడు, వర్ల రామయ్య, కళావెంకట్రావు
- కోడికత్తి శ్రీను తల్లి దీక్షకు మద్దతుగా టీడీపీ దళిత నేతల నిరాహార దీక్ష

6



## 22న అయోధ్యకు చంద్రబాబు

8

తప్పులు చేసే అధికారులకు

## గిరీషా గతే: బొండా

7

## కోవర్ట్.. కేరాఫ్ కేశినేని

\- నాగుల్ మీరా

8

# గాలి మారుతోంది..!



- వెయ్యి తప్పులు చేసిన జగన్‌ను ఇంకా భరిస్తారా
- జగన్ విశ్వసనీయత పెద్ద ఫార్స్
- హోదా తెచ్చాడా, సీపీఎస్ రద్దు చేశాడా, మద్యం నిషేధించాడా?
- ఎర్రచందనం స్మగ్లర్లకు అసెంబ్లీ టిక్కెట్లా?
- టీడీఆర్ బాండ్ల అక్రమార్కులను వదిలేది లేదు
- తిరుమల పవిత్రతను దెబ్బతీశారు
- దొంగ ఓట్ల అక్రమాలకు అధికారులు మూల్యం చెల్లించక తప్పదు
- వెంకటగిరి "రా. కదలిరా" సభలో చంద్రబాబు

2

## ఉమ్మడి చిత్తూరు జిల్లాకు జగన్ మొండిచేయి

- హంద్రీనీవా నీళ్లు తెస్తానన్న హామీ ఏమైంది?
- చేనేతల హామీల్లో ఏ ఒక్కటీ అమలు చేయని జగన్




3

జగన్‌రెడ్డి హామీలు - నీటిమీద రాతలు - 18

# గాలి మారుతోంది..!

- వెయ్యి తప్పులు చేసిన జగన్‌ను ఇంకా భరిస్తారా
- జగన్ విశ్వసనీయత పెద్ద ఫార్స్
- హెూదా తెచ్చాడా, సీపీఎస్ రద్దు చేశాడా, మద్యం నిషేధించాడా?
- ఎర్రచందనం స్మగ్లర్లకు అసెంబ్లీ టిక్కెట్లా?
- టీడీఆర్ బాండ్ల అక్రమార్కులను వదిలేది లేదు
- తిరుమల పవిత్రతను దెబ్బతీశారు
- దొంగ ఓట్ల అక్రమాలకు అధికారులు మూల్యం చెల్లించక తప్పదు
- వెంకటగిరి "రా. కదలిరా" సభలో చంద్రబాబు




వెంకటగిరి: రాష్ట్రంలో రాజకీయ గాలి మారుతోందని టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు అన్నారు. రాష్ట్రాన్ని రివర్స్ గేర్ లో నడిపించిన తుగ్లక్ పని అయిపోయిందన్నారు. పురాణాల్లో శిశుపాలుడు 100 తప్పులు చేస్తే, నేడు ఈ జగనాసురుడు వెయ్యి తప్పులు చేశాడు.. ఇంకా భరిద్దామా అని ప్రజలను ప్రశ్నించారు. తిరుపతి జిల్లా వెంకటగిరిలో శుక్రవారం మధ్యాహ్నం జరిగిన రా..కదలిరా సభలో చంద్రబాబు మాట్లాడారు. రా.. కదలిరా కార్యక్రమానికి వెంకటగిరి గర్జించింది.. వెంకటగిరి ఒకప్పుడు నెల్లూరు జిల్లాలో ఉండి ఇప్పుడు తిరుపతికి వచ్చింది.. జిల్లా మారింది కాని వెంకటగిరి రాత మారిందా? ఏమైనా అభివృద్ధి జరిగిందా? ఎవరైనా ఆనందంగా ఉన్నారా? విధ్వంసకర పాలనను తరిమివేయడానికే రా. కదలిరా కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని ఉద్ఘాటించారు.

## వెయ్యికి పైగా తప్పులు దాటిన తుగ్లక్

జగన్ పాలన బాగోలేదని చెప్పిన వ్యక్తి ఆనం రాంనారాయణ రెడ్డి. అందుకు ఆయన మీద ఏ విధంగా ప్రవర్తించాడో అందరం చూశాం. ఆయన ఎన్టీఆర్, రాజశేఖర్ రెడ్డి హయాంల్లో మంత్రిగా చేసిన ఆనం మాటే జగన్ రెడ్డి వినలేదు. ఆయన అడిగింది మంత్రి పదవి కాదు. ప్రజాహితం కోసం కోరితే దూరం పెట్టారు. అలాంటి సీనియర్ నాయకులను లెక్కచేయని అహంభావి జగన్ రెడ్డి. కురుగొండ్ల రామకృష్ణ నియోజకవర్గం ఇంచార్జ్ గా 5 ఏళ్లు పోరాడారు. శిశుపాలుడు 100 తప్పులు చేసే వరకు శ్రీకృష్ణుడు భరించారు. ఈ తుగ్లక్ ఇప్పటికే 1000 తప్పులు చేశాడు. ఇంక భరించలేము. మనకు ఇంకా 82 రోజులే సమయం ఉంది. జగన్ రెడ్డికి కౌంట్ డౌన్ మొదలయ్యిందని చంద్రబాబు అన్నారు.

## ఏ ఒక్క వర్గం బాగుపడలేదు

రాష్ట్రంలో రైతులు, యువత, మహిళలు, ఏ వర్గమైనా ఆనందంగా ఉన్నారా? రాష్ట్రంలో ప్రజలకు రక్షణ ఉందా? పేదలు తిండే తినే పరిస్థితి లేదు. ఆఖరికి పండుగ కానుకలను కూడా రద్దు చేశారు. అన్న క్యాంటీన్లు నిలిపివేశారు. ప్రభుత్వ ఉద్యోగుల పని అగమ్యగోచరం. జీతాలు పెంచమని అడగడం కంటే 1వ తారీఖు జీతాలు వెయ్యమని అడిగే పరిస్థితికి వచ్చారు. అడిగితే జైలుకు పోతామని భయంతో అడగకుండా రాజీ పడుతున్నారు. చిరు వ్యాపారస్థుల పరిస్థితి బాగోలేదు. వెంకటగిరి అంటే గుర్తుకు వచ్చేది చేనత రంగం. వెంకటగిరి చీరలు ప్రత్యేకం. ఒక్క చేనేత కార్మికుడైనా బాగుపడ్డారా? టీడీపీ హయాంలో 50 ఏళ్లకే పింఛన్లు ఇచ్చాం. కష్టం వస్తే ఆదుకున్నాం. 2015లో వరదలు వస్తే రూ.15వేలు కుటుంబానికి ఇచ్చాం. జగన్ పాలనలో ఏ కులమైనా బాగుపడిందా? ఆఖరికి రెడ్డి కులస్థులు కూడా అథోగతి పాలవుతున్నారని చంద్రబాబు విమర్శించారు.

## జగన్ పంపేయాలి.. రాష్ట్రాన్ని కాపాడుకోవాలి

చెన్నైతో తిరుపతి, నెల్లూరుని లింక్ చేసి పారిశ్రామిక హబ్ గా చేయాలనుకున్నాం. వీటిని కనెక్ట్ చేస్తూ రోడ్లు వేశాం. తిరుపతిని ఎలక్ట్రానిక్ హబ్ గా చేశాం. సెల్‌కాన్, కార్బన్, డెక్కన్ వంటి అనేక కంపెనీలు తిరుపతికి తెచ్చాం. అక్కడ కంపెనీల్లో పని చేయించుకునేందుకు వెంకటగిరి నుంచి యువతను బస్సులో తీసుకువెళ్లుతున్నారు. హీరో మోటార్స్, అపోలో టైర్లు, రిపబ్లిక్ ఫోర్స్ కంపెనీలు శ్రీ సిటీలో పెట్టి యువతకు ఉద్యోగాలు ఇచ్చాం. దేశంలోనే మంచి సంస్థలను తీసుకువచ్చాం. కాని నేడు అన్నీ పోయాయి. జగన్ రెడ్డికి ఓటమి భయం పట్టుకుంది. ప్రజలు గెలవాలి.. జగన్ పోవాలని చంద్రబాబు అన్నారు.

## టీడీఆర్ బాండ్ల అవినీతిని వెలికితీస్తాం

నాడు టీడీపీ హయాంలో రూ.16 లక్షల కోట్ల పెట్టుబడులు తెస్తే జగన్ 24 శాతం నిరుద్యోగం పెంచాడు. ఏటా జాబ్ క్యాలెండర్ ఇస్తానని నిరుద్యోగులను మోసం చేశాడు. మనం దక్షిణ కొరియా ప్రభుత్వంతో మాట్లాడి కియా లాంటి కార్ల పరిశ్రమను తీసుకువస్తే జగన్ మాత్రం ఇక్కడ ఉన్న అమర్ రాజా కంపెనీని తరిమేశాడు. జాబు కావాలంటే బాబు రావాలి. బాబు రావాలంటే మీరు పని చేయాలి. తిరుపతి సహా అనేక నగరాలు, పట్టణాల్లో టీడీఆర్ బాండ్స్ లో రూ.25వేల కోట్ల అక్రమాలు జరిగాయి. భూ సేకరణలో నష్టపోయిన భూములకు పరిహారం కింద టీడీఆర్ బాండ్ల పేరిట భారీ కుంభకోణానికి పాల్పడ్డారు. అనేక చోట్ల మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికార పార్టీ నేతలు టీడీఆర్ బాండ్ల పేరిట వేల కోట్ల రూపాయలు దోచుకున్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే విచారణ జరిపించి తప్పు చేసిన వాళ్లందరినీ శిక్షిస్తామని చంద్రబాబు హెచ్చరించారు.

## ఎర్ర చందనం స్మగ్లర్లకు రెడ్ కార్పెట్టా?

ఎర్రచందనం వైసీపీ నాయకులకు ఆర్థిక వనరుగా మారింది. ఈ 5 ఏళ్లల్లో ఒక్క ఎర్రచందనం దొంగను పట్టుకున్నారా? ఎర్రచందనం స్మగ్లర్లకు రెడ్ కార్పెట్ వేస్తున్నారు. ప్రజాసందను దోచేస్తున్నారు. టీడీపీ హయాంలో ఎర్రచందనాన్ని ఉక్కుపాదంతో అణచివేశాం. నేడు సాక్షాత్తు స్మగ్లర్ కే చిత్తూరు ఎమ్మెల్యే సీటు ఇచ్చారు. ఎర్రచందనం స్మగ్లింగ్‌లో రూ.7,500 కోట్లు దోపిడీ చేశారు. తిరుమల భక్తుల కోసం నాడు టీడీపీ హయాంలో రూ.630 కోట్లతో గరుడ వారధి తీసుకువస్తే జగన్ గంజాయి తెచ్చారు. తిరుపతిని మనం ఒక టెంపుల్ సిటీగా ప్రమోట్ చేస్తే జగన్ దొంగ ఓట్ల సంస్కృతి తెచ్చారు. వెంకటేశ్వరస్వామి ఆలయాన్ని అపవిత్రం చేస్తున్నారు. ఆయనకు అపచారం చేస్తే ఆ దేవుడు మిమ్మల్ని వదలిపెట్టరు. కొండపై అన్నదానం కార్యక్రమాన్ని కూడా పాడు చేశారు. నాశిరకం అన్న ప్రసాదాలు వడ్డిస్తూ భక్తుల మనోభావాలు దెబ్బతీస్తున్నారు. దివంగత నేత ఎన్టీఆర్ తిరుమల కొండపై అన్నదానాన్ని ప్రారంభించారు. నాడు కార్పస్ ఫండ్ కూడా వచ్చింది. జగన్ ప్రభుత్వం అన్నదాన ప్రాశస్త్యాన్ని దెబ్బతీస్తోందని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు.

### కాంట్రాక్టర్లు ప్రభుత్వాన్ని బ్లాక్ లిస్ట్‌లో పెడుతున్నారు

పెండింగ్ బిల్లులు, కాంట్రాక్టర్ల ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయి. జగన్ పాలనలో నష్టపోని వ్యక్తి లేదు. కాంట్రాక్టర్లకు రూ.95వేల కోట్ల బకాయిలు పెట్టారు. 43 మంది కాంట్రాక్టర్లు ఆత్మహత్యలు చేసుకున్నారు. ఆఖరికి బిల్లు రాక వైసీపీ సర్పంచ్ కూడా ఆత్మహత్య చేసుకున్నారు. ఒకప్పుడు ప్రభుత్వాలు కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్ట్ లో పెట్టేవి. ఇప్పుడు రివర్స్ లో కాంట్రాక్టర్లే ప్రభుత్వాన్ని బ్లాక్ లిస్ట్ లో పెడుతున్నారు. టెండర్ పిలిస్తే ఎవ్వరూ రావడం లేదని చంద్రబాబు ఎద్దేవ చేశారు.

## దోచుకొని దాచుకోవడమే జగన్ నైజం

ఎర్రచందనంతో పాటు ఇసుకను దండుకుంటున్నారు. 40 లక్షల మంది భవన నిర్మాణ కార్మికుల పొట్ట కొట్టారు. మనం ఉచిత ఇసుకను ఇస్తే నేడు ఇసుకలో అడ్డం గా దోచుకుంటున్నారు. మంగంపేట బెరైటీస్, గ్రానైట్, లెటరైట్, లైమ్ స్టోన్, బీచ్ శాండ్ అన్నింటిలో దోపిడీకి పాల్పడుతున్నారు. రైతుల పొలాల్లో ఉండే మట్టిని కూడా అక్రమంగా తవ్వుకుని చెన్నైకి తీసుకుపోతున్నారని చంద్రబాబు ధ్వజమెత్తారు.

## కేంద్రం ముందు మెడలు దించాడు

రివర్స్ టెండరింగ్ పేరుతో రాష్ట్రాన్ని రివర్స్ లో నడిపించారు. మూడు ముక్కలాట ఆడారు. ఆంధ్రప్రదేశ్ కు రాజధాని లేకుండా చేశారు. మాట తప్పను, మడమ తిప్పను అనేది జగన్ ఊతపదం. 98 శాతం హామీలు నెరవేర్చాం అన్నాడు. కేంద్రం మెడలు వచ్చి ప్రత్యేక హెూదా తెస్తానన్నాడు, యువతకు ఉద్యోగాలు వస్తాయన్నాడు, 5 ఏళ్లు అవుతోంది.. కేంద్రం మెడలు వంచాడా? కాదు జగనే మెడలు దించాడు. మద్య పాన నిషేదం చేస్తేనే ఓట్లు అడుగుతానన్నాడు. నేడు సొంత బ్రాండ్లు, నాసిరకం బ్రాండ్లు పెట్టి మన జీవితంతో ఆడుకుంటున్నాడు. అప్పు కోసం 25 ఏళ్లకు మద్యం ఆదాయాన్ని తాకట్టు పెట్టారు. జగన్‌కు ఓటు అడిగే హక్కు ఉందా? సీపీఎస్ వారంలో రద్దు చేస్తామన్నాడు. ఇప్పటికి ఎన్ని వారాలయ్యాయి. సీపీఎస్ రద్దు చేశాడా అని చంద్రబాబు ప్రశ్నించారు.

## మారుస్తున్న ఎమ్మెల్యేల్లో ఎక్కువ మంది దళితులే..

విలువలు లేని వ్యక్తులు రాజకీయాలకు అనర్హులు. జగన్ రెడ్డి విశ్వసనీయత ఎలాంటిదంటే.. దళితులను నమ్మించి ఓట్లేయించుకుని, నేడు 29 మంది దళిత ఎమ్మెల్యేలను మార్చాడు. జగన్‌రెడ్డి మారుస్తున్న ఎమ్మెల్యేల్లో ఎక్కువ మంది దళితులే. దళితులకు పాలన చేతకాదనేలా జగన్ చేతలున్నాయి. దళితులను అవమానిస్తున్నాడు. 5 ఏళ్ల నుంచి ఒక్క ఎమ్మెల్యేని మందలించకుండా ఇప్పుడు వేరే నియోజకవర్గాలకు ట్రాన్స్‌ఫర్ చేస్తున్నారు. మీ ఊరిలో చెత్త మరో ఊర్లో బంగారం అవుతుందా? దళితులను మాయ చేసి ఓట్లు వేయించుకుని, ఇప్పుడు అణగదొక్కుతున్నాడు. మరోసారి రాజకీయ కుట్రకు తెరలేపి, మోసంతో ఓట్లు వేయించుకోవాలని అనుకుంటున్నాడు. కనకపు సింహాసనమున శునకమును కూర్చుండబెట్టినా.. దాని వెనుకటి గుణములు మరచిపోదు. ఫ్యాక్షనిస్టు, నేరస్తుడు, మానసిక రోగి అని తెలిసినా.. నెత్తిన చెయ్యి పెట్టి ఒక్క ఛాన్స్ అనగానే బస్ అయిపోయి ఓట్లేశాం. చివరకి అందరం నష్టపోయామని చంద్రబాబు అన్నారు.

## దోపిడీకి బ్రాండ్ అంబాసిడర్లు వైసీపీ ఎమ్మెల్యేలు

వైసీపీ ఎమ్మెల్యేలు దోపిడీకి బ్రాండ్ అంబాసిడర్లుగా మారారు. వెంకటగిరికి కొత్త బిచ్చగాడులా వచ్చిన వైసీపీ సమన్వయకర్త.. పెన్నా నదిలో ఇసుకను వదలడు. తెల్లరాయి ని వదలడు. మొలకలకొండలో కొండలు తవ్వేశాడు. భూములు కబ్జా చేస్తున్నాడు. ఇక సూళ్లూరుపేట ఎమ్మెల్యే కలివేటి.. ఇసుక, మద్యం, గంజాయి, క్రికెట్ బెట్టింగుల్లో సిద్ధహస్తుడు. జగన్ రెడ్డి స్ఫూర్తితో అంతకు మించి అన్నట్లు వ్యవహరిస్తున్నాడు. గూడూరులో ఎమ్మెల్యే వర ప్రసాద్ ఇసుక, సిలికా దోపిడీ తేల్చాలంటే పుస్తకాలు సరిపోవు. క్లబ్బు డాన్సర్లు కూడా మహిళా సంక్షేమం గురించి మాట్లాడుతున్నారు. కోర్టుల్లోని సాక్ష్యాలు కూడా కొట్టేసే కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఒక మంత్రి. మద్యం, గ్రావెల్ దోపిడీతో జిల్లాను సైతం కొనేసే స్థాయిలో వెనకేసుకున్నాడు. అతడి మైనింగ్ దోపిడీకి రాష్ట్రంలోని మైన్స్ అన్నీ బెంబేలెత్తుతున్నాయి. కాళహస్తిలో ఎమ్మెల్యే బియ్యపు మధుసూధన్ రెడ్డి అవినీతికి అంతులేకుండా ఉంది. రేణిగుంటను కూతురికి, ఏర్పేడు తమ్ముడికి ఇచ్చేశాడు. ఆయన కాళహస్తిని ఆక్రమించుకున్నాడు. ఏడుకొండల వాడిని సైతం దోచుకునే వ్యక్తి తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి. ఇంతటి దుర్మార్గులొస్తారని ఎప్పుడూ ఊహించలేదు. ప్రశాంతమైన చిత్తూరులో ఇలాంటి దుర్మార్గులు అధికారంలోకి రాకూడదు. కండలేరు జలాశయం పనులు పూర్తి చేయలేదు. తెలుగు గంగ గాలికొదిలేశారు. సోమశిల హైలెవల్ కెనాల్, తోపుగుంట పనులు ఎందుకు పూర్తి కాలేదు? గూడూరులో ఫ్లై ఓవర్ నిర్మాణాలు ఎందుకు చేయలేదు? ఆక్వా రంగాన్ని ఆదుకునే బాధ్యత తీసుకుంటా. స్వర్ణముఖి నదిపై బ్రిడ్జి పనులు పూర్తి చేస్తానని చంద్రబాబు హామీ ఇచ్చారు.

## పేదరిక నిర్మూలనే నా లక్ష్యం

ప్రతి కుటుంబాన్ని పేదరికం నుండి బయటకు తీసుకొచ్చే బాధ్యత నాది. కుటుంబ వికాసం కోసం ప్రపంచంలోని తెలుగువారంతా ఏకం కావాలి. పేదరికం లేని సమాజ నిర్మాణానికి శ్రీకారం చుడదాం. పిల్లల భవిష్యత్తు కోసం ప్రతి ఇంట్లో దీనిపై చర్చ జరగాలి. నా ఆలోచన స్వర్ణయుగం.. జగన్ రెడ్డి ఆలోచన రాతియుగం. ప్రజలంతా సంతోషంగా ఉండాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలి. తిరుపతి పార్లమెంటులో ఏడు అసెంబ్లీ సీట్లు గెలుస్తున్నామని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు.

### దొంగ ఓట్ల కుట్రలో అధికారులకు శిక్షలు తప్పవు

ఏ పాలకుడైనా అభివృద్ధి చూసి ఓట్లు అడుగుతారు. కాని ఈ దుర్మార్గుడు మాత్రం ఓట్ల విధ్వంసానికి పాల్పడ్డాడు. చంద్రగిరి నియోజకవర్గంలో లక్షా 15వేల దొంగ ఓట్లు చేర్చారు. దానిని జగన్ వత్తాసు పలుకుతున్నారు. దొంగ ఓట్ల కుట్రలో భాగం పంచుకున్న అధికారులకు శిక్షలు పడుతున్నాయి. గతంలో తిరుపతి ఉప ఎన్నిక సందర్భంగా దొంగ ఓట్లపై నమోదైన కేసును వెనక్కి తీసుకోవాలంటూ టీడీపీ నాయకురాలు పనబాక లక్ష్మి ఇంటికి అధికారులు ఇప్పుడు క్యూలు కడుతున్నారు. కేసు వెనక్కి తీసుకునే పరిస్థితి లేదు. మిమ్మల్ని బోను ఎక్కిస్తాం. దొంగ ఓట్లతో మనుషులు బతికి ఉండగానే చంపేస్తున్నారు. ఇటువంటి దుర్మార్గులకు శిక్షలు తప్పవని చంద్రబాబు హెచ్చరించారు.



చైతన్యరథం

# ఉమ్మడి చిత్తూరు జిల్లాకు జగన్ మొండిచేయి

**• హంద్రీనీవా నీళ్లు తెస్తానన్న హామీ ఏమైంది? • చేనేతల హామీల్లో ఏ ఒక్కటీ అమలు చేయని జగన్**

## జగన్‌రెడ్డి హామీలు - నీటిమీద రాతలు - 18

*(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - అమరావతి)*

అబద్దాలు, మోసం, వంచనకు ప్రతిరూపమైన జగన్... చిత్తూరు జిల్లాకు మొండిచేయి చూపించారు. పాదయాత్ర సందర్భంగా ఉమ్మడి చిత్తూరు జిల్లాకు 27 హామీలు ఇచ్చి, 25 హామీలను గాలికొదిలేశారు. ప్రశాంతమైన జిల్లాను ఎర్రచందనం, ఇసుక, గంజాయి మాఫియాలకు అడ్డగా మార్చేశారు. అధికారంలోకి వచ్చినప్పటినుంచి అడ్డగోలు దోపిడీపై తప్ప అభివృద్ధిపై దృష్టిసారించిన దాఖలాలు లేవు. జిల్లాకు హంద్రీనీవా నీళ్లు తెచ్చి, ఫ్లోరైడ్ సమస్య పరిష్కరిస్తానని చెప్పి మడపతిప్పారు. చిత్తూరు, తంబళ్లపల్లె, పెద్దమాండ్యం మండలాలకు ఆయువు పట్టైన పెద్దేరు ప్రాజెక్టును అభివృద్ధి చేస్తామని చెప్పి పట్టించుకోలేదు. చిన్నేరు దబ్బలగుట్ట ప్రాజెక్టులతో భూములు కోల్పోయిన వారికి నష్టపరిహారం అందిస్తామని మాట తప్పారు. చేనేతలకు ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయలేదు. జిల్లాకొక చేనేత పార్కు ఏర్పాటు చేస్తానని, చేనేతలకు ఐసీఐసిఐ లాంబార్డ్ కార్డు ఇస్తామని, మగ్గం షెడ్లు, చేనేత పార్కులను ఏర్పాటు చేస్తామని పట్టించుకున్న పాపానపోలేదు. పైడిపాలెం ప్రాజెక్టు పూర్తిచేస్తానని, కుప్పంను అన్ని విధాలుగా తీర్చి దిద్దుతానని, గండికోట నుండి లిఫ్ట్ ద్వారా చిత్రావతికి కృష్ణానది నీళ్లిస్తానన్న చెప్పి హామీలకు నీళ్లొదిలారు. ఉద్యోగాలు లేని వారికి శ్రీసిటీలో ఉద్యోగాలు కల్పిస్తామని నిరుద్యోగులను నిండా ముంచారు. జగన్మోసానికి గురైన చిత్తూరు జిల్లా ప్రజలు తగినవిధంగా బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారు.

### ఉమ్మడి చిత్తూరు జిల్లా

| | |
|---|---|
| చిత్తూరుజిల్లాకు జగన్‌ఇచ్చిన హామీలు | - 27 |
| పూర్తిగా అమలైనవి | - 1 |
| పాక్షికంగా అమలైనవి | - 1 |
| పూర్తిగా అమలు కానివి | - 25 |
| అమలు చేసిన హామీల శాతం | - 8% |
| అమలు చేయని హామీల శాతం | - 92% |




| క్రసం. | జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ | అమలు స్థితి |
|---|---|---|
| | *తంబళ్లపల్లె - తేదీ:29.12.2017* | |
| 1. | చిత్తూరు జిల్లాకు హంద్రీనీవా నీళ్లు ఇస్తా. | అమలు కాలేదు. |
| 2. | ఫ్లోరైడ్ సమస్య పరిష్కరిస్తా | అమలు కాలేదు. |
| 3. | తంబళ్లపల్లెలో వేరుశనగ, చెరుకు, మామిడి, టమాట పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తాం. | అమలు కాలేదు. |
| 4. | కస్తూర్బా విద్యాలయాల్లోని టీచర్లను రెగ్యులర్ చేస్తా. | పాక్షికంగా అమలు. |
| 5. | తంబళ్లపల్లె, పెద్దమాండ్యం మండలాలకు ఆయువు పట్టైన పెద్దేరు ప్రాజెక్టును అభివృద్ధి చేస్తాం. | అమలు కాలేదు. |
| 6. | చిన్నేరు దబ్బలగుట్ట ప్రాజెక్టులతో భూములు కోల్పోయిన వారికి నష్టపరిహారం అందిస్తా. | అమలు కాలేదు. |
| 7. | జానపద కళాకారులను ఆదుకుంటాం | అమలు కాలేదు. |
| 8. | మల్లయ్యకొండ మైనింగ్ కు వ్యతిరేకంగా పోరాడతా. | అమలు కాలేదు.. |
| 9. | జిల్లాకొక చేనేత పార్కు ఏర్పాటు చేస్తా | అమలు కాలేదు. |
| 10. | చేనేతలకు ఐసీఐసిఐ లాంబార్డ్ కార్డు ఇస్తా | అమలు కాలేదు. |
| 11. | మగ్గం షెడ్లు, చేనేత పార్కులను ఏర్పాటు చేస్తాం | అమలు కాలేదు. |
| | *పుంగనూరు - 06.01.2018* | |
| 12. | పుంగనూరులో నెలకొన్న ప్రతి సమస్యను పరిష్కరిస్తా. | అమలు కాలేదు. |
| 13. | పుంగనూరు డిపోకు బస్సులు కేటాయిస్తాం. | అమలు కాలేదు. |
| 14. | కోళ్లకుంటవారిపల్లె రిజర్వాయర్ ను, సమ్మర్ స్టోరేజ్ ట్యాంకును నిర్మిస్తాం. | అమలు కాలేదు. |
| 15. | బీడీ కార్మికులకు గిట్టుబాటు కూలి లభించేలా చర్యలు | అమలు కాలేదు |
| 16. | గ్రామ సచివాలయాలు ఏర్పాటుచేసి సేవలందిస్తాం | అమలైంది |
| 17. | పైడిపాలెం ప్రాజెక్టు పూర్తిచేస్తా | అమలు కాలేదు |
| 18. | కుప్పంను అన్ని విధాలుగా తీర్చి దిద్దుతా | అమలు కాలేదు |
| 19. | గండికోట నుండి లిఫ్ట్ ద్వారా చిత్రావతికి కృష్ణానది నీళ్లిస్తా | అమలు కాలేదు |
| 20. | అనంతపురం జిల్లా మధ్య కెనాల్ ద్వారా చిత్తూరుకు నీళ్లిస్తా | అమలు కాలేదు |
| 21. | సదుంలో 30 పడకల ఆసుపత్రి నిర్మిస్తా | అమలు కాలేదు |
| 22. | పుంగనూరులో కోళ్లకుంటవారిపల్లె రిజర్వాయర్ పూర్తి చేస్తా | అమలు కాలేదు |
| 23. | పుంగనూరులో ముస్లిం మైనారిటీల సమస్యలు పరిష్కరిస్తాం. | అమలు కాలేదు. |
| | *శ్రీకాళహస్తి నియోజకవర్గం - 19.01.2018* | |
| 24. | విమానాశ్రయం కోసం పేదల నుండి తీసుకున్న భూములను తిరిగి ఇప్పిస్తా. | అమలు కాలేదు. |
| 25. | భూ రికార్డులను ప్రక్షాళన చేయిస్తా. | అమలు కాలేదు |
| | *సత్యవేడు నియోజకకవర్గం - 22.01.2018* | |
| 26. | ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల భూములకు అండగా ఉంటా. | అమలు కాలేదు. |
| 27. | ఉద్యోగాలు లేని వారికి శ్రీసిటీలో ఉద్యోగాలు కల్పిస్తాం. | అమలు కాలేదు. |

## అంగన్వాడీ కార్యకర్త మృతి బాధాకరం

**మరో ప్రాణం బలికాకుండా ప్రభుత్వం స్పందించాలి: చంద్రబాబు**

అమరావతి: కోనసీమ జిల్లా, ఆత్రేయపురంలో అంగన్వాడీ కార్యకర్త శాంత కుమారి మరణం బాధాకరమని టీడీపీ అధినేత చంద్రబాబు సంతాపం వ్యక్తం చేశారు. ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. తమ న్యాయమైన కోర్కెల సాధన కోసం 38 రోజులుగా సమ్మె చేస్తున్నా... ప్రభుత్వం అంగన్వాడీలకు న్యాయం చేయక పోగా, కక్ష సాధింపులకు దిగడం వారిని మనోవేదనకు గురిచేస్తోందన్నారు. దయలేని ప్రభుత్వంతో పోరాడి పోరాడి ఒక గుండె అలసి ఆగిపోయింది.. మరో ప్రాణం బలికాకముందే అంగన్వాడీలకు తాను ఇచ్చిన హామీలను జగన్ నెరవేర్చాలని చంద్రబాబు డిమాండ్ చేశారు.

కొత్తపేట ఐసీడీఎస్ కార్యాలయం వద్ద నిరసనకు వెళ్తుండగా ఆత్రేయపురానికి చెందిన అంగన్వాడీ కార్యకర్త శాంత కుమారి (50)కి ఛాతీలో నొప్పి రావడంతో అస్వస్థతకు గురయ్యారు. ఆస్పత్రికి తరలించేలోపే మార్గమధ్యంలో మృతి చెందారు. ఎన్నికల ముందు సీఎం జగన్ తమకు ఇచ్చిన హామీని నెరవేర్చాలని కోరుతూ అంగన్వాడీలు 38 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న సంగతి తెలిసిందే. పండుగలు, పబ్బాలు లేకుండా ఆందోళనలతో కదం తొక్కుతున్నారు. శాంతకుమారి సైతం క్రమం తప్పకుండా ప్రతిరోజూ ఆందోళనల్లో పాల్గొన్నారు.

## వేమనకు చంద్రబాబు నివాళులు

ప్రజాకవి వేమన జయంతి సందర్భంగా టీడీపీ అధినేత చంద్రబాబు నివాళులర్పించారు. సంఘ సంస్కర్త, ప్రజాకవి వేమన జయంతిని జరుపుకుంటున్న వేళ, ఆ దార్శనికుని స్మృతికి నివాళులు అంటూ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. 600 ఏళ్ళ క్రితమే సమాజంలో కుల మత భేధాలు, దురాచారాలను వేలెత్తి చూపి, సామాజిక చైతన్యం కలిగించిన మహానుభావుని స్ఫూర్తిగా... మనందరం వేమన ఆశించిన సమసమాజం కోసం కృషి చేద్దామన్నారు.




## జగన్ కేసుల విచారణలో జాప్యమెందుకు?

### నిలదీసిన సుప్రీం ధర్మాసనం

- **ఎంపీ రఘురామ పిటిషన్లపై విచారణ**
- **జగన్ బెయిల్ రద్దు చేసి, కేసుల విచారణ వేరే రాష్ట్రానికి బదిలీ చేయాలని కోరిన రఘురామ**
- **పిటిషన్ తిరస్కరించాలని జగన్ న్యాయవాదుల అభ్యర్ధన**
- **తోసిపుచ్చిన ధర్మాసనం**
- **తదుపరి విచారణ ఏప్రిల్‌కి వాయిదా**



న్యూడిల్లీ: అక్రమాస్తుల కేసులో సీఎం జగన్ బెయిల్ రద్దు సహా, జగన్, ఇతరులపై నమోదైన కేసుల విచారణను తెలుగు రాష్ట్రాల నుంచి బదిలీ చేయాలని ఎంపీ రఘురామకృష్ణరాజు వేసిన వేర్వేరు పిటిషన్లపై సుప్రీంకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. రఘురామ కృష్ణరాజు వేసిన పిటిషన్‌ను కొట్టివేయాలన్న జగన్ తరపు న్యాయవాదుల అభ్యర్ధనను సుప్రీం కోర్టు తోసిపుచ్చింది. జగన్ అక్రమాస్తుల కేసుల విచారణ ఎందుకు ఆలస్యమవుతోందని సర్వోన్నత న్యాయస్థానం ప్రశ్నించింది. ఇందుకు తాము బాధ్యులం కాదని సీబీఐ తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా చెప్పగా.. ఎవరు బాధ్యత వహిస్తారని జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తా ధర్మాసనం ప్రశ్నించింది. కింది కోర్టులో వాయిదాలతో తమకు సంబంధం లేదని తుషార్ మెహతా పేర్కొన్నారు. దర్యాప్తు సంస్థకు సంబంధం లేకపోతే ఎవరికి ఉంటుందని జస్టిస్ సంజీవ్ ఖన్నా ప్రశ్నించారు.

**సమయమిచ్చి ఉపయోగం ఏంటి?**

గతంలో సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో ప్రజాప్రతినిధులపై కేసుల విచారణను త్వరిత గతిన పూర్తి చేయాలని తెలంగాణ హైకోర్టు గత ఏడాది డిసెంబర్ 15వ తేదీన ఆదేశాలు ఇచ్చిన అంశాన్ని ఈ సందర్భంగా జగన్ తరపు న్యాయవాదులు ప్రస్తావించారు. ఈ ఆదేశాలు పరిగణనలోకి తీసుకుని విచారణ ముగించాలని కోరారు. అయితే తాము ఈ పిటిషన్లపై విచారణ ముగించడం లేదని ధర్మాసనం స్పష్టం చేసింది. సమయమిచ్చి ఉపయోగం ఏంటని, ఫలితం ఎక్కడా కనిపించడం లేదని వ్యాఖ్యానించింది. ఇన్నిసార్లు వాయిదాలు పడటం, ఇంత కాలయాపన ఏంటని అసహనం వ్యక్తం చేసింది.

**ఒక్క డిశ్చార్జ్ పిటిషన్ అయినా పరిష్కరించారా?**

రాజకీయ దురుద్దేశంతో పిటిషనర్ ఇక్కడ పిటిషన్ దాఖలు చేశారని జగన్ తరపు న్యాయవాది నిరంజన్‌రెడ్డి పేర్కొన్నారు. వైకాపా ఆయనపై చర్యలు తీసుకోవడంతో మూడేళ్లుగా పార్టీ కార్యకలాపాలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. రఘురామపై అనర్హత పిటిషన్ దాఖలు చేసినందునే కోర్టులో ఈపిటిషన్లు దాఖలు చేశారన్నారు. అయితే తాము రాజకీయ వ్యవహారాలను పరిశీలించడం లేదని, కేవలం న్యాయపరమైన అంశాలనే పరిశీలిస్తున్నట్లు జస్టిస్ సంజీవ్ ఖన్నా తెలిపారు. విచారణ ఆలస్యం ఎందుకు అవుతుందనేది ఇక్కడ ప్రధానాంశమని, ఇంత కాలం నుంచి ఒక్క డిశ్చార్జ్ పిటిషన్ అయినా పరిష్కరించారా? అని ప్రశ్నించారు. ప్రజాప్రతినిధులపై కేసుల్లో త్వరితగతిన విచారణ పూర్తి చేయాలని తెలంగాణ హైకోర్టు గత ఏడాది డిసెంబర్ 15న ఆదేశాలు ఇచ్చినందున.. ఏం జరుగుతుందో చూద్దామని ధర్మాసనం పేర్కొంది. తదుపరి విచారణను ఏప్రిల్లో చేపట్టనున్నట్లు తెలిపింది.

# రాయలసీమ ద్రోహి జగన్‌రెడ్డి

## ఐదేళ్లలో సీమకు చేసిందేమిటి? ◆ కడప గడ్డపై చంద్రబాబు సింహగర్జన

- సొంత జిల్లాకూ చేసిందేమిలేదు?
- వచ్చే ఎన్నికల్లో పులివెందులలో టీడీపీ గెలవడం ఖాయం
- జగనన్న బాణం రివర్స్ గేర్‌లో వస్తోంది
- విలువలు లేని వ్యక్తులు రాజకీయాలకు అనర్హులు
- అధికారంలోకి వచ్చాక కరెంటు చార్జీలు పెంచం



కమలాపురం: ఐదేళ్ల పాలనలో సొంత జిల్లాకు, రాయలసీమకు సీఎం జగన్‌రెడ్డి చేసిందేమిటని టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు నిలదీశారు. ఉమ్మడి కడప జిల్లా కమలాపురంలో శుక్రవారం సాయంత్రం నిర్వహించిన రా..కదలిరా బహిరంగ సభలో చంద్రబాబునాయుడు మాట్లాడుతూ...రా...కదలిరా అని పిలుపిస్తే కమలాపురం కాలుదువ్విందన్నారు. కడపలో గడపగడపా యుద్ధానికి సిద్ధమంటోంది. ఈ ఘట్టాన్ని శాశ్వతంగా గుర్తుంచుకుంటాను. జగనన్న బాణం రివర్స్ అయింది. కారణమేంటి? సొంత చెల్లినే ఇంటినుండి గెంటేశాడు.ఇదేనా విశ్వసనీయత? సొంత చెల్లికి న్యాయం చేయలేని వాడు మీకు న్యాయం చేస్తాడా? జగనన్న బాణం రివర్స్ గేర్‌లో వస్తోంది. కడప గడ్డపై నిలబడి అడుగుతున్నా... కడప స్టీల్ ఫ్యాక్టరీకి రెండు సార్లు రిబ్బన్ కట్ చేశారు ఏమైంది? రిబ్బన్లు కట్ చేయటం, రంగులు వేసు కోవటం తప్ప జగన్‌రెడ్డి చేసిందేమీ లేదు. నేను రాయ లసీమ బిడ్డనే.. రాయలసీమకు మొదటిసారిగా నీళ్లిచ్చిన ఘనత ఎన్టీఆర్‌దే. గండికోట రిజర్వాయర్, తెలుగు గంగను తవ్వినవ్యక్తి ఎన్టీఆర్. టీడీపీహయాంలో 2014-19 మధ్య రూ.12,500 కోట్లు ఒక్క కడపజిల్లా ఇరిగేషన్ ప్రాజెక్టుల కోసం ఖర్చుచేసి ప్రాజె క్టులను పరిగెత్తించాం. గండికోట ద్వారా పులివెందు లకు నీళ్లిచ్చిన ఘనత టీడీపీదే. మేం ఖర్చుచేసిన దానిలో కనీసం 20శాతమైనా జగన్‌రెడ్డి ఈ 5ఏళ్లలో ఖర్చు చేశారా? ఎక్కడైనా ఒక్క పిల్ల కాలువ తవ్వారా? రాయలసీమ ద్రోహి జగన్ రెడ్డి. పట్టిసీమ ద్వారా కృష్ణా డెల్టాకు నీళ్లిచ్చి,ఆ మేరకు కృష్ణా జలాల్లో ఆదా అయిన 120 టీఎంసీల నీటిని రాయల సీమకు ఇచ్చాం. దాని వల్ల అన్ని కాలువల్లో నీళ్లొచ్చాయి. కానీ నేడు రైతుల కళ్లలో నీళ్లు పారుతున్నాయి. గోదావరి నీళ్లు బనక చర్లకు తెచ్చి.. రాయలసీమను రతనాల సీమ చేస్తా.. నీళ్లుంటే పరిశ్రమలు వస్తాయి, ఫుడ్‌ప్రాసెసింగ్ యూనిట్లు వస్తాయి. రాయలసీమ హార్టికల్చర్ హబ్‌గా మారుతుంది. నాడు 90 శాతం సబ్సిడీతో డ్రిప్ ఇరి గేషన్ ఇచ్చాం. రూ.4వేల కోట్లతో వ్యవసాయ పరికరాలు, ట్రాక్టర్లు ఇచ్చాం. నేడు అవి ఏమయ్యాయి? టీడీపీ-జనసేన ప్రభుత్వంలో వచ్చేది రైతు రాజ్యమేనని చంద్రబాబు స్పష్టం చేశారు.

### ఈ పోరాటం నా కోసం కాదు

కమలాపురం సభకు వచ్చిన జనమంతా నేను చేస్తున్న పోరాటం నాస్వార్థం కోసం కాదని తెలుసుకోవాలి. రాష్ట్రంలోని యువత, రైతులు, మహిళలు సహా అన్ని వర్గాల వారి సంతోషం, రాష్ట్రాభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాను. మీ సహకారం లేకుంటే రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడం నా ఒక్కడి చేతుల్లో ఉండదు. 2019లో కడపలో అన్నిసీట్లలో వైసీపీనే గెలిపించారు. అప్పటినుంచి ఇప్పటివరకు ఉమ్మడి కడప జిల్లాలో ఒక్కరికైనా న్యాయం జరిగిందా? మీ ఆదాయం పెరిగిందా.. మీకు ఉద్యోగాలు వచ్చాయా? సాగు..తాగునీరు అందిందా? రైతుల జీవితాలు సంతోషంగా ఉన్నాయా? మహిళలు సంతోషంగాఉన్నారా? కడప జిల్లాలో ఒక్కడే ఒక్కడికి న్యాయం జరిగింది. ఆ ఒక్కడు జగన్‌రెడ్డి. అతనితోపాటు మరో ఇద్దరు, ముగ్గురు బాగుపడ్డారు. జగన్‌రెడ్డి మాటలుకోటలు దాటాయిగానీ, చేతలు గడప కూడా దాటలేదు. కమలాపురంలోనే ఈ స్థాయిలో స్పందన ఉంటే, వచ్చే ఎన్నికల్లో పులివెందులలో టీడీపీ గెలవడం ఖాయం. ఇన్నిసార్లు గెలిపించాం..మాకు ఏం ఒరగబెట్టావని జగన్‌రెడ్డిని కడపవాసులే నిలదీస్తున్నారు. పులివెందుల ప్రజలు ఇలాంటివాడినా తాము గెలిపించింది అని బాధపడుతున్నారు. కడప జిల్లాలో కరువు వచ్చి, 35 మండలాలు తీవ్ర దుర్భిక్షంలో ఉన్నాయి. 20 సంవత్సరాల్లో ఇంత తక్కువ వర్షపాతం జిల్లాలో ఎప్పుడూ నమోదు కాలేదు. ఈ ముఖ్యమంత్రి ఒక్క మండలాన్ని అయినా కరువు మండలంగా ప్రకటించాడా? అధికారులు చెబితే నా జిల్లాలో కరువు రావడం ఏమిటన్న అహంకారంతో ఫైళ్లు విసిరి వారి ముఖాన కొట్టాడు. అదే అధికారంలో నేను ఉండి ఉంటే, కరువు నివారణ చర్యలు చేపట్టేవాడిని. కేంద్రాన్ని ఒప్పించి నిధులు తీసుకొచ్చి, రైతాంగాన్ని ఆదుకునేవాడిని. ఎన్నికల ముందు జగన్‌రెడ్డి ఒక్క ఛాన్స్ అన్నాడు. కథలు చెప్పాడు.. ముద్దులు పెట్టాడు. చివరకు ఇప్పుడు గుద్దులు గుద్దుతున్నాడని చంద్రబాబు విమర్శించారు.

### కరెంటు చార్జీలు పెంచం

వైసీపీ పాలనలో నిత్యావసర ధరలన్నీ పెరిగాయి. టీడీపీ హయాంలో సంక్రాంతి, రంజాన్, క్రిస్మస్ కానుకలు ఇచ్చాం. పెళ్లికానుక, విదేశీ విద్య వంటి సంక్షేమ పథకాలు నేడు ఉన్నాయా? రేషన్ షాపుల్లో 18 రకాల వస్తువులు ఇచ్చాం. నేడు పేదల్ని పట్టించుకుంటున్నారా? జగన్‌రెడ్డిది బటన్ నొక్కుడు కాదు, బటన్ బొక్కుడు. ఇసుక నుంచి తైలం తీయగల సమర్థులు వైసీపీ నేతలు. పెన్నా నది నుంచి ఇసుక దొంగ రవాణా చేస్తున్నారు. పెట్రోల్, డీజిల్, ఆర్టీసీ రేట్లు అన్ని రేట్లు పెంచారు. ఆస్తిపన్ను, నీటి పన్ను చివరకు చెత్తపై కూడా పన్ను వేశారు. కరెంట్ చార్జీలు తగ్గిస్తానన్నాడు. కానీ విపరీతంగా పెంచేశాడు. గతంలో రూ.200బిల్లు కట్టేవారికి నేడు రూ.1000 బిల్లు వస్తోంది. 9సార్లు కరెంటు బిల్లులు పెంచాడు. విద్యుత్ సంస్కరణలు తెచ్చిన ఘనత టీడీపీదే. 1998లో ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా 5వేల మెగావాట్లు ఉన్న విద్యుత్‌ని 10వేల మెగావాట్లకు పెంచాను.2014లో 22మిలియన్ యూనిట్ల కొరత ఉంటే 100రోజుల్లో కరెంట్ కొరతలేకుండా చేశాం. 5ఏళ్లలో ఒక్కసారి కరెంట్‌చార్జీలు పెంచకుండా నాణ్యమైన కరెంట్‌ఇచ్చాం. అప్పుల కోసం రైతుల మోటార్లకు మీటర్లు పెట్టారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక కరెంట్‌చార్జీలు పెంచబోమని చంద్రబాబు ప్రకటించారు.

### కులం కూడు పెట్టదు..

వైసీపీ పాలనలో అన్నివర్గాలు, అన్ని ప్రాంతాలు నష్టపోయాయి. కడపలో రెడ్లు ఎవరికైనా న్యాయం జరిగిందా. పెద్దిరెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి, వైవీ సుబ్బారెడ్డి, విజయసాయిరెడ్డి, అవినాష్‌రెడ్డికి తప్ప మిగతా ఎవరికైనా న్యాయంజరిగిందా? యువతకు ఉద్యోగాలొచ్చాయా? రైతులకు న్యాయం జరిగిందా? కాంట్రాక్టర్లకు బిల్లులు ఇవ్వకపోవటంతో 43మంది ఆత్మహత్యలకు పాల్పడ్డారు. వీరిలో సగం మంది రెడ్లే. కులం, మతం మనకు మంచి చేయదు. సమర్థవంతమైన పాలనే ప్రజల జీవితాలకు మార్గంచూపుతుంది.సామాజిక న్యాయం అంటూ జగన్‌రెడ్డి ఊకదంపుడు ఉపన్యాసాలిస్తున్నారు. ఎమ్మెల్యే అవినీతిపై పోరాటం చేసినందుకు ప్రొద్దుటూరులో నందం సుబ్బయ్య అనే బీసీ నేతను హత్య చేశారు. రేపల్లెలో అమర్నాథ్ గౌడ్ అనే బీసీ విద్యార్థిని పెట్రోల్ పోసి కాల్చిచంపారు.కాకినాడలో దళిత డ్రైవర్ సుబ్రమణ్యంను చంపి డోర్ డెలివరీ చేసిన ఎమ్మెల్సీని సీఎం తన పక్కన కూర్చోబెట్టుకుంటున్నారు. నంద్యాలలో పోలీసుల వేధింపులతో అబ్దుల్ సలాం కుటుంబం ఆత్మహత్యకు పాల్పడింది. ఇదేనా సామాజిక న్యాయం? బాధితుల కుటుంబాలను జగన్ ఎప్పుడైనా పరామర్శించారా? భూకబ్జాలకు జగన్‌రెడ్డి లైసెన్స్‌లు ఇచ్చారు. బాధితులకు న్యాయం చేయకుండా కబ్జా చేసిన వారికి న్యాయం చేస్తారు. జలగన్న సర్వేలో మీ భూమి వేరే వాళ్ల పేర్ల మీద ఎక్కిస్తున్నారు. దీనికి భూరక్షణ చట్టం అంటూ కొత్తగా చట్టం తెచ్చారు. అది అమల్లోకి వస్తే మీ భూములు గోవిందా? టీడీపీ అధికారంలోకి రాగానే ఈ చట్టాన్ని రద్దు చేస్తామని చంద్రబాబు ప్రకటించారు.

### బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ

ఆడబిడ్డ నిధి కింద ఇంట్లో ఎంతమంది మహిళలుంటే వారికి నెలకు రూ.1500 ఇస్తాం. తల్లికి వందనం కింద ఇంట్లో ఎంతమంది విద్యార్థులున్నా ఒక్కొక్కరికి ఏడాదికి రూ.15 వేలిస్తాం. ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తాం. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం. యువగళం నిధి కింద నెలకు రూ.3 వేలు యువతకు నిరుద్యోగ భృతి, 5 ఏళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. యువత సైకిలెక్కి టీడీపీ-జనసేన జెండాలు పట్టి ప్రజలను చైతన్యం చేయాలి. అన్నదాత కింద రైతుకు ఏడాదికి రూ.20 వేలిస్తాం. ఇరిగేషన్ ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తాం. సబ్సిడీకి డ్రిప్ ఇరిగేషన్ ఇస్తాం. రాయలసీమను హార్టికల్చర్ హబ్ గా చేస్తాం. కుళాయిల ద్వారా ప్రతి ఇంటికీ సురక్షిత నీరిస్తాం. పీ 4తో పేదల్ని ధనికులుగా చేస్తాం. సంపద సృష్టించి దాన్ని పేదలకు పంచుతాం. బీసీలకు రక్షణ చట్టం తెస్తాం. అన్న క్యాంటీన్లు పెడతాం. ఒంటిమిట్ట కోదండరాముని ఆలయం నేనే అభివృద్ధి చేశా. మైనార్టీలకు రూ.25 కోట్లతో హజ్ హౌస్ నిర్మాణం చేపట్టి 90శాతం పూర్తి చేశాం, కానీ మిగిలిన 10శాతం పనులు పూర్తి చేయలేని జగన్ 3రాజధానులు కడతాడట. 3 రాజధానులు పేరుతో మూడు ముక్కలాట ఆడి రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారు. కర్నూలులో హైకోర్టు బెంచ్ పెడతాం, విశాఖతో పాటు కడప, కర్నూలు అనంతపురం అన్ని జిల్లాలు అభివృద్ధి చేస్తాం.

### కడప జిల్లాకు హామీలు

పులివెందులో టీడీపీ హయాంలో మొదలు పెట్టిన పాపాగ్ని నదిపై బ్రిడ్జిని పూర్తిచేస్తాం, గండికోట రిజర్వాయర్ బాధితులకు, రాజోలు ఆనకట్ట ముంపు బాధితులకు న్యాయం చేస్తాం. ప్రొద్దుటూరులో కుందూ, పెన్నా వరద కాలువలు పూర్తిచేస్తాం. చేనేత కార్మికులకు 200 యూనిట్ల విద్యుత్ ఉచితంగా ఇస్తాం. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్, తెలుగు గంగ కాలువ, కేసీ కెనాల్, నిప్పుల వాగుకాలువసామర్థ్యం పెంచుతాం. రాయలసీమకు సాగు,తాగునీరు సమస్యపరిష్కారంచేసి రాయలసీమను రతనాల సీమగా మార్చుతానని చంద్రబాబు హామీ ఇచ్చారు.

### వైసీపీ ఎమ్మెల్యేలు
## కరప్షన్ కింగ్‌లు

రాష్ట్రాన్ని జగన్ దోచుకుంటుంటే పులివెందులలో ఆయన సోదరుడు మదన్ మోహన్‌రెడ్డి పిండేస్తున్నాడు. భూదందాలు, ఇసుక, మట్టి అక్రమరవాణా, గ్రావెల్ దోపిడి ఇలా అన్ని దోపిడి చేస్తున్నారు. దళిత మహిళ నాగమ్మపై అత్యాచారం జరిగితే.. కనీసం చర్యలులేవు.పులివెందులలో ఈఏపీ కింద రూ.300 కోట్లు, పీఎం ఎస్‌జీవై కింద రూ.200కోట్లు పనులు ఇస్తే కనీసం 20శాతం కూడా పూర్తికాలేదు. జమ్మలమడుగు ఎమ్మెల్యే... పేరుకే డాక్టర్ కానీ పెద్దయాక్టర్... అవినీతి, అక్రమాలకు అడ్డూ అదుపులేదు. చికెన్ షాపుల నుంచి క్వారీలు, ప్రైవేట్ పరిశ్రమలు అన్నీ కప్పం కట్టాలి. మైలవరం సోలార్ పార్క్ యజమానిని బెదిరించి కమీషన్లు తీసుకున్నారు. ప్రొద్దుటూరు ఎమ్మెల్యే బెట్టింగ్ ప్రసాద్, ప్రతిపక్షాలపై అక్రమ కేసులు బనాయిస్తున్నారు. బీసీ నేత నందం సుబ్బయ్యను పొట్టన పెట్టుకున్నారు. కర్ణాటక నుంచి డీజిల్ తెచ్చి అక్రమంగా అమ్ము తున్నారు. కల్లూరు లింక్ కెనాల్‌కి చెందిన 2.7ఎకరాలు తన వెంచర్‌లో కలుపుకున్నారు. అధికారులను బూతులు తిడుతున్నారు. మైదుకూరు ఎమ్మెల్యే చింతగుంటలో 80 ఎకరాల భూమి కొల్ల గొట్టారు. ఎర్రబెల్లిలో అక్బర్ బాషా భూమిని దొంగపట్టాలతో తనపేరుతో మార్చుకున్నాడు. నంద్యాలపేటలో 104 ఎకరాలు ఆక్రమించారు. కుందూ నదిలో ఇసుక బొక్కేస్తున్నారు. కమలాపురం ఎమ్మెల్యే కరప్షన్ కింగ్. లేపాక్షికి చెందిన రూ.20వేల కోట్ల విలువైన 9వేల ఎకరాలు కొట్టేందుకే ప్లాన్ చేస్తున్నారు. కడప శివారులో 200కోట్ల విలువైన 54 ఎకరాలు, సర్వారాయుడు ప్రాజెక్టు సమీపంలో 400ఎకరాలు, వక్ఫ్ భూములు ఆక్రమించారు. బుగ్గవంగ వాగును ఆక్రమించి థియేటర్ కట్టారు. బద్వేల్ అంతా భూబకాసురులే... రికార్డులు మార్చి రూ.2వేలకోట్ల విలువైన భూములు ఇష్టానుసారంగా కబ్జా చేశారు. ఎవరినీ వదలను దోచుకున్నదంతా కక్కిస్తా. కడపలో డిప్యూటీ సీఎం ముస్లింలకు ఒక్క రూపాయి సాయం చేశారా అని నిలదీశారు.

### హూ కిల్డ్ బాబాయ్?

హూ కిల్డ్ బాబాయి? బాబాయ్‌ని ఎవరు చంపారు తమ్ముళ్లూ? ఈస్టోరీ టాలీ వుడ్, బాలీవుడ్ సినిమాల్ని కూడా మరిపిస్తుంది. మలు పుల మీద మలుపులు.. సస్పెన్సన్స్‌ల మీద సస్పెన్స్ లు. వివేకా హత్యపై గుండెపోటు అంటూ, రక్తపు వాం తులు అంటూ సాక్షిలో తప్పుడు ప్రచారంచేశారు. పోస్టు మార్టంలో అసలు విషయాలు వెలుగులోకి వచ్చాయి. నారాసుర రక్తచరిత్ర అంటూ నా మీద సాక్షి పత్రికలో తప్పుడు కథనాలు వేశారు. తనకు తండ్రి లేడు, బాబాయి లేడు అంటూ గత ఎన్నికల్లో ఓట్లు అడిగిన జగన్ రెడ్డికి నేడు వివేకా హత్యపై సమాధానం చెప్పే ధైర్యం ఉందా? నాడు సీబీఐ కావాలని కోర్టుకెళ్లారు, అధికారం లోకి వచ్చాక సీబీఐ విచారణ వద్దన్నారు. అసలు వివేకా హత్యపై మాట్లొద్దంటూ గ్యాగ్ ఆర్డర్ తెచ్చారు. వివేకాకు రెండో భార్య వ్యవహారం, బెంగుళూరు ఆస్తులు వల్లే హత్య అంటూ చెప్పారు. తర్వాత కూతురు సునీత,ఆమె భర్తపై తప్పుడు ప్రచారంచేశారు.

ఏ తప్పు చేయని కోడి కత్తి శ్రీను జైల్లో ఉన్నాడు బాబాయిని చంపిన అవినాష్ రెడ్డి మాత్రం బయట తిరుగుతున్నాడు. దోషులు అరెస్ట్ కాకుండా నిర్దోషులు అరెస్ట్ అవుతున్నారు. కడప గడ్డపై నిలబడి అడుగుతున్నా...హూకిల్డ్ బాబాయి దీనికి జగన్ సమాధానం చెప్పాలని చంద్రబాబు సవాల్ విసిరారు.

# గర్జించిన వెంకటగిరి.. కదిలొచ్చిన కమలాపురం!





తిరుపతి జిల్లా వెంకటగిరి, కడప జిల్లా కమలాపురంలో శుక్రవారం టీడీపీ అధినేత చంద్రబాబు పాల్గొన్న రా..కదలిరా సభలకు జనం పోటెత్తారు. వెంకటగిరిలో ఉదయం 11 గంటలకే సభాప్రాంగణం నిండిపోగా, చంద్రబాబు రాక కోసం భారీగా హాజరైన జనం ఉత్సాహంగా ఎదురుచూశారు. కమలాపురంలోనూ అదే పరిస్థితి. భారీగా హాజరైన జనం.. చంద్రబాబు ప్రసంగానికి అడుగడుగునా హర్షధ్వానాలతో స్పందించారు. రా... కదలిరా అని పిలుపిస్తే కమలాపురం కాలుదువ్విందని చంద్రబాబు అన్నారు. కడపలో గడపగడపా యుద్ధానికి సిద్ధమంటోందన్నారు.



























# కోడికత్తి కేసులో అసలు ముద్దాయి జగన్‌రెడ్డే

- కోర్టుకు హాజరవ్వకుండా దళిత బిడ్డ శ్రీను జీవితాన్ని నాశనం చేస్తున్న జగన్
- అంబేద్కర్ విగ్రహాన్ని తాకే అర్హత కూడా జగన్ కు లేదు
- మండిపడ్డ టీడీపీ నేతలు అచ్చెన్నాయుడు, వర్ల రామయ్య, కళావెంకట్రావు
- కోడికత్తి శ్రీను తల్లి దీక్షకు మద్దతుగా టీడీపీ దళిత నేతల నిరాహార దీక్ష



అమరావతి: కోడికత్తి కేసులో ఎన్ఐఏ నిశితంగా పరిశీలిస్తే అసలు ముద్దాయి సీఎం జగన్‌రెడ్డేనని టీడీపీ నేతలు అన్నారు. కోడికత్తి శ్రీను తల్లి దీక్షకు మద్దతుగా టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యుడు వర్ల రామయ్య ఆధ్వర్యంలో ఆ పార్టీ దళిత నేతలు మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో శుక్రవారం నిరాహార దీక్ష చేపట్టారు. ఈ దీక్షలో గత ఐదేళ్లుగా దళితులపై దాడులకు సంబంధించిన ఫోటోలు ప్రదర్శించారు. ఈ సందర్భంగా టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ... కోడికత్తితో పొడిపించుకొని ఎన్నికల్లో లబ్ధి పొందిన జగన్‌రెడ్డి.. తనవల్ల 5 ఏళ్లుగా అన్యాయంగా జైల్లో మగ్గిపోతున్న కోడికత్తి శ్రీనుని మాత్రం బయటకు రానివ్వడం లేదని విమర్శించారు. దళిత యువకుడు శ్రీనివాస్‌ను ప్రలోభపెట్టి, అతనితో భుజంపై కోడికత్తితో పొడిపించుకొని, ఎన్నికల్లో లబ్ధి పొంది ముఖ్యమంత్రి అయ్యాడు.చివరకు తనవల్ల జైలుపాలై, చేయని నేరానికి అన్యాయంగా 5ఏళ్ల నుంచి జైల్లో మగ్గిపోతున్న శ్రీనుకి జగన్‌రెడ్డి చేసిందేమిటి? జగన్‌రెడ్డి పథకం ప్రకారమే శ్రీను కోడికత్తి కేసులో నిందితుడుగా మారాడు. శ్రీను విషయంలో జగన్‌రెడ్డి అనుసరిస్తున్న వైఖరిని బట్టే, ఆయనకు దళితులపై ఎంత ప్రేమ ఉందో అర్థం చేసుకోవచ్చు. కోడికత్తి ఘటన జరిగాక జగన్‌రెడ్డి.. ఏపీ పోలీసులపై తనకు నమ్మకం లేదని, కేసు విచారణను ఎన్ఐఏకు ఇవ్వాలని డిమాండ్ చేశాడు. ఆ ప్రకారంగానే ఎన్ఐఏ కోడికత్తి కేసుని క్షుణ్ణంగా చారించి దానిలో ఎలాంటి రాజకీయ దురుద్దేశాలు, కుట్ర, వ్యక్తుల ప్రమేయం లేదని తేల్చి, కోర్టుకి నివేదిక ఇచ్చింది. ఎన్ఐఏ విచారణను సవాల్ చేస్తూ, మరలా విచారించాలంటూ జగన్‌రెడ్డి హై కోర్టుకు వెళ్లాడు. కోర్టుకు హాజరు కాకుండా, అమాయకుడైన శ్రీనుని దుర్మార్గంగా జైల్లో ఉండేట్టు చేశాడు. జగన్‌రెడ్డి ఒక్కసారి కోర్టుకు హాజరై చెప్పాల్సింది చెబితే శ్రీనుకి బెయిల్ వస్తుంది. అలా రావడం జగన్‌రెడ్డికి ఇష్టం లేదు. శ్రీను బయటకు వస్తే తన బండారం.. కోడికత్తి నాటకం బయటపడుతుందని, ప్రజలు తనను ఛీత్కరిస్తారని జగన్‌రెడ్డి భయం. అందుకే ఐదేళ్లుగా కోర్టుకు హాజరుకాకుండా శ్రీనుని, అతని కుటుంబాన్ని వేధిస్తున్నాడు. దళితులు పేదలేకానీ.. తెలివితక్కువ వాళ్లు కాదు. అంబేద్కర్ విగ్రహం పేరిట జగన్ కొత్త నాటకం మొదలెట్టాడు. మహానుభావుడు,ప్రపంచమేధావి, బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం తాకే అర్హత కూడా జగన్‌రెడ్డికి లేదు. దళితులపై జగన్‌రెడ్డికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా.. ప్రేమాభిమానాలున్నా.. వెంటనే ఎన్ఐఏ కోర్టుకు హాజరై, శ్రీను బయటకు వచ్చేలా చూడాలి. శ్రీను కుటుంబానికి న్యాయం చేయాలని అచ్చెన్నాయుడు డిమాండ్ చేశారు.

### ప్రథమ ముద్దాయి జగన్ రెడ్డే: వర్ల

టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య మాట్లాడుతూ.. జగన్‌రెడ్డి తన రాజకీయ స్వార్థ ప్రయోజనాల కోసం దళితుడైన కోడికత్తి శ్రీను జీవితాన్ని నాశనం చేశాడని మండిపడ్డారు. కోడికత్తి కేసును నిశితంగా పరిశీలిస్తే ఇందులో ప్రథమ ముద్దాయి జగన్‌రెడ్డేనని తేలుతోంది. జగన్‌రెడ్డి తనపై సానుభూతిని సృష్టించుకోవడం కోసం దళితుడైన శ్రీను చేత బలవంతంగా పొడిపించుకున్నాడు. పొడిపించుకున్న జగన్‌రెడ్డి సీఎం కుర్చీలో కూర్చున్నాడు. బాధితుడైన శ్రీను జైల్లో మగ్గిపోతున్నాడు. చేతికి అందొచ్చిన కొడుకు జైల్లో ఉంటే ఆ తల్లిదండ్రుల పరిస్థితి ఏమిటి? లండన్‌లో ఉన్న కూతురిని చూడటానికి జగన్‌రెడ్డి స్పెషల్ ఫ్లైట్ వేసుకుని వెళతాడు. కోడికత్తి శ్రీనును చూసేందుకు ఆయన తల్లిదండ్రులకు ములాఖత్ కూడా ఇవ్వడంలేదు. పిల్లలపై జగన్ రెడ్డిదే ప్రేమా? మిగతావాళ్లది ప్రేమ కాదా? ఐదేళ్లపాటు దళితులపై నరమేధం సాగించిన జగన్‌రెడ్డి నేడు అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరించడం అణగారిన వర్గాలకు అవమానం. జగన్‌రెడ్డి చేత ఆవిష్కరింపబడుతున్నందుకు అంబేద్కర్ ఆత్మ ఘోషిస్తోంది. ఇప్పటికైనా జగన్‌రెడ్డి కల్పించుకుని చేయని తప్పుకు శిక్ష అనుభవిస్తున్న శ్రీనుకు బెయిల్ వచ్చేలా చర్యలు తీసుకోవాలని వర్ల రామయ్య డిమాండ్ చేశారు.

### ఓట్లకోసం జగన్ కపట నాటకం: కళావెంకట్రావు

టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు,మాజీ మంత్రి కిమిడి కళావెంకట్రావు మాట్లాడుతూ... జగన్‌రెడ్డి మోసానికి బలై, 5 ఏళ్లుగా జైల్లో మగ్గిపోతున్న దళిత యువకుడు శ్రీనివాస్‌కు, అతని కుటుంబానికి మద్దతుగా టీడీపీ దళితనేతలు చేపట్టిన దీక్షకు సంఘీభావం ప్రకటిస్తున్నానన్నారు జరిగిన ఘటనపై ప్రజలు ఆలోచించాలి. అంబేద్కర్ రాజ్యాంగాన్ని తుంగలోతొక్కి దానిలోని అంశాలకు విరుద్ధంగా పాలన సాగిస్తున్న వ్యక్తి, నేడు ఆ మహానుభావుడు అంబేద్కర్‌ను అవమానిస్తూ, ఆయన విగ్రహాన్నే ప్రారంభించడానికి సిద్ధమయ్యాడు. విగ్రహ ప్రారంభం పేరిట జగన్‌రెడ్డి పన్నిన పన్నాగం ప్రజలకు అర్థమైంది. ఓట్లకోసం జగన్ ఆడుతున్న కపట నాటకంలో అంబేద్కర్ విగ్రహం ప్రారంభం కూడా ఒకటి.జగన్‌రెడ్డి పార్టీ పెట్టినప్పటి నుంచీ దళిత, గిరిజన, బలహీన వర్గాలపై ఈర్ష్యాద్వేషాలతో వ్యవహరిస్తున్నాడు. ఆయా వర్గాలపై ప్రభుత్వంలోకి రాకముందు ఎలాగైతే వ్యవహరించాడో, వచ్చాక కూడా అదేవిధంగా ప్రవర్తిస్తున్నాడు. రాజ్యాంగపరంగా దళితులకు దక్కాల్సిన ప్రయోజనాలు, అవకాశాల్ని కూడా దక్కకుండా చేశాడు. దళితులపై జగన్‌రెడ్డికి ద్వేషం, కక్ష, కార్పణ్యం ఉన్నాయి అనడానికి డాక్టర్ సుధాకర్ విషయంలో ప్రవర్తించిన తీరుతో పాటు అనేక ఘటనల్లో వ్యవహరించిన తీరే నిదర్శనం. దళిత యువకుడు సుబ్రహ్మణ్యాన్ని దారుణంగా చంపేసి, అతని మృతదేహాన్ని డోర్ డెలివరీ చేసిన వారిని జగన్‌రెడ్డి ఏ స్థాయిలో నిలిపాడో అందరం చూశాం. ఇలాంటి ఘటనలు చూశాక అంబేద్కర్ విగ్రహం తాకే అర్హత జగన్‌రెడ్డికి లేదు అని చెప్పక తప్పదు. ముఖ్యమంత్రిగా ఆయనకు ఆ అర్హత లేనేలేదు. దళిత యువకుడు శ్రీనివాస్ జైల్లో మగ్గిపోతుంటే, 5ఏళ్లుగా ముఖ్యమంత్రికి కోర్టుకు వెళ్లే తీరిక లేదా? చట్టాలు, న్యాయస్థానాలపై జగన్‌రెడ్డికి గౌరవంలేదు అనడానికి ఇదే నిదర్శనం. అంబేద్కర్ రాజ్యాంగంవల్లే తాను ముఖ్యమంత్రిని అయ్యాను అనే ఆలోచన ఏ కోశానా జగన్‌రెడ్డికి లేదు.శ్రీనుని బయటకు తీసుకొచ్చే ఉద్దేశంలేదు కాబట్టే జగన్‌రెడ్డి కోర్టుకు హాజరుకాకుండా కాలయాపన చేస్తున్నాడు. జగన్‌రెడ్డికి రోజులు దగ్గరపడ్డాయి. అంబేద్కర్ మహానుభావుడు రాసిన పవిత్రమైన రాజ్యాంగానికి పట్టిన జగన్‌రెడ్డి అనే చీడను తొలగించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని కళావెంకట్రావు పిలుపు నిచ్చారు. ఈ దీక్షలో తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్యతోపాటు రాష్ట్ర అధికార ప్రతినిధులు పిల్లి మాణిక్యరావు, పాతర్ల రమేష్, మోకా ఆనందసాగర్, సంతనూతలపాడు టీడీపీ ఇన్‌ఛార్జ్ బీఎన్ విజయకుమార్, టీడీపీ రాష్ట్రపార్టీ కార్యదర్శి దేవతోటి నాగరాజు, టీడీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కోడూరి అఖిల్, జ్యోతిబసు, దయారత్నం, కోటేశ్వరరావు, దళిత నాయకుడు పులి చిన్నా, రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకులు బేతపూడి సుధాకర్, బొక్కా నాగరాజు, సురేష్, పెద్దబ్బాయ్, ప్రభాకర్, శీను, పీటర్ పాల్, తదితరులు పాల్గొన్నారు.



# ఇంత నీచుడివా జగన్?

## ఓట్ల కోసం ఏ స్థాయికైనా దిగజారతావా?

## మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల ఆగ్రహం

వైకాపా సోషల్‌మీడియా మూక అసత్య ప్రచారాల దురాక్రమాలు పరాకాష్టకు చేరుతున్నాయి. టీడీపీ అధికారంలోకి రాగానే వైసీపీ సర్కారు నిర్మించిన అంబేద్కర్ విగ్రహాన్ని కూల్చేసి కొత్తది నిర్మిస్తామంటూ పొన్నూరు మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ నరేంద్ర సంచలన వ్యాఖ్యలుచేసినట్టు ఫేక్ ప్రచారాన్ని సోషల్ మీడియాకు వదిలింది. పాలనా వైఫల్యాల కారణంగా వచ్చే ఎన్నికల్లో పార్టీ పుట్టిమునిగే పరిస్థితి వచ్చిందని గ్రహించిన వైకాపా-అప్రతిహతంగా దూసుకుపోతున్న తెలుగుదేశం పార్టీపై బురదజల్లే ప్రయత్నాలకు పదును పెడుతుంది. టీడిపి అధికారంలోకి వస్తే అంబేద్కర్ విగ్రహాన్ని కూల్చేస్తామని తాను చెప్పినట్లు అబద్ధపు మాటలు ప్రచారం చేయిస్తున్న జగన్‌పై టీడీపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ ఇచ్చేచిల్లర పైసలకు కక్కుర్తి పడి పేటియం బ్యాచ్ కులాల మధ్య చిచ్చు పెట్టేందుకు చిల్లరపోస్టులు పెడుతుందని దుయ్యబట్టారు. కుల, మతరహిత ఆధునిక భారతదేశం కోసం అంబేద్కర్ చేసిన పోరాటంపై తెలుగుదేశంపార్టీ, నేతలకు ఎనలేని గౌరవం ఉందన్నారు. అధికారంలోకి వచ్చిన నాటినుండి దళితులు, అణగారిన వర్గాలపై దాడులు చేస్తూ జగన్ సైకో పాలన సాగిస్తున్నాదన్నారు. సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు పెట్టించి ప్రజల్లో గందరగోళం సృష్టించి తిరిగి అధికారంలోకి రావాలన్న వైసీపీ కుట్రలుసాగవని.జగన్‌ను ప్రజలు నమ్మేస్థితిలో లేరన్నారు. మహనీయుడు అంబేద్కర్‌ను తప్పుడు ప్రచారానికి వాడుకుంటున్నందుకు జగన్ సిగ్గుపడాలన్నారు. అసత్య ప్రచారాలు చేసేవారిపై కఠిన చర్యలు తప్పవని ధూళిపాళ్ల హెచ్చరించారు.



అంబేద్కర్ విగ్రహం కూల్చేస్తాం అన్నారు మాజీ ఎమ్మెల్యే టీడీపీ ముఖ్యనేత ధూళిపాళ్ల నరేంద్ర సంచలన వ్యాఖ్యలు చేశారు.

# ఏపీ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ

## - రామానాయుడు స్టూడియో భూముల్లో లే అవుట్ వేసి అమ్మకాలపై స్టే

న్యూఢిల్లీ: విశాఖపట్నంలోని రామానాయుడు స్టూడియో భూముల వ్యవహారంలో ఏపీ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఆ భూములను లేఅవుట్ చేసి అమ్మకాలు చేపట్టడంపై స్టే విధిస్తూ.. ఏపీ ప్రభుత్వం, ప్రతివాదులకు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. 2003 సెప్టెంబర్ 13న ప్రభుత్వ ఉత్తర్వుల్లో పేర్కొన్న అవసరాలకు మినహా ఎలాంటి కార్యకలాపాలకు ఆ భూములు ఉపయోగించకూడదని ఆదేశించింది.

సినీ స్టూడియో నిర్మాణానికి వినియోగించేందుకు 35 ఎకరాల భూమిని 2003లో అప్పటి ప్రభుత్వం సినీ నిర్మాత రామానాయుడికి కేటాయించింది. అయితే తాజాగా కోస్టల్ జోన్ నిబంధనలకు విరుద్ధంగా ఆ భూముల్లో లేఅవుట్ చేసి ఇతర కార్యకలాపాలకు వినియోగించేందుకు వైకాపా ప్రభుత్వం అనుమతించింది. ఆ ఆదేశాలను సవాల్ చేస్తూ విశాఖ తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఉన్నత న్యాయస్థానం కేసు కొట్టివేయడంతో.. ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

ఈ పిటిషన్‌పై జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ ఉజ్జల్ భూయాన్ ల ధర్మాసనం శుక్రవారం విచారణ చేపట్టింది. భూమిని ఎందుకు కేటాయించారు? ప్రస్తుతం లేఅవుట్ వేశారా? కార్యకలాపాలు చేపట్టారా? అని పిటిషనర్ తరఫు న్యాయవాదిని ధర్మాసనం ప్రశ్నించింది. సినీ స్టూడియో నిర్మాణానికి భూములు కేటాయించారని, అయితే ఆ భూముల్లో లేఅవుట్ వేసి అమ్మకాలకు సిద్ధం చేశారని ధర్మాసనం దృష్టికి ఆయన తీసుకువచ్చారు. దీంతో నిర్దేశిత అవసరాల కోసమే ఆ భూములు వినియోగించాలని దర్మాసనం స్పష్టం చేసింది. లే అవుట్ వేసి అమ్మకాలు సాగించటంపై స్టే విధించింది. ఈ ఏడాది మార్చి 11లోపు స్పందించాలంటూ రాష్ట్ర ప్రభుత్వం, ప్రతివాదులకు నోటీసులు ఇచ్చింది. వాస్తవానికి స్టూడియోకు ఇచ్చిన స్థలంలో లేఔట్ వేసి ఇళ్లను నిర్మించడం చట్ట విరుద్ధం. అయితే దీనికి జిల్లా కలెక్టర్ కూడా ఎన్ఓసీ ఇవ్వడం గమనార్హం. దగ్గుబాటి సురేశ్ బాబు పేరు మీదనే లేఔట్ వేశారు.

రామానాయుడు స్టూడియోకు కేటాయించిన స్థలంలో దాదాపుగా పదిహేను ఎకరాలు లే ఔట్ గా మార్చి ఇళ్లు కట్టడానికి ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారు. ఈ అంశంపై అన్నీ రహస్యంగా జరిగిపోయాయి. ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభించడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. అవి స్టూడియోకు కేటాయించిన స్థలాలు. అక్కడ ఇళ్ల నిర్మాణం చట్ట విరుద్ధం. అలా చేస్తే వెంటనే ప్రభుత్వం స్వాధీనం చేసుకోవచ్చు. కానీ ప్రభుత్వం నుంచి అన్ని అనుమతులు పక్కాగా వచ్చేశాయి. కలెక్టర్ ఎన్వోసీ ఇచ్చారు. సుప్రీంకోర్టు ఆదేశాలతో ఆ లే ఔట్‌ల అనుమతులు చెల్లవు.

చైతన్యరథం

# తప్పులు చేసే అధికారులకు గిరీషా గతే: బొండా

- అలాంటి అధికారులు చాలా మంది ఉన్నారు
- అడ్డగోలు అధికారులపై ఈసీ కఠిన చర్యలు తీసుకునేలా టీడీపీ పోరాడుతుంది
- పెద్దిరెడ్డి, భూమన, చెవిరెడ్డిలపైనా చర్యలు తీసుకోవాలి
- ఎన్నికలయ్యాక జగన్ దేశం విడిచి పోతాడు
- అతన్ని నమ్మి తప్పులు చేస్తున్న అధికారులు ఎక్కడికి పోతారు?

అమరావతి: జగన్మోహన్‌రెడ్డి తన రాజకీయ ప్రయోజనాల కోసం అధికారులను వాడుకుంటున్నాడని, ఈ వాస్తవం గ్రహించి నిబంధనల ప్రకారం నడుచుకోకుంటే అధికారులు జైలుపాలవడమో, సస్పెండ్ కావడమో ఖాయమని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు హెచ్చరించారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ టీడీపీ ఇచ్చిన ఫిర్యాదు వాస్తవం కాబట్టే ఐఏఎస్ అధికారి గిరీశాను ఎన్నికల సంఘం(ఈసీ) సస్పెండ్ చేసింది. తెలుగుదేశం - జనసేన పార్టీల గెలుపును పసిగట్టే జగన్‌రెడ్డి దొంగఓట్లను నమ్ముకున్నాడని విమర్శించారు. అధికారులు, వాలంటీర్ల సాయంతో దొంగ ఓట్లు చేర్పిస్తున్నాడన్నారు. తిరుపతి లోక్‌సభ ఉపఎన్నికలో వైసీపీ ఏ విధంగా దొంగఓట్లతో గెలిచిందో ప్రజలు చూశారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎమ్మెల్యేలు చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, భూమన కరుణాకర్‌రెడ్డి ఆదేశాలు, బెదిరింపులతోనే కొందరు అధికారులు దొంగఓట్లు సృష్టించి, వాటిని వేయించిన వైనాన్ని ఆధారాలతో సహా తెలుగుదేశం ఎన్నికల సంఘం ముందు ఉంచింది. వైసీపీ ప్రజాప్రతినిధులతో కుమ్మక్కైన అధికారులు తాడేపల్లి ప్యాలెస్ ఆదేశాలు పాటిస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న తీరుని టీడీపీ పలు సందర్భాల్లో సాక్ష్యాధారాలతో సహా బయటపెట్టింది. తిరుపతి ఉపఎన్నికలో 30 వేల ఓటర్ గుర్తింపు కార్డుల్ని ఆనాడు ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా వ్యవహరించిన గిరీశా లాగిన్ ఐడీ నుంచే డౌన్ లోడ్ అయినట్టు నిర్ధారణకు వచ్చాకే, ఎన్నికల సంఘం సదరు అధికారిని సస్పెండ్ చేసింది. గిరీశాలానే జగన్‌రెడ్డికి సహకరిస్తూ, అతను చెప్పినట్టు పని చేస్తున్న మరికొందరు అధికారులపై ఇప్పటికే ఈసీకి ఫిర్యాదు చేశామని బొండా తెలిపారు.

### ఎన్నికల సంఘం వేటు వేశాక ముఖ్యమంత్రి కూడా కాపాడలేడు

ఎన్నికల సంఘం ఏ అధికారిని సస్పెండ్ చేసినా.. వారికి ముఖ్యమంత్రి కూడా తిరిగి పోస్టింగ్ ఇచ్చే అవకాశం లేదు. కాబట్టి ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు పక్షపాతం లేకుండా చట్టప్రకారం, రాజ్యాంగబద్ధంగా వ్యవహరించాలి. జగన్మోహన్‌రెడ్డిని నమ్మి, అతని అవినీతిలో భాగస్వాములైన శ్రీలక్ష్మి, బీపీ ఆచార్య, రాజగోపాల్, శామ్యూల్ వంటి ఐఏఎస్ అధికారులు ఇప్పటికీ కోర్టులచుట్టూ తిరుగుతున్నారు. కళ్లముందు కొందరు అధికారులు పడుతున్న బాధలు చూస్తూ కూడా పోస్టింగులు, ప్రమోషన్ల కోసం, ఇతరత్రా ప్రలోభాలకు లొంగి తప్పులుచేస్తే అధికారులు భారీ మూల్యం చెల్లించుకుంటారు. ఎన్నికలు ముగిశాక జగన్‌రెడ్డి వేరే దేశానికో, వేరే రాష్ట్రానికో పారిపోతాడు. తప్పుచేసిన అధికారులు ఎక్కడికి పోతారని బొండా ప్రశ్నించారు.

### సస్పెండ్ కావడమో... జైలు కెళ్లడమో ఖాయం

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అనంతపురం ఆర్జేడీగా ఉన్న ప్రతాపరెడ్డి వైసీపీ ఎమ్మెల్సీ కల్పనా రెడ్డి భర్త. అతను ఒళ్లూ..పై తెలియకుండా ఎమ్మెల్సీ ఎన్నికల్లో అవకతవకలకు పాల్పడ్డాడు. గిరీశాపై ఫిర్యాదు చేసినట్టే టీడీపీ గతంలోనే ప్రతాపరెడ్డిపై కూడా ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసింది. తిరుపతి కలెక్టర్ వెంకటరామిరెడ్డి, చిత్తూరు కలెక్టర్ హరినారాయణపై, తిరుపతి ఆర్డీవో కనక నర్సారెడ్డి, తిరుపతి ఎస్పీ పరమేశ్వర్ రెడ్డిపై కూడా ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశాం. చిత్తూరు ఎస్పీ రిష్వంత్ రెడ్డి కూడా జాబితాలో ఉన్నాడు. ఇతనైతే మరీ ఖాకీచొక్కా లోపల వైసీపీ కండువా ఉన్నట్లే విధినిర్వహణ చేస్తున్నాడు. వారు చేసిన తప్పులు.. వాటికి సంబంధించిన సాక్ష్యాధారాలను కూడా ఎన్నికల సంఘం ముందు ఉంచాము. మున్సిపల్ కమిషనర్‌గా తిరుపతిలో పనిచేసినప్పుడు గిరీశా చేసిన తప్పులకు నేడు అన్నమయ్య జిల్లా కలెక్టర్‌గా ఉన్నా కూడా సస్పెండ్ అయ్యాడు. ప్రతాపరెడ్డి ఈ వాస్తవం గ్రహిస్తే మంచిది. తప్పుచేసిన అధికారులు ఎవరూ తప్పించుకోలేరు. కులపిచ్చితో విధినిర్వహణకు విరుద్ధంగా ప్రవర్తించే ప్రతి అధికారి, కచ్చితంగా సస్పెండ్ కావడమో... జైలుకెళ్లడమో ఖాయం. రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కూడా ఏ అధికారి ఇంతగా బరితెగించి అధికార దుర్వినియోగానికి పాల్పడలేదు. రెచ్చిపోయి కులపిచ్చితో ఇష్టానుసారం ప్రవర్తించలేదని బొండా అన్నారు.



### తప్పులుచేయించిన వారిపైనా చర్యలు తీసుకోవాలి

రాష్ట్రంలో ఎన్నికల కోడ్ మరో పదిరోజుల్లో రానుంది. జగన్ రెడ్డి చెప్పాడని ఇష్టానుసారం ప్రవర్తించే ఏ అధికారి అయినా శిక్షార్హుడే. పిచ్చపిచ్చ వేషాలు వేసే అధికారులు సర్వీస్ నుంచి రిమూవ్ కావడం.. సర్వీస్ పై మాయనిమచ్చ అంటించుకోవడం కూడా ఖాయం. సచివాలయ ఉద్యోగుల సంఘం వెంకట్రామిరెడ్డిని కూడా ఇప్పటికైనా పద్ధతి మార్చుకోవాలని హెచ్చరిస్తున్నాం. గిరీశాపై చర్యలు తీసుకున్నట్టే, ప్రతాపరెడ్డి, రిష్వంత్ రెడ్డి, హరినారాయణ, పరమేశ్వర్ రెడ్డిలపై కూడా చర్యలు తీసుకోవాలని మరోసారి ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయబోతున్నాం. వారు చేసిన తప్పులు..వాటికి సంబంధించిన సాక్ష్యాధారాలను కూడా ఎన్నికల సంఘం ముందు ఉంచబోతున్నాం. జగన్ రెడ్డి అండతో అధికారులు చేసిన తప్పులకు అంతేలేదు. 5వ తరగతి చదివిన తిరుపతి కౌన్సిలర్ కు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించారు.

గిరీశాను ఒక్కడినే సస్పెండ్ చేస్తే సరిపోదు.. అతనితో తప్పులుచేయించిన మంత్రి పెద్దిరెడ్డి, ఎమ్మెల్యేలు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డి అతని కొడుకుపై కూడా చర్యలు తీసుకోవాలి. ఈ ముగ్గురిపై క్రిమినల్ కేసులు పెట్టి, అదుపులోకి తీసుకొని విచారించాలి. గిరీశా అనే అధికారి ఒక్కడే తప్పు చేశాడని చెప్పలేం. అతన్ని వేధించి, ప్రలోభపెట్టి తామనుకున్నది చేసిన పెద్దిరెడ్డి, ఇద్దరు ఎమ్మెల్యేలను కూడా ఎన్నికల సంఘం కఠినంగా శిక్షించాలి. ప్రజల ఛీత్కారం తప్పదని గ్రహించే జగన్‌రెడ్డి కులాలు, మతాలు, ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టి, దొంగఓట్ల ద్వారా గెలవాలని శతవిధాలా ప్రయత్నిస్తున్నాడు. ముఖ్యమంత్రి అండతో తప్పులుచేసే అధికారులకు శిక్ష తప్పదు. నియోజవకర్గాల వారీగా టీడీపీ ఇచ్చిన ఫిర్యాదులకు సంబంధించి, మరికొందరు అధికారులపై ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాల్సి ఉందని బొండా చెప్పారు.

### అధికారులు బలి కావొద్దు

అలానే ఉరవకొండ నియోజకవర్గంలోని దొంగఓట్ల అక్రమాలపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశాం. అక్కడ ఒక ఆర్డీవోను, ఎమ్మార్వోను సస్పెండ్ చేశారు. ఇంకా కొందరు అధికారులపై చర్యలు తీసుకోవాల్సి ఉంది. పర్చూరు నియోజకవర్గంలో గంపగుత్తగా ఫామ్-7 దరఖాస్తులు అప్ లోడ్ చేసి, దాదాపు 12వేల టీడీపీ ఓట్లను తొలగించారు. ఆ ఘటనకు సంబంధించి ఎన్నికల కమిషన్ ఒక సీఐని, ఒక ఎస్ఐని మాత్రమే సస్పెండ్ చేసింది. ఈ వ్యవహారంలో ప్రమేయమున్న మరికొందరు అధికారులపై చర్యలు తీసుకోవాల్సి ఉంది.

విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో దాదాపు 17వేల దొంగఓట్లు చేర్చారు. టీడీపీ సానుభూతిపరుల ఓట్లు 10వేల వరకు తొలగించారు. పిఠాపురం నియోజకవర్గంలో 28బూత్‌ల్లో నిబంధనలకు విరుద్ధంగా ఓట్లు తొలగించారు.

కావలిలో ఒకే పోలింగ్ బూత్ పరిధిలోని 500 ఓట్లను తొలగించారు. కాకినాడలో కూడా నిబంధనలకు విరుద్ధంగా అర్హుల ఓట్లు తొల గించారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో జరిగిన తప్పులు.. తమ దృష్టికి వచ్చిన అనేక ఘటనలపై గత ఏడాది మార్చి 10వ తేదీన ఎన్నికల కమిషన్‌కు ఫిర్యా దు చేశాం. తర్వాత కూడా అనేక ఫిర్యాదులు అందించాం. జగన్‌రెడ్డి అతని పంచన ఉండే దొంగల్ని నమ్మి జీవితాలు పాడుచేసుకోవద్దని అధికారుల్ని బొండా హెచ్చరించారు.

### 83 రోజుల తర్వాత జగన్‌రెడ్డి సహా ఎవరూ కనిపించరు

కొడాలినానీ వేస్ట్ ఫెలో. అతను ఫ్రస్టేషన్లో ఉండి నోరు పారేసుకుంటున్నాడు. గుడివాడలో జరిగిన టీడీపీ 'రా..కదలిరా' సభకు లక్షకు పైగా జనం వచ్చారు. తనకు రాజకీయ భిక్ష పెట్టిన టీడీపీ బలం చూడలేని దుస్థితిలో కొడాలి నానీ ఉన్నాడు. పచ్చ కామెర్ల వాడికి లోకమంతా పచ్చగా కనిపించినట్టు నానీకి ఇంకా అధికారం తాలూకా అహంకారపు పొరలు తొలగిపోలేదు. అందుకే టీడీపీ సభకు జనం రాలేదంటున్నాడు. నానీ లాగా ఎవడు ఎంతగా రెచ్చిపోయినా ఇంకా వాళ్లకు మిగిలింది 83 రోజులే. తర్వాత జగన్‌రెడ్డి.. పెద్దిరెడ్డి... సజ్జల సహా ఏ ఒక్కరూ కనిపించరని బొండా ఉమా స్పష్టం చేశారు.

## నేడు అరకు, మండపేటలో రా..కదలిరా సభలు

అమరావతి: టీడీపీ అధినేత చంద్రబాబు శనివారం(20వ తేదీ) అల్లూరి జిల్లా అరకు, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జిల్లా మండపేటల్లో జరిగే రా..కదలిరా సభల్లో పాల్గొంటారు.

ఉదయం 10.10 గంటలకు విజయవాడ విమానాశ్రయం నుండి బయలుదేరి 11 గంటలకు విశాఖ చేరుకుంటారు. అక్కడినుండి హెలీకాప్టర్‌లో అరకు చేరుకుని 11.40 నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు బహిరంగ సభలో పాల్గొంటారు.

తరువాత హెలీకాప్టర్‌లో బయలుదేరి మండపేట చేరుకుంటారు. సాయంత్రం 4.30 వరకు రా..కదలిరా సభలో పాల్గొని, రోడ్డు మార్గంలో రాజమండ్రి విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడ నుండి 5.15 గంటలకు బయలుదేరి 6.20కి బేగంపేట విమానాశ్రయానికి చేరుకుని, తరువాత జూబ్లీహిల్స్‌లోని తన నివాసానికి వెళతారు.

## చంద్రబాబు బెయిల్ రద్దు పిటిషన్‌పై
# విచారణ ఫిబ్రవరి 12కి వాయిదా

న్యూఢిల్లీ: స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో టీడీపీ అధినేత చంద్రబాబు బెయిల్ రద్దు కోరుతూ ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణను ఫిబ్రవరి 12వ తేదీకి సుప్రీంకోర్టు వాయిదా వేసింది. ఈ కేసుపై సుప్రీంకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. అయితే, కౌంటర్ దాఖలు చేసేందుకు తమకు సమయం కావాలని చంద్రబాబు తరఫు న్యాయవాదులు కోరారు. స్కిల్ కేసులో 17ఏ పై ఇటీవలే తీర్పు వెలువడిన నేపథ్యంలో కౌంటర్‌కు సమయంకావాలని చంద్రబాబు తరఫు న్యాయవాదులు సుప్రీం ధర్మాసనాన్ని కోరారు. దీంతో విచారణను ఫిబ్రవరి 12వ తేదీకి వాయిదా వేసింది సుప్రీంకోర్టు. ఈ గడువులోగా ఇరు పక్షాలూ తమ వాదనలను లిఖితపూర్వకంగా సమర్పించాలని సుప్రీం ధర్మాసనం సూచించింది. కాగా, స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్ కేసులో చంద్రబాబుకు హైకోర్టు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేయటాన్ని సవాల్‌చేస్తూ ఆంధ్రప్రదేశ్ సీఐడీ అధికారులు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. జస్టిస్ బేలా ఎం.త్రివేదీ, జస్టిస్ పంకజ్ మిట్టల్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారిస్తోంది.

## బూతులు తిట్టకపోవటమే
# నేను చేసిన తప్పా: రక్షణనిధి

విజయవాడ: వైసీపీనుండి మరో ఎమ్మెల్యే బయటకు రానున్నారు. ఎన్టీఆర్ జిల్లా తిరువూరు ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి తాజాగా సీఎం జగన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ మూడో జాబితాలో తిరువూరు టిక్కెట్ రక్షణనిధి కాకుంగా నల్లగట్ల స్వామిదాస్‌కు ఇస్తున్నట్లు జగన్ ప్రకటించారు. దీంతో రక్షణనిధి ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అన్ని పార్టీల నేతలతో, అన్ని వర్గాల ప్రజలతో మంచి వాడినని అనిపించుకున్నా నని.. అయినా జగన్మోహన్‌రెడ్డి దృష్టిలో తాను మాత్రం పడలేక పోయానని వాపోయారు. వైసీపీలో ప్రతిపక్ష నేతలను పచ్చి బూతులు తిట్టే వారికే పదవులు, సీట్లు ఇస్తారని ఎద్దేవా చేశారు. గడపగడపకు వైసీపీ అని తమను ప్రతి ఇంటికి తిప్పి ఇప్పుడు ఇళ్లల్లో కూర్చున్న వారికి సీట్లు ఇస్తే ఎలా గెలుస్తారని నిలదీశారు. వైసీపీ పెద్దల నిర్ణయంతో తన మనసుకు చాలా కష్టం కలిగిందన్నారు. టీడీపీ కంచుకోట అయినా ప్రాంతాలల్లో కూడా వైసీపీకి బలం పెంచానని అన్నారు.



రాబోయే ఎన్నికల్లో తనకు టికెట్ కేటాయించ కుండా సీఎం జగన్ అన్యాయం చేశారని తిరువూరు వైసీపీ ఎమ్మెల్యే రక్షణ నిధి ఆవేదన వ్యక్తం చేశారు. తనకు సీటు ఇవ్వకూడదని ముందుగానే ఒప్పందం జరిగిందన్నారు. ఓ ఎంపీకి లోపాయికారీగా ఇచ్చిన మాట వల్ల జగన్ తనకు అన్యాయం చేశారని చెప్పారు. సర్వేలన్నీ తనకే అనుకూలంగా వచ్చాయన్నారు. పార్టీ కోసం జగన్‌ని నమ్మి దశాబ్ద కాలం పాటు పని చేశానని గుర్తుచేశారు. తాను 2014, 2019లో రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిస్తే ఇప్పుడు సీఎం జగన్ ఇచ్చే గౌరవం ఇదేనా అని ప్రశ్నించారు. మంత్రి పదవి ఇస్తానని చెప్పి కూడా జగన్ మాట తప్పారన్నారు. చంద్రబాబు, లోకేష్, పవన్ కళ్యాణ్‌లను బూతులు తిట్టక పోవడమే తన అనర్హతకు కారణమని చెప్పారు.

తన విధేయతను విస్మరించి... విమర్శలు చేసిన వారిని పిలిచి అందలం ఎక్కిస్తున్నారని మండిపడ్డారు. అభిమానులు, కార్యకర్తలు కూడా జగన్మోహన్‌రెడ్డి నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నారన్నారు. త్వరలో తన అనుచరులతో సమావేశం ఏర్పాటు చేసి భవిష్యత్తు నిర్ణయాలను ప్రకటిస్తానని ఎమ్మెల్యే రక్షణ నిధి తెలిపారు.

# కోవర్ట్.. కేరాఫ్ కేశినేని

అమరావతి: తెలుగుదేశంలో ఉన్నప్పుడు కేశినేని నానీకి మోసగాడిగా.. ద్రోహిగా కనిపించిన జగన్‌రెడ్డి, నేడు గొప్పవ్యక్తిగా కనిపించడం విడ్డూరంగా ఉందని టీడీపీ అధికార ప్రతినిధి నాగుల్ మీరా ఎద్దేవా చేశారు. పీఆర్పీ, టీడీపీల మాదిరే త్వరలోనే వైసీపీ కూడా నానీని భరించలేమనే స్థితికి వస్తుందని, నానీకి నైతిక విలువలు లేవు అనడానికి అతను చేస్తున్న వ్యాఖ్యలే నిదర్శనమని విమర్శించారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో విజయవాడ పార్లమెంట్ ప్రజలు నానీకి ఘోర పరాభవాన్ని కానుకగా ఇవ్వనున్నారని స్పష్టంచేశారు. టీడీపీ ఎంపీ అభ్యర్థి నానీపై 2లక్షల ఓట్ల మెజారిటీతో గెలవబోతున్నాడు. తెలుగుదేశంలో ఉంటే చంద్రబాబు పక్కన నిలబడే వ్యక్తి,నేడు వైసీపీలో విజయసాయిరెడ్డి వెనకాల నిలబడే స్థితికి వచ్చాడు. విజయవాడ పార్లమెంట్‌ను శాసిస్తానని చెప్పుకున్న నానీ, నేడు వైసీపీలోని చిన్నా చితకా నేతలకు భజన చేసే దుస్థితికి దిగజారాడని విమర్శించారు.

- టీడీపీలో ఉన్నప్పుడు నానీ స్థానం చంద్రబాబు పక్కన
- నేడు వైసీపీ ఛోటా నాయకుల భజన బృందంలో..
- నానీపై టీడీపీ అభ్యర్థి 2 లక్షల మెజారిటీతో గెలుస్తాడు
- కనకదుర్గ ఫ్లైఓవర్ నిర్మాణంలో అతని పాత్ర శూన్యం
- టీడీపీ అధికార ప్రతినిధి నాగుల్ మీరా ఎద్దేవా



### అమరావతి పేరెత్తే అర్హత వైసీపీ నేతలకు లేదు

రాజధాని అమరావతి గురించి నానీ చేస్తున్న వ్యాఖ్యలు అన్నీ అసంబద్ధమైనవి. అమరావతిలో చదరపు గజం భూమి రూ.8వేలు ఉందంటున్న నానీకి విజయవాడలో చదరపు గజం ఎంత ఉందో తెలియదా? విజయవాడలో రూ.10వేలు ఉంటే, హైదరాబాద్‌లో రూ.18వేలు ఉంది. భూములపై నిరాధార ఆరోపణలు చేసి,చేసి.. వైసీపీ వాళ్లు తేలుకుట్టిన దొంగల్లా సైలెంట్ అయ్యారు. గతంలో వారు చేసిన నిరాధార ఆరోపణలనే ఇప్పుడు నానీ మళ్లీ చేస్తున్నాడు. అమరావతి రైతులు, మహిళలపై ఈ ప్రభుత్వం,ఈ ముఖ్యమంత్రి చేసిన దాష్టీకం, దమనకాండ నానీకి కనిపించలేదా? జరిగిన దారుణాలు ఆయన మర్చిపోయాడా? రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు అమరావతి రైతులు పక్షాన నిలిస్తే, భూములిచ్చిన రైతులు, మహిళల్ని ఆ ప్రాంతంపై కక్ష పెట్టుకున్న జగన్మోహన్‌రెడ్డి దారుణంగా హింసించాడు. పోలీసులతో చిత్రహింసలకు గురిచేసి, వారిపై తప్పుడు కేసులు మోపి అన్యాయంగా జైళ్లకు పంపాడు. ప్రజా రాజధాని అమరావతి పేరెత్తే అర్హత నానీకే కాదు, వైసీపీ నేతలెవరికీ లేదు. 2024లో చంద్రబాబు ముఖ్యమంత్రి అవ్వగానే మొదట ప్రారంభించేది రాజధాని పనులేనన్న వాస్తవాన్ని నానీ గ్రహించాలని నాగుల్ మీరా అన్నారు.

### రూ.400 కోట్లు ఎందుకు పెట్టారో నానీ చెప్పాలి

తాను ఉన్నది ఉన్నట్టు మాట్లాడతాను అంటున్న నానీ.. రాష్ట్రంలో కల్తీ మద్యం ఎందుకు అధిక ధరకు అమ్ముతున్నారో చెప్పాలి. జగన్ రెడ్డి క్వార్టర్ మద్యాన్ని రూ.200లకు ఎందుకు అమ్మిస్తున్నాడో సమాధానం చెప్పాలి. అదే విధంగా లారీ ఇసుక రూ.12 నుంచి రూ.15వేలకు ఎందుకు అమ్ముతున్నారో కూడా చెప్పాలి. ఒకే ఎత్తున్న అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వం రూ.150 కోట్లు ఖర్చు పెడితే, జగన్ రెడ్డి ప్రభుత్వం రూ.400 కోట్లు ఎందుకు ఖర్చుచేసిందో కూడా నానీ సమాధానం చెప్పాలి. కేంద్ర నిధుల్ని వైసీపీ ప్రభుత్వం ఇష్టానుసారం దుర్వినియోగం చేస్తోంది అన్న కేంద్రమంత్రుల వ్యాఖ్యలపై, ఒక పార్లమెంటేరియన్‌గా నానీ స్పందించాలి. నానీ ఎక్కడున్నా చేసేది కోవర్ట్ ఆపరేషనే. వైసీపీలో ఉండి మరో పార్టీకి కోవర్ట్‌గా పనిచేస్తాడు. గతంలో టీడీపీలో ఉంటూ వైసీపీ కోవర్ట్‌గా పనిచేశాడు. తెలుగుదేశం గెలవదని సర్వేలు చెబుతున్నాయి అంటున్న నానీ.. అదే పార్టీ బీ ఫామ్ కోసం ఎందుకు వెంపర్లాడాడు? తెలుగుదేశంలో ఉన్నప్పుడు తన పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాల అభ్యర్థుల్ని పిలిచి వారితో మాట్లాడి, వారికి ఏనాడూ భోజనం పెట్టించని కేశినేని నానీ, ఇప్పుడు వైసీపీ వారికి బ్రహ్మాండంగా భోజనాలు పెడుతున్నాడు. ఢిల్లీలో కూడా ఇలానే వ్యవహరించాడని నాగుల్‌మీరా తప్పుబట్టారు.

### కనకదుర్గ ఫ్లైఓవర్ నిర్మాణంలో నానీ పాత్ర శూన్యం

చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు విజయవాడ నగరం కళకళలాడితే, నేడు వెలవెలబోతున్నది నిజం కాదా నానీ? విజయవాడ నగరంలో రోడ్లు వేసింది, డ్రైనేజ్ లు నిర్మించింది, మొక్కలు నాటించింది టీడీపీ ప్రభుత్వంలో కాదా నానీ? కనకదుర్గ ఫ్లై ఓవర్ నిర్మాణం చేపట్టింది చంద్రబాబు అయితే, అంతా తనవల్లేనని నానీ చెప్పుకోవడం హాస్యాస్పదం. చంద్రబాబు ముఖ్యమంత్రి హోదాలో కనకదుర్గ ఫ్లై ఓవర్ గురించి మాట్లాడినప్పుడు నానీ ఆయనకు కాగితాలు అందించి ఉండొచ్చుగానీ, దాని నిర్మాణంలో నానీ పాత్ర శూన్యం. విజయవాడ పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాల్లో నానీని పట్టించుకునే నాథుడే లేడు. అవినీతి, దోపిడీ, కుంభకోణాల్లో కూరుకుపోయిన వైసీపీలో చేరిన నానీ కూడా త్వరలోనే రాజకీయ జీవితానికి ముగింపు పలికి పాతాళంలోకి కూరుకు పోవడం ఖాయమని నాగుల్‌మీరా అన్నారు.

### నానీ లాంటి వారిని ప్రజలు పట్టించుకోరు

టీడీపీలో ఉన్నప్పుడు వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీకి కేవలం 25 స్థానాలు మాత్రమే వస్తాయన్న నానీ, ఇప్పుడు వైసీపీలోకి వెళ్లాక టీడీపీకి 40 స్థానాలు మాత్రమే దక్కుతాయంటున్నాడు. ఏ రోటికాడ ఆ పాట పాడే నానీ లాంటి వారిని ప్రజలు పట్టించుకోరు. రాష్ట్ర ప్రజలందరూ తమ బతుకులు, తమ బిడ్డల భవిష్యత్ బాగుపడాలని కోరుకుంటున్నారు. చంద్రబాబు గెలిస్తేనే తమకు భవిష్యత్ అని ప్రజలంతా గట్టిగా నమ్ముతున్నారు. మరలా జగన్ రెడ్డికి ఓటేస్తే రాష్ట్రం ఖాళీ అవుతుందని ప్రజలకు అర్థమైంది. టీడీపీ రా..కదలిరా సభకు వచ్చిన జనాన్నిచూసి గుడివాడ నానీకి గుండెలు అదిరిపోయాయి. కొడాలి నానీ ఎప్పుడూ గుడివాడలో ఉండడు. సభకు వెళ్లిన మేమే 2 కిలోమీటర్లు నడిచి సభా ప్రాంగణానికి వెళ్లాం. నానీ జబ్బుతో బాధపడుతూ.. చంద్రబాబు సభకు జనమే రాలేదంటే ఎవరు నమ్ముతారు?. తారకరాముడిని గెలిపించిన గుడివాడ ప్రజలు వచ్చే ఎన్నికల్లో వెనిగండ్ల రాముని గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారు. నానీ చేసిన పనులు.. బూతులకు ప్రజలు సిగ్గుతో చచ్చిపోతున్నారు. గెలవనని అర్థమయ్యే నానీ నోటతో పబ్బం గడుపుతున్నాడని మీరా ఎద్దేవా చేశారు.



## 22న అయోధ్యకు చంద్రబాబు

అమరావతి: అయోధ్య రాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ కార్యక్రమానికి టీడీపీ అధినేత చంద్రబాబు వెళుతున్నారు. ఈ నెల 21వ తేదీ మధ్యాహ్నం 2.45 గంటలకు హైదరాబాద్ బేంగపేట విమానాశ్రయం నుండి ప్రత్యేక విమానంలో బయలుదేరి సాయంత్రం 5.50 గంటలకు అయోధ్య చేరుకుంటారు. రాత్రికి అక్కడే బసచేసి, 22న జరిగే అయోధ్య రామజన్మభూమి ఆలయంలో జరిగే రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 12.20 గంటలకు విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ జరగనుంది. కార్యక్రమానికి రావాలని కోరుతూ శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ప్రతినిధులు రెండు రోజుల క్రితం చంద్రబాబును ఆహ్వానించారు. విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం అనంతరం మధ్యాహ్నం 3.45 కి ప్రత్యేక విమానంలో అయోధ్య ఇంటర్‌నేషనల్ ఎయిర్ పోర్టు నుండి బయలుదేరి సాయంత్రం 6.50 గంటలకు బేగంపేట విమానాశ్రయం చేరుకుని, జూబ్లీహిల్స్‌లోని తన నివాసానికి వెళతారు.





## పవన్ కల్యాణ్‌తో ఎంపీ బాలశౌరి భేటీ

హైదరాబాద్: జనసేన అధినేత పవన్ కల్యాణ్ తో మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి భేటీ అయ్యారు. హైదరాబాద్ లోని పవన్ నివాసానికి ఆయన వెళ్లారు. 2019లో వైసీపీ తరఫున బాలశౌరి ఎంపీగా పోటీ చేసి గెలుపొందారు. పార్టీలో తనకు సరైన గుర్తింపు లభించడం లేదనే అసంతృప్తితో ఆయన ఇటీవల వైసీపీకి రాజీనామా చేశారు. రాజీనామా చేసిన రోజే తాను జనసేనలో చేరబోతున్నట్టు ఆయన ప్రకటించారు. వైసీపీ నేతలు పేర్ని నాని, జోగి రమేశ్ లతో బాలశౌరికి విభేదాలు ఉన్నాయి. మరోవైపు, జనసేనలో చేరిక, ఇతర రాజకీయ అంశాలపై పవన్ తో బాలశౌరి చర్చించనున్నారు.

## కలెక్టర్ గిరీషా సస్పెన్షన్

అమరావతి: ఏపీలో నకిలీ ఓటరు కార్డుల వ్యవహారంపై ఈసీ కఠిన చర్యలకు ఉపక్రమించింది. ఈసీ ఆదేశాలతో అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీషాను ఏపీ ప్రభుత్వం సస్పెండ్ చేసింది. సస్పెన్షన్ కాలంలో విజయవాడను వదిలి వెళ్లవద్దని గిరీషాను ఆదేశిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశాలు జారీ చేశారు. గతంలో, తిరుపతి లోక్‌సభ ఉప ఎన్నిక సమయంలో మున్సిపల్ కమిషనర్‌గా ఉన్న గిరీషా ఆర్వోగా వ్యవహరించారు. ఆర్వోగా ఉండి ఓటర్ కార్డుల లాగిన్ ను దుర్వినియోగం చేశారని గిరీషాపై అభియోగం వచ్చింది. కాగా, ఈసీ మరో ఐఏఎస్, ఐపీఎస్ పైనా చర్యలు తీసుకునే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. తిరుపతి



ఉప ఎన్నిక సమయంలో దొంగ ఓట్ల వ్యవహారం కలకలం రేపిన సంగతి తెలిసిందే. కేవలం గిరీషా లాగిన్ నుంచే 30 వేల నకిలీ ఓటరు కార్డులు సృష్టించినట్టు గుర్తించారు. గిరీషా తన లాగిన్ ఐడీ, పాస్ వర్డ్ ను సిబ్బందికి ఇచ్చేయడంతో భారీ ఎత్తున నకిలీ ఓటరు కార్డులు సృష్టించారని తెలిసింది.

## వైసీపీకి వాసంశెట్టి గుడ్‌బై

### నేడు చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరిక

అమలాపురం: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో వైసీపీకి ఊహించని పరిణామం ఎదురైంది. అమలాపురం వైసీపీ యువజన నేత వాసంశెట్టి సుభాష్ వైసీపీకి రాజీనామా చేశారు. ఆయన శెట్టిబలిజ యాక్షన్ ఫోర్స్ వ్యవస్థాపకుడిగా గుర్తింపు పొందారు. సుభాష్ శనివారం మండపేట 'రా కదలిరా' సభలో చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరనున్నారు. తనవెంట 5 వేల మంది టీడీపీలోకి వస్తారని తెలిపారు. రాజీనామా ప్రకటన సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వైసీపీలో అడుగడుగునా అవమానాలేనని, అందుకే రాజీనామా చేస్తున్నానని వెల్లడించారు. స్థానిక వైసీపీ నాయకత్వం గత ఏడాది కాలంగా తన కుటుంబాన్ని వేధింపులకు గురిచేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. తన తల్లిని మున్సిపల్ చైర్ పర్సన్ చేస్తామని చెప్పారని, చాలా డబ్బు ఖర్చు పెట్టించారని, చివరి నిమిషంలో మాట మార్చారని ఆరోపించారు. వైసీపీ అధిష్ఠానం మంచి పదవిని ఇస్తానంటే... మంత్రి విశ్వరూప్, ముమ్మిడివరం ఎమ్మెల్యే పొన్నాడ సతీశ్ అడ్డుకున్నారని వివరించారు. ఇలాంటి పరిస్థితుల్లో ఇంకా వైసీపీలో కొనసాగలేనని సుభాష్ పేర్కొన్నారు.



# సంక్షేమ రాజ్య నిర్మాత ఎన్టీఆర్ !

ఆంధ్రుల ఆరాధ్య దైవం నందమూరి తారక రామారావు గారు ఆత్మగౌరవ పరిరక్షణ,అభివృద్ధి సాధన,అవినీతి,పేదరిక నిర్మూలనే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీని స్థాపించారు.తెలుగు నాట సంక్షేమ పథకాల యుగం ప్రారంభమైంది తెలుగుదేశం ఆవిర్భావంతోనే అని చెప్పాలి. పదవుల కోసం ఏర్పడిన పార్టీ కాదు, పేద ప్రజల అభ్యున్నతి కోసం అని గొప్పగా చాటిన వ్యక్తి ఎన్ టి ఆర్.సమాజమే దేవాలయం.ప్రజలే దేవుళ్లని నినదించిన మానవతా వాది .త్రికరణశుద్ధిగా ఆచరించిన ధన్యజీవి ఆయన. నిరుపేదలను ఆదుకోవడానికి అవసరమైన సంక్షేమ పథకాలను నాలుగు దశాబ్దాల క్రితమే అమలు చేసి చూపించారు ఎన్ టి ఆర్. స్వాతంత్ర భారత దేశ చరిత్రలో పేద వాడి సంక్షేమం గురించి ఆలోచించిన తొలి రాజకీయ నాయకుడు ఆయన.ఆ రోజు ఎన్ టి ఆర్ ప్రవేశ పెట్టిన కిలో రెండు రూపాయల బియ్యం పథకం నేడు ఆహార భద్రత పథకం దేశమంతా అమలు అవుతుంది. ముందు చూపుతో ఎన్ టీఆర్ ప్రవేశ పెట్టిన ఆహార భద్రత ఫుడ్ సెక్యూరిటీ గురించి ప్రపంచ దేశాలన్నీ మాట్లాడటం గమనార్హం అని చెప్పాలి. ఇప్పుడు అమలు అవుతున్నఉపాధి హామీ పథకాన్ని1984 మార్చి2న అసెంబ్లీలో ఉపాధి హామీ పథకం అమలు చేయాలని ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వాని పంపించారు ఎన్ టీఆర్. పార్టీ పెట్టిన సందర్భంలో కొందరు మీ సిద్ధాంతం ఏమిటని అడిగినప్పుడు పేదవాడికి పట్టెడన్నం పెట్టడం, నిలువనీడ కల్పించడం, ఒంటి నిండా బట్టకప్పుకొని ఆత్మగౌరవం తో జీవించే పరిస్థితి కల్పించడం అన్నారు ఆయన .1983లో ఎన్ టి ఆర్ అధికారంలోకి వచ్చిన వెంటనే చేపట్టిన పథకాలను పరిశీలిస్తే ప్రతి పథకంలో మానవతా దృక్పదం కనిపిస్తుంది. పేదవారికీ ఎన్నోసంక్షేమ పథకాలను సృష్టించి సంక్షేమ రాజ్య నిర్మాతగా నిలిచారు ఎన్ టి ఆర్. మొట్ట మొదటి సారి ఆదరణ లేని 65 ఏళ్ళు నిండిన పేద వృద్ధులకు నెలకు రూ 30 పింఛను పథకాన్ని ప్రవేశ పెట్టారు.ఆనాడు ఏటా 2.27 లక్షల మందికి సాయం అందించారు. అనాథ వితంతు మహిళలకు,రూ 50 రూపాయలు పింఛను పథకం అమలు చేసీ అప్పట్లో 55 వేల మందికి ప్రతినెలా ఇచ్చారు. 60 ఏళ్లు నిండిన 5.64 లక్షల వృద్ధ వ్యవసాయ కార్మికులకు నెలకు రూ30 పింఛను పథకం అమలు చేశారు ఎన్ టీఆర్. ఆకలి తో అలమటిస్తున్న పెద ప్రజలకు కిలో రూ 2లకే 25 కిలోల బియ్యం అందించి పేదల కడుపు నింపిన కరుణామయుడు ఎన్ టి ఆర్.ఆంధ్రప్రదేశ్ లో కోటి 43 లక్షమంది కుటుంబాలకు సబ్సిడీ బియ్యం ద్వారా లబ్ది చేకూరింది.ఏడాదికి 18 లక్షల టన్నులు బియ్యాన్ని పేదలకు పంపిణి చేసింది ప్రభుత్వం. నీడలేని నిరుపేదలకు లక్షలాది పక్కాఇళ్ళునిర్మించడం, కట్టుకోవడానికి బట్టలు లేని నిర్భాగ్యులకు సగం ధరకే జనతా వస్త్రాలు చీరలు ,ధోవతులు అందించిన మానవతా వాది ఎన్టీఆర్. ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఎదురైనా సబ్సిడీ బియ్యం పథకాన్నిమానవతా దృక్పదంతో అమలు పేదల కడుపు నింపిన కరుణామయుడు.

సంస్కరణలు చేపట్టి ప్రజల వద్దకు పాలన తెచ్చిన నాయకుడు.

రైతులకు రూ.50 కే హార్స్ పవర్ విద్యుత్, రైతుల రుణాలు రూ.11 వేల కోట్లు మాఫీ చేయించారు.దేవుడిచ్చిన భూమికి పన్నేమిటి రైతన్నా అంటూ భూమిశిస్తు రద్దు చేశారు. బడుగు, బలహీన వర్గాలకు రాజకీయ సాధికారత కల్పించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసిలకు, మహిళలకు రిజర్వేషన్లు- పాలనా సంస్కరణలు చేపట్టారు. మాండలిక వ్యవస్థ ద్వారా ప్రజల వద్దకే పాలన తెచ్చారు. సింగిల్ విండో సిస్టమ్ తెచ్చారు, సహకార రంగంసాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం (ఎస్సారెస్పీ ఆధునీకరణ, అనేక ఎత్తిపోతల పథకాలు..) డ్రింకింగ్ వాటర్ స్కీమ్‌లు. చంద్రబాబు హయాంలో.. డ్వాక్రా మహిళా సంఘాల ఏర్పాటు- ఎ 1982 లో వెనుకబడిన వర్గాల అండతోనే తెలుగు దేశం ఆవిర్భవించింది.ఆ వర్గాలకు ప్రాధాన్యత ఇవ్వడమే కాకుండా ప్రభుత్వ విధానాలలో బీసీలకు ప్రయోజనాలు కలించారు. సమాజంలో 50 శాతంగా వున్న వెనుక బడిన వర్గాలను ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, మహిళలను సామాజికంగా,ఆర్ధికంగా ఆదుకోవాలన్న సంకల్పంతో ఎన్టీఆర్ 1987 లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 27 శాతం రిజర్వేషన్లు, మహిళలకు 9 శాతం రిజర్వేషన్లు కల్పించారు. అంతేకాకుండా అప్పటివరకు 14శాతంగా వున్న ఎస్సీ రిజర్వేషన్లను 15 శాతానికి,4 శాతంగా వున్న ఎస్టీ రిజర్వేషన్లను 6 శాతానికి పెంచారు ఎన్టీఆర్. స్థానిక సంస్థల్లో వెనుకబడిన తరగతులకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఫలితంగా రాష్ట్ర వ్యాప్తంగా వెనుకబడిన కులాలు వారు రాజకీయాల్లో బలమైన నాయకులుగా ఎదిగారు.ఆనాడు రాజకీయాలు అంటే అగ్రాకుల ఏక చత్రాదిపత్యానికి ,బడుగు బలహీన వర్గాల అణచివేతకు నిదర్శనంగా వుండేది.సమాజంలో అనాదిగా వేళ్లూనుకు పోయిన సామాజిక రుగ్మతలను తొలగించడానికి ప్రయత్నించిన మహామనిషి ఎన్ టీఆర్ .రాష్ట్రంలో రాజకీయ,ఆర్థిక,సామాజిక విప్లవం మొదలైంది.రాజకీయాల్లో విలువలకు అంకురార్పణ జరిగింది.వెనుక బడిన ప్రాంతాల అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేసి ఫలితాలు సాధించిన పార్టీ తెలుగుదేశం.



**- గల్ఫ్ టీడీపీ కౌన్సిల్ అధ్యక్షుడు రావి రాధాకృష్ణ**

## దళిత ద్రోహి... జగన్మోహన్‌రెడ్డి

**- యలమంచిలిలో ప్రగడ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిరసన**



**యలమంచిలి (చైతన్యరథం):** యలమంచిలి నియోజవర్గం మునగపాక మండలంలో మునగపాక గ్రామంలో తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ ప్రగడ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో రాష్ట్రంలో దళితులపై జరుగుతున్న దాడులు, అరాచకాలను ఖండిస్తూ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల లేసి నల్ల రిబ్బన్‌లతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ... నాలుగున్నర ఏళ్లలో దళితులపై 6 వేలకు పైగా దాడులు జరిగాయని, 188 మంది దళితులను హత్య చేశారని, దళితులకు రాజ్యాంగ బద్ధంగా అమలు కావలసిన 27 సంక్షేమ పథకంలో రద్దుచేసి దళిత బిడ్డల కడుపు కొట్టిందని, దళిత బిడ్డల విద్య కోసం ప్రవేశపెట్టిన అంబేద్కర్ విదేశీ విద్యా పథకాన్ని నాలుగు సంవత్సరాలు అటకెక్కించి, ఆ పథకం పేరు జగన్మోహన్‌రెడ్డిగా నమోదు చేయించారని అన్నారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న 50వేల బ్యాక్లాగ్ పోస్టులను భర్తీ చేయలేదని, దళిత బిడ్డలుకు కార్పొరేట్ విద్యను దూరం చేశారని మండిపడ్డారు. ఎస్సీ ఎస్టీ చెల్లెమ్మల వివాహానికి వైఎస్ఆర్ పెళ్లి కానుక లక్ష ఇస్తానని మేనిఫెస్టో చెప్పి ఒక్కరికి కూడా ఇవ్వలేదని, కోడి కత్తి డ్రామాలో దళిత బిడ్డ శ్రీనివాసులు ఇప్పటివరకు బెయిల్ రాకుండా అడ్డుపడుతున్నారని అన్నారు. ప్రభుత్వ సలహాదారులు, రాజ్యసభ సభ్యుల నియామకంలో దళితులకు అన్యాయం జరిగిందని, ఎంతోమంది అధికారం కులం పేరుతో వేధిస్తున్నారని, దళిత బిడ్డలకు అండగా తెలుగుదేశం పార్టీ ఎన్నటికీ ఎప్పటికీ ఉంటుందన్నారు. దళితుల అభివృద్ధి టీడీపీనే సాధ్యమని వచ్చే ఎన్నికల్లో టీడీపీ గెలవడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ నాయకులు డొక్కా నాగభూషణం, మండల అధ్యక్షులు దొడ్డి శ్రీనివాసరావు, జిల్లా మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి బీమరశెట్టి శ్రీనివాసరావు, రాష్ట్ర తెలుగు రైతు కార్యనిర్వాహక కార్యదర్శి దాడి ముసలి నాయుడు, నియోజవర్గ తెలుగు యువత అధ్యక్షులు పెంటకోట విజయ్, క్లస్టర్ ఇంచార్జిలు రాజశేఖర్, సత్యనారాయణ, యూనిట్ ఇన్చార్జులు నర్సింగరావు, పరదేశి రావు, రాజు నాయుడు, వెంకటరమణ, వెంకు నాయుడు, మల్ల రాజేష్, మల్ల నరసింగరావు, ఆడారి జనార్థన్, సూరిశెట్టి శివాజీ, పెంటకోట శ్రీరామ్ మూర్తి, కోయ్యా రమణ, పోలమరశెట్టి సత్యనారాయణ,కోరుకొండ ప్రసాద్, బొద్దేడ ప్రసాద్, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.



## జగన్ పెత్తందారీ పాలనను అంతమొందించేందుకు బీసీలు నడుం బిగించాలి

**- నిమ్మక జయక్రిష్ణ ఆధ్వర్యంలో జయహో బీసీ**

**పాలకొండ (చైతన్యరథం):** బడుగు, బలహీనవర్గాలకు రాజకీయ అవకాశాలు కల్పించింది తెలుగుదేశం పార్టీనేనని, బీసీలు టీడీపీ వెంట ఉన్నారనే అక్కసుతో జగన్ దండయాత్ర చేస్తున్నారని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ నిమ్మక జయక్రిష్ణ ఆరోపించారు. శుక్రవారం టీ.డీ పరాపురం గ్రామంలో నిర్వహించిన జయహో బీసీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా నిమ్మక జయక్రిష్ణ మాట్లాడుతూ... జగన్ ప్రభుత్వం ఇచ్చిన బీసీ కార్పొరేషన్ చైర్మన్ పదవులు నాలుక గీసుకోవడానికి కూడా పనికిరావని ఎద్దేవా చేశారు. కార్పొరేషన్ల ద్వారా ఒక్కరికైనా రుణం ఇచ్చిన దాఖలాలు ఉన్నాయా అని నిలదీశారు. జగన్ పెత్తందారీ పాలనను అంతమొందించేందుకు బీసీలు నడుం బిగించాలని కోరారు. బీసీల కోసం టీడీపీ ప్రభుత్వం ఆదరణ పథకాన్ని అమలు చేస్తే...దానిని వైసీపీ ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. బీసీ కార్పొరేషన్‌ను పూర్తిగా నిర్వీర్యం చేశారన్నారు. బీసీలకు తమ హయాంలో కల్పించిన రిజర్వేషన్లలో పది శాతం మేర జగన్ తగ్గించారని మండిపడ్డారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమని, వైసీపీ పని అయిపోయిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్ మాలిక్ నాయుడు, రాష్ట్ర కార్యదర్శి కర్నేన అప్పలనాయుడు, నియోజకవర్గ కలమటి సాగర్, మాజీ జడ్పీటీసీ అనేపు రామక్రిష్ణ, అరుకు పార్లమెంటరీ బీసీ సెల్ కన్వీనర్ పొదిలాపు క్రిష్ణమూర్తి నాయుడు, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు అంపిలి కేశవరావు తదితరులు పాల్గొన్నారు.

## విచారణ పేరుతో వేధించడం సరికాదు : ఫిరోజ్

**- సిఐడి విచారణకు హాజరైన గుంటూరు తెలుగుయువత నేతలు**



**గుంటూరు (చైతన్యరథం):** విచారణ పేరుతో సిఐడి అధికారులు వేధించడం సరికాదని, డబ్బు కోసం బూతు సినిమాలు తీసుకునే డైరక్టర్ రామ్ గోపాల్ వర్మ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా చేసుకుని తమపై సిఐడి అధికారులు కేసులు నమోదు చేయడం దుర్మార్గమని గుంటూరు జిల్లా తెలుగుయువత ఉపాధ్యక్షులు షేక్ ఫిరోజ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యూహం అనే చెత్తసినిమాతో సమాజంలో అలజడి సృష్టించే ప్రయత్నం రామ్ గోపాల్ వర్మ చేస్తున్నాడని దాన్ని ఖండించిన కొలికపూడి శ్రీనివాసరావు, ఐ టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి బండి శివకేశవ తదితరులపై అక్రమ కేసులు నమోదు చేశారని అన్నారు. ఈ కేసుతో తమకు ఏటువంటి సంబంధం లేకపోయినా... ప్రభుత్వం తమపై కక్ష కట్టి కేసులు నమోదు చేయించిందని ఫిరోజ్ ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం రోజు తనను నమాజ్ ప్రార్థనలు చేసుకోకుండా విచారణ పేరుతో 10 గంటల పాటు సిఐడి కార్యాలయంలోనే కూర్చోబెట్టి అర్థం పర్థం లేని ప్రశ్నలతో విసిగించడం బాధాకరమన్నారు. ఈ నెల 30న మరోసారి విచారణకు హాజరు కావాలని సిఐడి అధికారులు తనను ఆదేశించాని, సిమ్ కార్డును సైతం అధికారులు స్వాదీనం చేసుకున్నారని తెలిపారు. జగన్ ప్రభుత్వంలో బలహీన వర్గాలకు ఎటువంటి స్వేచ్ఛ లేదని... ఒక వైపు నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీ అంటూ చెబుతూనే మరోవైపు బలహీన వర్గాలపై దాడులకు పాల్పడుతున్నారని ఫిరోజ్ మండిపడ్డారు. తాము ఎటువంటి తప్పు చేయలేదని కానీ ఇలా అక్రమ కేసులు పెట్టి విచారణ పేరుతో మానసికంగా హింసించడం దురదృష్టకరమన్నారు. ఈ కేసు విషయంలో తనకు అండగా నిలిచిన మాజీ పి.పి శ్రీరామ్ రాజీవ్ ఆనంద్, హైకోర్టు న్యాయవాది పొన్నం రవీంద్ర బాబు, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ కోవెలమూడి రవీంద్ర, గుంటూరు జిల్లా తెలుగుయువత నాయకులకు ఫిరోజ్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## 188 మంది దళితులను హత్యచేసి...

# అంబేద్కర్ విగ్రహం పెడితే సరిపోతుందా?

- విదేశీ విద్యకు అంబేద్కర్ పేరునే తొలగించిన చరిత్ర జగన్ ది
- పైకి మాత్రమే నా ఎస్సీ,ఎస్టీ.. లోన మాత్రం అణచివేతే
- ధర్మవరం టీడీపీ ఇన్‌ఛార్జ్ పరిటాల శ్రీరామ్ ఆగ్రహం



**ధర్మవరం (చైతన్యరథం):** ఐదేళ్ల జగన్ రెడ్డి పాలనలో దళితులు ఎన్ని కష్ట నష్టాలు పడ్డారో ఏ గ్రామానికి వెళ్లినా చెబుతారని ధర్మవరం నియోజకవర్గ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. విజయవాడలో సీఎం జగన్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ నేపథ్యంలో ధర్మవరం టీడీపీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ అసలు అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించే అర్హత వారికిలేదన్నారు. నాలుగున్నరేళ్లలో దళితులపై 6 వేలకు పైగా దాడులు జరిగాయన్నారు. 188 మంది దళితుల్ని హత్య చేసిన రక్తచరిత్ర జగన్ కు మాత్రమే ఉంటుందన్నారు. ఇప్పుడు ఏదో దళిత దీనజనోద్ధారకుడిలా నా ఎస్సీ, నా ఎస్టీ అంటూ ఊదరగొడుతున్నారని విమర్శించారు. దళితులకు రాజ్యాంగబద్ధంగా అమలు కావాల్సిన 27 సంక్షేమ పథకాలను రద్దు చేసి ఏ మొహం పెట్టుకుని విగ్రహ ఆవిష్కరణ చేస్తావని సునీత ప్రశ్నించారు. 4 లక్షల మంది దళిత సోదరులకు టిడిపి హయాంలో ఉపాధి కల్పించిన ఎస్సీ కార్పొరేషన్ ను నిర్వీర్యం చేశారన్నారు. దళిత బిడ్డలు విదేశాల్లో విద్యన భ్యసించేందుకు తీసుకొచ్చిన అంబేద్కర్ విదేశీ విద్యాపథకాన్ని నాలుగేళ్లపాటు అటకెక్కించి, అంబేద్కర్ పేరు తొలగించి.. జగన్‌రెడ్డి విదేశీ విద్యగా మార్చి అంబేద్కర్నే అవమానపరిచావన్నారు. దళిత బిడ్డలు సైతం కార్పొరేట్ విద్య అభ్యసించేందుకు చంద్రబాబు నాయుడు బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ తీసుకొస్తే.. జగన్‌రెడ్డి దాన్ని రద్దు చేశారన్నారు. 7748 మంది దళిత యువకులు ప్రయోజనం పొందిన ఇన్నోవా కార్ల పథకం రద్దు చేసిన దళిత ద్రోహిగా మారారన్నారు. ఎస్సీ, ఎస్టీ చెల్లెమ్మల వివాహానికి 'వైఎస్ఆర్ పెళ్లికానుక' రూ. లక్ష ఇస్తానని మ్యానిఫెస్టోలో చెప్పి ఒక్కరికీ ఇవ్వలేదన్నారు. మరోవైపు కోడికత్తి డ్రామాలో దళిత బిడ్డ శ్రీనివాస్, ఆయేషా మీరా కేసులో దళిత బిడ్డ సత్యంబాబును ఏళ్ల తరబడి జైలుపాలు చేశారన్నారు. కోడికత్తి శీను తాను జగన్‌కు క్రేజ్ రావడానికే దాడి చేశానని చెబితే.. నాకు జగన్ అంటే అభిమానం అని చెప్పినా అతని విషయంలో నేటికీ క్రూరంగా వ్యవహరిస్తున్నారన్నారు. కోడికత్తి కోసులో శ్రీను బెయిల్‌పై కూడా బయటకి రాకుండా చేస్తూ... తల్లిదండ్రులకు ఒక కుమారున్ని దూరం చేసి వారి కుటుంబాన్ని క్షోభ పెడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలా చెబుతూ పోతే.. ఐదేళ్ల పాలన లో దళితులపై ఎన్నో అరాచకాలు జరిగాయన్నారు. దళితులకు న్యాయం చేసినప్పుడే అంబేద్కర్ కు సరైన నివాళి అర్పించినట్టవుతుందని శ్రీరామ్ అన్నారు.

# వంద రోజుల ప్రణాళికపై బీటీఎఫ్‌కు దిశానిర్దేశం



**పెనుకొండ (చైతన్యరథం):** అనంతపురం పట్టణంలోని రామనగర్ నందు సత్యసాయి జిల్లా తెలుగుదేశం అధ్యక్షులు పెనుకొండ నియోజకవర్గం అభ్యర్థి బికే. పార్థ సారథిని కలిసిన బెంగళూర్ టీడీపీ ఫోరం నాయకులు, (బిటీఎఫ్) నాయకులు వారి చేసిన పనులు సోంపల్లి శ్రీకాంత్, పవన్ మోటుపల్లి, పాండు తలపనేని, కేవైసీ డేటా గురించీ, 100 రోజుల ప్రణాళిక గురించి వివరించారు. పార్థసారథి మాట్లాడుతూ బెంగళూర్ టీడీపీ ఫోరం చేస్తున్న కృషిని ప్రశంసించి మీరు చేస్తున్న కార్యక్రమాలను అన్ని చూస్తున్నామని, రాబోయే 100 రోజులూ కీలకమని, ఈ సమయంలో బిటీఎఫ్ సభ్యులు ప్రతీ ఒక్కరూ ఇలాగే కష్టపడి పనిచేసి తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకురావాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో రవి లింగంట్ల,బాలాజీ రాయల్,నవీన్ రెడ్డి, విశ్వంత్ చల్లా,రాజా, మధుసూదన్, బాలచంద్ర,శంకర్,హరి, నెట్టెం హేమంత్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

**దళిత బిడ్డ శ్రీను జీవితాన్ని నాశనం చేసేందుకే జగన్ కుట్ర : పార్థసారథి**

జగన్ రెడ్డి తన రాజకీయ ప్రయోజనం నెరవేర్చుకున్నాడు..ఇప్పుడు కోర్టుకు హాజరవ్వకుండా దళిత శ్రీనును శాశ్వతంగా జైలులోనే వుంచే కుట్ర చేస్తున్నాడు: సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పెనుకొండ నియోజకవర్గ అభ్యర్థి బి.కె. పార్థసారథి అన్నారు.

అనంతపురం పట్టణం రామనగర్ లోని అయన స్వగృహం నందు మాట్లాడుతూ.. కోడికత్తి దాడి కేసులో కోర్టుకు హాజరవ్వకుండా జగన్ రెడ్డి దళిత బిడ్డ శ్రీను జీవితాన్ని నాశనం చేస్తున్నడని, విశాఖవిమానాశ్రయంలో కోడికత్తితో శ్రీనివాస్ చిన్నగాటు పెడితే, ఏకంగా హత్యయత్నం చేసాడని.. చంద్రబాబే చేయించాడు అంటూ నానా యాగీ చేశారు.

జగన్ రెడ్డి తన స్వార్థరాజకీయ ప్రయోజనాల కోసం దళితుడిని వాడుకున్న తీరు అత్యంత దారుణం. ప్రతిపక్షంలో ఉండగా విచారణ జరగాలని గొంతు చించుకొని అరిచిన జగన్ రెడ్డి, అధికారంలోకి వచ్చి ఐదేళ్లు అవుతున్నా కేసును పట్టించుకోవడం లేదు. బాధితుడైన జగన్ రెడ్డి కోర్టుకు వచ్చి సాక్ష్యం చెప్పాలని కోర్టు చెబుతున్నా,, కోర్టుకు హాజరు అవ్వకుండా మినహాయింపు ఇవ్వాలని కోరడం కేసును నిరుగార్చేందుకు ప్రయత్నించడమేనని ఆయన అన్నారు. తన అవినీతి కేసుల్లో కోర్టుకు వెళ్లారు. కోడికత్తి కోసులో శ్రీను బెయిల్ పై కూడా బయటకి రాకుండా చేస్తూ, తల్లిదండ్రులకు కుమారుడిని దూరం చేసి వారి కుటుంబాన్ని క్షోభ పెడుతున్నాడని నాలుగేళ్ళ పాటు కేసును పట్టించుకోలేదన్నారు. నాలుగేళ్ళ తర్వాత కేసు విచారణ సరిగ్గా జరగలేదంటూ కోర్టులో పిటిషన్ వేసారు. సమగ్ర దర్యాప్తు అనంతరం విశాఖ విమానాశ్రయంలో చోటు చేసుకున్న ఘటనలో ఎలాంటి కుట్రకోణం లేదని ఎన్ఐఏ కోర్టు తేల్చిచెప్పినా జగన్ మూర్ఖత్వం వదల్లేదని ఆయన మండిపడ్డారు.

# విగ్రహాలు కాదు.. దళితులకు న్యాయం చేయండి

- ఐదేళ్ల పాటు దళితులపై దాడులు చేసి.. ఇప్పుడు కొత్త నాటకం
- కోడి కత్తి శీనుని శాశ్వతంగా జైలులోనే ఉంచాలని చూస్తున్నారు
- మాజీ మంత్రి పరిటాల సునీత ఆగ్రహం



**రాప్తాడు (చైతన్యరథం):** వైసీపీ ఐదేళ్ల పాలనలో గతంలో ఎప్పుడూ లేని విధంగా దళితులపై దాడులు, అత్యాచారాలు, హత్యలు జరిగాయని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. వాటిని కప్పిపుచ్చుకునేందుకు ఇప్పుడు అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నారని విమర్శించారు. అనంతపురంలోని తన క్యాంపు కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ దళితులకు గతంలో ఉన్న పథకాల కంటే ఏం ఎక్కువ ఇచ్చారో ఒక్కసారి సమాధానం చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. నాలుగున్నరేళ్లలో దళితులపై 6 వేలకు పైగా దాడులు జరిగాయన్నారు. 188 మంది దళితుల్ని హత్య చేసిన రక్తచరిత్ర జగన్ కు మాత్రమే ఉంటుందన్నారు. ఇప్పుడు ఏదో దళిత దీనజనోద్ధారకుడిలా నా ఎస్సీ, నా ఎస్టీ అంటూ ఊదరగొడుతున్నారని విమర్శించారు. దళితులకు రాజ్యాంగబద్ధంగా అమలు కావాల్సిన 27 సంక్షేమ పథకాలను రద్దు చేసి ఏ మొహం పెట్టుకుని విగ్రహ ఆవిష్కరణ చేస్తావని సునీత ప్రశ్నించారు. 4 లక్షల మంది దళిత సోదరులకు టిడిపి హయాంలో ఉపాధి కల్పించిన ఎస్సీ కార్పొరేషన్ ను నిర్వీర్యం చేశారన్నారు. దళిత బిడ్డలు విదేశాల్లో విద్యనభ్యసించేందుకు తీసుకొచ్చిన అంబేద్కర్ విదేశీ విద్యాపథకాన్ని నాలుగేళ్లపాటు అటకెక్కించి, అంబేద్కర్ పేరు తొలగించి.. జగన్ రెడ్డి విదేశీ విద్యగా మార్చి అంబేద్కర్నే అవమానపరిచావన్నారు. నూతన పారిశ్రామిక విధానం ద్వారా ఎస్సీలకు ఇచ్చే రుణాలపై తెలుగుదేశం పార్టీ మొదటి ఏడాది నుంచే సబ్సిడీ అమలు చేస్తే జగన్ రెడ్డి మొదటి రెండేళ్లు తొలగించి మూడవ ఏట నుంచి అమలయ్యేలా మార్చి వారి సాధికారతపై దెబ్బతీసిన విషయాన్ని గుర్తు చేశారు. ఏకంగా జగన్ రెడ్డి పార్టీలోనే నేతలే దళితుల చంపిన చరిత్ర కూడా ఉందన్నారు. మరోవైపు కోడికత్తి కేసులో దళిత బిడ్డ శ్రీనుకు బెయిల్ కూడా రాకుండా కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. బాధితుడిగా ఉన్న జగన్ రెడ్డి డిక్లరేషన్ ఇస్తే శ్రీనుకు బెయిల్ వస్తుందని కోర్టు చెప్పినా.. నిందితుడి కుటుంబ సభ్యులు వేడుకున్నా కనుకరించలేదన్నారు. అమాయకుడు, పేద దళిత కుటుంబానికి చెందిన శ్రీనును కోడి కత్తి డ్రామాకు వాడుకొని వదిలేసాడన్నారు. ఇలా దళితుల్ని అడుగడుగునా వేధిస్తూ..హింసిస్తూ నేడు అంబేద్కర్ విగ్రహాలు పెట్టి దళిత జాతిని మభ్య పెట్టలేవన్నారు.

## ఓటమి భయంతోనే బోగస్ ఓట్ల నమోదు



- టీడీపీ - జనసేన కార్యకర్తలతో పులివర్తి నాని ఆందోళన
-చర్యలు తీసుకోవాలని డిమాండ్
- డిఆర్‌ఓకి వినతిపత్రం అందజేత...

**చంద్రగిరి (చైతన్యరథం):** నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో భారీగా బోగస్ ఓట్లను తొలగించకుండా వైసీపీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ప్రయత్నిస్తున్నారని, దొంగ ఓట్ల నమోదుపై అధికారులు చర్యలు తీసుకోవాలని నియోజకవర్గ టీడీపీ నేత పులివర్తి నాని డిమాండ్ చేశారు. శుక్రవారం టీడీపీ - జనసేన కార్యకర్తలతో కలిసి ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం డిఆర్‌ఓకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పులివర్తి నాని మాట్లాడుతూ... ఏపీలో ఎక్కడా లేని విధంగా చంద్రగిరి నియోజవకర్గంలో భారీగా దొంగ ఓట్లు నమోదయ్యాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.

గత ఏడు నెలలుగా తాము ఆందోళన చేపడుతున్నా అధికారులు కనీసం పట్టించుకున్న పాపాన పోవడం లేదని అన్నారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సూచనలతో భారీగా బోగస్ ఓట్లు నమోదు అవుతున్నాయన్నారు. అధికారులు ప్రజాస్వామ్యానికి విలువ ఇవ్వాలని కోరారు. ఆధారాలు సమర్పించి చర్యలు తీసుకోండి మహాప్రభో అంటున్న స్పందన కరువైందని, ఓటమి భయంతోనే ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి దొంగ ఓట్లు సృష్టించారని పులివర్తి నాని పేర్కొన్నారు. చంద్రగిరి నియోజకవర్గంలో భారీగా టీడీపీ సానుభూతి పరుల ఓట్లను తొలగించడమే కాకుండా దొంగ ఓట్లను చేర్చారని నాని వెల్లడించారు. స్వయంగా ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తన కార్యాలయంలో దొంగ ఓటర్లను నమోదు చేయిస్తున్నారని వెంటనే అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని పులివర్తి నాని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాయదుర్గం

## ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో నిరసన

- ఐదేళ్లుగా దళితులపై ఆరు వేలకుపైగా దాడులు



**రాయదుర్గం (చైతన్యరథం):** నాలుగున్నరేళ్ల వైసీపీ పాలనలో దళితులపై ఆరు వేలకుపైగా దాడులు జరిగాయని జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు మల్లి ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వంలో దళితులపై జరుగుతున్న దమనకాండకు నిరసనగా... అయిదేళ్ల నుండి జైల్లో మగ్గిపోతున్న కోడి కత్తి శీనుకి మద్దతుగా రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర శుక్రవారం మధ్యాహ్నం నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో దళితులపై అడుగడుగునా దాడులు జరుగుతున్నాయన్నారు. వైసీపీ పాలనలో దళితులకు రక్షణ లేకుండా పోయిందన్నారు. దళితులకు రాజ్యాంగబద్ధంగా అమలు కావలసిన 27 సంక్షేమ పథకాలను రద్దు చేసి ఏ మొహం పెట్టుకుని అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తాడని జగన్‌ను నిలదీశారు. దాదాపుగా నాలుగు లక్షల మంది దళిత సోదరులకు టీడిపి హయాంలో ఉపాధి కల్పించిన ఎస్సీ కార్పొరేషన్‌ను నిర్వీర్యం చేయడంపై ఎస్సీసెల్ మల్లి మండిపడ్డారు. రాబోయే సాధారణ ఎన్నికలో దళితులు అందరూ ఐకమత్యంతో జగన్మోహన్‌రెడ్డిని చిత్తుగా ఓడిస్తామని ఈ సందర్భంగా మల్లి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పసుపులేటి నాగరాజు, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి హెచ్.ఆనంద్, జిల్లా అధికార ప్రతినిధి పోరాళ్ల పురుషోత్తం, ప్రధాన కార్యదర్శి ఈనాయత్, నాగరాజు, ఆటో మల్లేష్, పై తోట సిద్ధన్న, బేకరి తిప్పేస్వామి, జమేల్ ఖాన్, యాలవుల వేంకటేశులు, ఎటూరి కుమార్,ధనర్జున, కరెన్నా,నాయకుల తిప్పేస్వామి,ప్రహ్లాద, ఆర్.బి వంక కృష్ణ, దాసరి సత్తి, తమ్మాన్న తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుచేస్తే

# దళితులపై ప్రేమ ఉన్నట్టా..?

**- నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ ఆకేపోగు ప్రభాకర్**



**కొడుమూరు (చైతన్యరథం):** ఆంధ్రప్రదేశ్‌లో రాజ్యాంగానికి తూట్లు పొడిచి , రాజారెడ్డి రాజ్యాంగం అమలు చేస్తూ దళితులపై,దాడులు,హత్యలు చేయిస్తూ 125 అడుగుల ఎత్తు అంబేద్కర్ విగ్రహం పెడితే దళితులు బాగు పడినట్టు వారిపై నీకు ప్రేమ ఉన్నట్టా అని నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి ఆకేపోగు ప్రభాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మీడియా సమావేశంలో అయన మాట్లాడుతూ.. ఎన్నడూ లేని విధంగా బడుగు బలహీన వర్గాల భద్రత గాలిలో దీపం అయింది ఎస్సీ, ఎస్టీ హక్కులు హరించి వేస్తూ వారిపైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టి పెత్తందరుడు జగన్ రెడ్డి విగ్రహం పెడితే భావితరాలకు విగ్రహాలు స్పూర్తిని నింపుతాయ అణగారిన వర్గాల బానిస సంకెళ్లు విముక్తి కి పోరాడిన మహానుభావుడి నీ రాజకీయాలకు వాడుకోవడం సిగ్గుగా లేదు గత ప్రభుత్వంలో అందరికీ ఆమోద యోగ్యమైన 13 జిల్లాలకు కేంద్ర బిందువు అమరావతి రాజధానిలో 20 ఎకరాల్లో 400 కోట్ల వ్యయంతో చేపట్టిన పనులు నీ అర్ధాంతరంగా ఆపేసి వేరే చోటున పెట్టల్సిన అవసరం ఏముంది 100 మందిని కాటు వేసిన నాగుపాము శివలింగం వెనక దాగినట్లు 300 మందికి పైగా దళితుల పై దాడులు చేసి 125 అడుగుల విగ్రహం వెనుక దాకున్నట్లు ఉంది అని ఒక వైపు దళితుల పై దాడులు చేస్తూ పేదలకు పెత్తందారులు యుద్ధం అని రెచ్చగొడుతున్నారు. దళితులపై దాడులు ఆంధ్రాలోనే ఎక్కువ అని జాతీయ నేర గునాంక సంస్థ వెల్లడించింది అని తెలిపారు అలాగే ఎస్సీ, ఎస్టీ నిధులు సంవత్సరానికి 18 వేల కోట్లు ప్రకారం 4 ఏళ్లకు 72 వేల కోట్లు అయితే కేవలం 400 కోట్లు విగ్రహానికి ఖర్చు చేసి మిగిలిన 71,600 కోట్లు ఏమిచేసరు అని ,అధికార పార్టీ ఎమ్మెల్సీ అనంత బాబు దళిత బిడ్డను చంపి డోర్ డెలివరీ చెయ్యడం, మస్కు అడిగిన పాపానికి దళిత డాక్టర్ సుధాకర్ నీ పిచ్చోన్ని చేసి ఆత్మహత్యకు పాల్పడేలా చెయ్యడం, సిరోమండనాలు చెయ్యడం జరిగింది అని ,అలాగే అంబేద్కర్ విదేశీ విద్య పేరు మార్చి జగనన్న విదేశీ విద్య అని పేరు పెట్టుకున్న నీకు అంబేద్కర్ విగ్రహం తాకే అర్హత కూడా లేదని అని రాజ్యాంగ స్ఫూర్తి తో ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గాల్లో నాలుగు కుటుంబాలకు చెందిన వ్యక్తులకు అప్పగించి పెత్తనం చెలాయించెల చేస్తున్నాడు అని ఉత్తరాంధ్ర విజయ్ సాయి రెడ్డి, , వైవి సుబ్బారెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, సజ్జల, బాలినేని కుటుంబాల చేతిలో పెట్టాడు అని ఇలాంటి నీచున్ని సమ్మి మోసపోవద్దు అని విగ్రహాల ముసుగులో దళితుల పై ప్రేమ ఉందని కపట నాటకానికి తెర లేపాడు అని అప్రమత్తంగా ఉండి దళితులు మోసాన్ని గ్రహించి జగన్ రెడ్డి నీ బంగాళాఖాతంలో కలపాలని పిలుపునిచ్చాడు.

## అంబేద్కర్ పాదాలను తాకడానికి కూడా జగన్ అనర్హుడు

**- నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ ఉమామహేశ్వరనాయుడు**

**కళ్యాణదుర్గం (చైతన్యరథం):** రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్ పాదాలని తాకడానికి కూడా సైకో జగన్‌రెడ్డికి ఏమాత్రం అర్హత లేదని కళ్యాణదుర్గం నియోజకవర్గ టీడిపి ఇన్‌ఛార్జ్ మాదినేని ఉమామహేశ్వర నాయుడు అన్నారు. 19న అనంతపురం జిల్లా, కళ్యాణదుర్గం ఎన్టీఆర్ భవన్ నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు దళితులు,తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి ర్యాలీగ వెళ్లి అక్కడ నిరసన తెలియజేసి అనంతరం అంబేద్కర్ విగ్రహానికి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో దళితుల పాలిట శాపం బనటువంటి జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం వారి పైన అక్రమ కేసులు పెట్టి వాళ్ళ కుటుంబాలను ఆర్థికంగా నిర్వీర్యం చేసి అనేక సంక్షేమ పథకాలను రద్దు చేసింటువంటి ఈ జగన్ మోహన్ రెడ్డి అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించదానికి కాదు కదా ఆయన కాళ్లు తాకడానికి కూడా అనర్హుడని కళ్యాణదుర్గం తెలుగుదేశం పార్టీ తరుపున ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో దళితులకి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వారి అభ్యున్నతికి కృషిన ఘనత చంద్రబాబు నాయుడుకి దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు, టీడీపి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## దళిత బిడ్డలపై జగన్‌రెడ్డి నరమేధం: దొమ్మాలపాటి

**- అంబేద్కర్ విగ్రహాన్ని అవిష్కరించే అర్హత నీకు ఎక్కడ ఉంది జగన్ ?**

**- నియోజకవర్గంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన**



**మదనపల్లి (చైతన్యరథం):** వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి రాష్ట్రంలో ప్రతి రోజూ దళితులపై దాడులకు పాల్పడపడుతున్నారు. పెత్తందారీ పాలెగాడి మనస్తత్వం తో, దళిత బిడ్డలపై నరమేధం చేస్తూ, దళితుల రక్తంతో తడిచిన ఆ చేతులతో, అంబేద్కర్ విగ్రహాన్ని అవిష్కరించే అర్హత నీకు ఎక్కడ ఉంది జగన్ ? అంటూ ఎదనపల్లి మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ ఇంచార్జి దొమ్మలపాటి రమేష్ ప్రశ్నించారు. మదనపల్లి నియోజకవర్గం మదనపల్లె పట్టణం నందు తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు నియోజకవర్గ ఇంచార్జి దొమ్మలపాటి రమేష్ అధ్యక్షతన అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ రాష్ట్రంలో జరుగుతున్న అప్రజాస్వామ్య చర్యలకు, దళితులపై జరుగుతున్న దాడులపై అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. అనంతరం నియోజకవర్గ కార్యాలయంలో పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మదనపల్లి నియోజకవర్గ ఐటీడీపీ ఛాంపియన్ కాశీ శ్రీరామ్, జిల్లా ఉప ఛాంపియన్ వెంకటేష్, రాష్ట్ర నాయీ బ్రాహ్మణ సంఘం ప్రభాకర్, తెలుగుయువత ఉపాధ్యక్షుడు మల్లెం ప్రకాష్, ప్రధాన కార్యదర్శి బావాజాన్, పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు సాకే కృష్ణమూర్తి, జిల్లా బీసీ సెల్ కార్యదర్శి రామాంజనేయులు, కొల్లబైలు యునిట్ ఇంచార్జి పసుపులేటి శ్రీనివాసులు, మండల బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి రెడ్డి శేఖర్, మండల తెలుగు యువత రెడ్డి కుమార్, పట్టణ ఐటీడిపి అధ్యక్షులు గురుమూర్తి, నాయకులు తమ్మిశెట్టి రామకృష్ణ, సికిందర్, మేస్త్రీ సీన తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీల ద్రోహి జగన్‌రెడ్డి!

**- రాజ్యాంగాన్ని అమలు చేయలేని నువ్వు అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించడమా ?**

**- రాష్ట్రంలో మరోసారి దళితులను మోసగించేందుకే ఈ ప్రయత్నం**

**- నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ ఆర్ రమేష్‌కుమార్ రెడ్డి**



**రాయచోటి (చైతన్యరథం):** ఎస్సీల ద్రోహి జగన్మోహన్ రెడ్డి అని, రాష్ట్రంలో రాజ్యాంగాన్ని అమలు చేయలేని నువ్వు అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించడమా? ఇది ముమ్మాటికి మరోసారి దళితులను మోసం చేయడానికే అని రాయచోటి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఆ రమేష్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం రోజు స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రమేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ అసలు రాష్ట్రంలో దళితులను మోసం చేసినటువంటి ఏకైక వ్యక్తి ఈ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని అంబేద్కర్ విగ్రహాన్ని ప్రారంభించే అర్హత ఏమాత్రం జగన్మోహన్ రెడ్డికి లేదని ఇది కేవలము మరొకసారి రాష్ట్రంలో ఉన్నటువంటి దళితులను మోసగించేందుకే ఈ ప్రయత్నం చేశారని ఆయన అన్నారు అసలు ఈ వైకాపా అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నాలుగున్నరేళ్లలో దళితులపై 6 వేలకు పైగా దాడులు జరిగాయని ఇలా దాడులు జరుగుతుంటే ఈ వైసీపీ ప్రభుత్వం చూస్తూ ఉండిపోయిందని అన్నారు అసలు దళితులకు ఏం చేశావో ఒకసారి పునరాలోచన చేసుకోవాలని జగన్ రెడ్డికి సూచించారు .గతంలో తెలుగుదేశం పార్టీ అమలు చేసినటువంటి 27 సంక్షేమ పథకాలను ఈ వైసీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే దళితులకు రాజ్యాంగబద్ధంగా అమలు కావలసిన ఆ 27 సంక్షేమ పథకాలను రద్దుచేసి ఏ మొహం పెట్టుకొని విగ్రహావిష్కరణ చేస్తున్నావని తీవ్రంగా మండిపడ్డారు వివిధ ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న 50వేల బ్యాక్లాక్ పోస్టులను భర్తీ చేయలేని నువ్వు దళితుల గురించి మాట్లాడుతున్నావ్ అని దళితులను ఉద్ధరించే వాడి మాదిరి మాట్లాడుతున్నావు ఇది నీకు సమంజసమేనా అని జగన్ మోహన్ రెడ్డిని ప్రశ్నించారు రాష్ట్రంలో నీ సొంత నియోజకవర్గం పులివెందుల మొదలుకొని అన్ని నియోజకవర్గాల్లో దళితులపై దాడి జరుగుతూ ఉంటే ఏమి చేయలేని నువ్వు అంబేద్కర్ గారి విగ్రహాన్ని ఆవిష్కరించడానికి అర్హుడవు కాదన్నారు కోడి కత్తి డ్రామాను అడ్డం పెట్టుకొని అధికారంలోకి వచ్చిన నువ్వు ఈరోజు నీ కోడి కత్తి డ్రామా వల్ల ఒక అమాయకుడు జైల్లో మగ్గిపోతున్నాడని ఆయన అన్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే ఈ వైసీపీ ప్రభుత్వంలో వేల మంది దళితులపైన దాడి జరిగిందని అసలు వారి గురించి పట్టించుకునే దాఖలాలే లేవని ఆయన మండిపడ్డారు ఏది ఏమైనా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయితే తప్ప దళితులకు న్యాయం జరగదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాయచోటి పట్టణ అధ్యక్షులు బోసనల ఖాదర్ వలీ సంబేపల్లి మాజీ జెడ్పిటిసి మల్లు నరసారెడ్డి, పేమ్మాదపల్లి సర్పంచ్ వాసు, క్లస్టర్ ఇంచార్జ్ వెంకటరమణారెడ్డి పాల్గొన్నారు.

## అధికారులారా... జర జాగ్రత్త!

**- నాయకుల మాటలు విని బలిపశువులు కావొద్దు**

**- టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి హెచ్చరిక**



**పీలేరు (చైతన్యరథం):** అధికారులారా జర జాగ్రత్త.. నాయకుల మాటలు విని బలిపశువులు కావొద్దు... టీడీపీ అధికారంలోకి వస్తే తప్పు చేసిన ఏ ఒక్క అధికారిని కూడా వదిలిపెట్టే ప్రసక్తి లేదని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డి వ్యాఖ్యానించారు. తిరుపతి పార్లమెంట్ ఉప ఎన్నికల్లో అధికార పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు ఆనాడు ఉమ్మడి చిత్తూరు జిల్లా వ్యాప్తంగా తీర్థయాత్రల పేరుతో ప్రజలు, మహిళల్ని తిరుపతికి తరలించి దొంగ ఓట్లు వేయించి డాక్టర్ గురుమూర్తిని తిరుపతి ఎంపీగా గెలిపించారని అన్నారు. శుక్రవారం పీలేరు పట్టణంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఐఏఎస్ అధికారులు సైతం అధికార పార్టీ నాయకుల మాటలకు తలొగ్గి తప్పులు చేస్తున్నారని, అలాంటి వారు భవిష్యత్తులో ఎప్పుడైనా సస్పెన్షన్ కు గురికాక తప్పదన్నారు. ఎలక్షన్ కమీషన్ అధికారులపై నమ్మకంతో ఎన్నికల విధులు అప్పగిస్తే లాగిన్ లోకి చొరబడి మార్పులు, చేర్పులు చేసి దొంగ ఐడిలు, దొంగ ఓట్లు చేర్చిన ఓ అధికారిని ఉద్యోగం నుండి సస్పెన్షన్ చేయడం జరిగిందని, ఇది అతని అవమానం కాదా? అని ప్రశ్నించారు. అధికార పార్టీ మంత్రులు, ఎంపీలు,ఎమ్మెల్యేలు మాట విని తమ పరిధికి మించి తప్పుచేశారని ఆరోపించారు. తప్పు చేసిన ఏ స్థాయి అధికారైనా రేపు అవమానం కాక తప్పదని హెచ్చరించారు. కాబట్టి నష్టపోయేది అధికారులే తప్పు చేసిన నాయకులు తప్పించుకొంటారు. కానీ బాధ్యత గల అధికారులు ఎవరూ తప్పించు కోలేరని అన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే తప్పు చేసిన వారిని వదిలిపెట్టే పరిస్థితి ఉండదని నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి వ్యాఖ్యానించారు.



## వైసీపీ నుండి టీడీపీలోకి చేరికలు

**పత్తికొండ (చైతన్యరథం) :** తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు నియోజకవర్గ ఇన్చార్జి కే.యి.శ్యామ్ కుమార్ అధ్వర్యంలో రాంపల్లి గ్రామానికి చెందిన మద్దికేర సూరన్న, టూరు ఆవుల పెద్దయ్య, కురువ రంగన్న, కురువ మల్లికార్జున, మద్దికేర ఓబులేసు, మారికి కోదండ బావిగడ్డ పెద్ద ఓబులేసు, ఏకాశి ప్రసాద్, ముట్టి వెంకట్ రాముడు, మద్దికేర పరుశురాముడు, కిష్టయ్య, బుగ్గల బ్రహ్మయ్య, మహేష్ మద్దికేర సుఖాలు, మారికి పెద్దయ్య, చిట్యాల రంగన్న, చందోలి గ్రామానికి చెందిన సలీం తదితరులు వారి 20 కుటుంబాలు తెలుగుదేశం పార్టీకి ఆకర్షితులై పార్టీలోకి చేరడం జరిగింది. వారిని శ్యామ్ కుమార్ పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

## సామాజిక న్యాయం గొంతుకోసిన జగన్మోహన్ రెడ్డి

- టీడీపీ నేత మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు



మైలవరం (చైతన్యరథం): సీఎం జగన రెడ్డి బీసీల ద్రోహి అని మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమామహేశ్వర రావు పేర్కొన్నారు. ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం రెడ్డిగూడెం మండల కేంద్రంలో జయహో బిసి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, బీసీలను రాజకీయంగా పైకి తెచ్చిన ఘనత ఎన్టీఆర్, చంద్రబాబుదేనని తెలిపారు. బీసీ కులాలకు జగనరెడ్డి వెన్నుపోటు పొడిచారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 25 ఏళ్లుగా 34శాతం బీసీలకున్న రిజర్వేషన్లను జగన అధికారంలోకి వచ్చాక 10శాతం కోత విధించారని తెలిపారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక బీసీ నాయకులపై దాడులు సైతం జరిగాయన్నారు. అన్నికులాలు, వర్గాలకు సమ న్యాయం చేసిన ఘనత టీడీపీకి దక్కుతుందన్నారు. కక్షపూరిత రాజకీయాలతో బీసీలకు తీరని అన్యాయం జరుగుతోందన్నారు. పార్టీ అధికారంలో కొచ్చిన వెంటనే బీసీలకు రక్షణచట్టం అమలులోకి తీసుకురానున్నట్లు తెలిపారు. ఆదివారం కొండపల్లి మున్సిపాలిటీలో జయహో బీసీ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ పార్లమెంట్ జయహో బిసి పరిశీలకులు వీరంకి వెంకట గురుమూర్తి, ద్రేవేపి ఈశ్వర్, చెన్నుబోయిన చిట్టిబాబు, నియోజకవర్గ, మండల, గ్రామ బిసి అనుబంధ విభాగ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## దళితుల్ని ఎల్లకాలం మోసగించలేరు

- ప్రజలు తిరగబడే రోజు దగ్గరలోనే ఉంది
- విజయవాడ పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నేత ఎమ్.ఎస్ బేగ్



విజయవాడ (చైతన్యరథం): దళితుల్ని ఎల్లకాలం మోసగించలేవు జన్మోహన్ రెడ్డి... ప్రజలు తిరగబడే రోజు దగ్గరలోనే ఉందని విజయవాడ పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నేత ఎమ్.ఎస్.బేగ్ వ్యాఖ్యానించారు. గడిచిన ఐదేళ్లుగా రాష్ట్రంలోని దళితుల్ని ఊచకోత కోస్తూ మరోవైపు అంబేద్కర్ విగ్రహాల పేరుతో రాజకీయం చేయడం దుర్మార్గమని మండిపడ్డారు. శుక్రవారం విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలోని 49వ డివిజన్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎమ్.ఎస్.బేగ్ అధ్వర్యంలో టీడీపీ నేతలు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్.ఎస్.బేగ్ మాట్లాడుతూ... కోడికత్తి కేసులో దళిత యువకుడైన శ్రీనుని అక్రమంగా ఇరికించడమే... ఈ కేసులో తాను కోర్టుకు హాజరుకాకుండా కోడికత్తి శ్రీనుని శాశ్వతంగా జైల్లోనే ఉంచే కుట్రకు జగన్ తెరతీశాడని అన్నారు. తన రాజకీయ లబ్ధి కోసం అంబేద్కర్ ను అడ్డుపెట్టుకున్న జగన్... 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాలు పెట్టినంత మాత్రాన దళితులు జగన్ ను నమ్మే పరిస్థితి లేదన్నారు. అంబేద్కర్ విదేశీ విద్యకు అంబేద్కర్ పేరు తొలగించి తన పేరు పెట్టుకున్న జగన్ కు అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించే అర్హత లేదన్నారు. అంబేద్కర్ విగ్రహాన్ని చూపించి దళిత ఓట్లు పొందాలనుకునే జగన్ ఆలోచనకు తెరపడిందని, ఇకపై దళితులు వైసీపీని నమ్మే పరిస్థితి లేదన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎవరు కావాలో తేల్చుకోవాల్సింది ప్రజలే

## మాజీ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



- రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ
- మన్యువారిపాలెం గోవిందపురం గ్రామాల్లో పలువురు టీడీపీలో చేరిక
- గెలిచిన వెంటనే మల్లవరం ఎత్తిపోతల పథకం పూర్తి

జగ్గంపేట (చైతన్యరథం) : ప్రజల కోసం పనిచేసే నాయకుడు కావాలా, పదవుల కోసం పాకులాడే నాయకుడు కావాలో ప్రజలు తెలుసుకోవాలని మాజీ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. జగ్గంపేట మండలం మన్యం వారి పాలెం, గోవిందపురం గ్రామాల నుంచి వివిధ కులాలకు చెందిన కొండ్రపు ప్రసాద్, నెమ్మది నరసింహమూర్తి, మొగిలి రమణ, గోవిందపురం గ్రామం నుంచి వార్డు సభ్యురాలు చంద్రమళ్ళ నాగమణి, కూడెల్లి దేవ, సిద్ధబాత్తుల నాగన్న, కోడి లావరాజు పలువురు వైసిపి కార్యకర్తలు ఆ పార్టీకి రాజీనామా చేసి రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి పార్టీ కండువాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో విచ్ఛిన్నం చేసిన వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి పంపించడానికి ప్రజలందరూ ఎదురుచూస్తున్నారని అన్నారు. అసమర్థ ప్రజా ప్రతినిధి వల్ల ఇక్కడ రైతులకు అపార నష్టం కలిగిందని సకాలంలో తాళ్లూరు లిఫ్ట్ పనిచేసే ఉంటే రైతులకు ఇంత నష్టం కలిగేది కాదని అన్నారు. గత సంవత్సర కాలంగా ఆత్మీయ సమావేశాలతో గ్రామాలు తిరుగుతున్న నాయకుడు ఇప్పుడు సీటు తెచ్చుకున్న ఆయనకు ఈ రైతుల గోడు కనపడలేద అని అన్నారు. ముఖ్యమంత్రితో చెప్పి ఒక 60 లక్షల రూపాయలు కేటాయించి ఉంటే పుష్కర లిఫ్ట్ తిరిగి రైతులకు నీళ్లు అందెవని అన్నారు.

గోవిందపురంలో మాట్లాడుతూ నేను గెలిచిన వెంటనే మల్లవరం ఎత్తిపోతల పథకాన్ని పూర్తిచేసి ఈ మూడు గ్రామాలకు ప్రతి ఎకరాకు నీరందిస్తానని నెహ్రూ అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, కొత్త కొండబాబు, పైడిపాల సూరిబాబు, రేఖ బుల్లి రాజు, సర్వసిద్ధి లక్ష్మణరావు, వెలిశెట్టి శ్రీను, కుంచే తాతాజీ, బద్ది సురేష్ తోట వెంకటేశ్వరరావు, కొసిరెడ్డి శ్రీను, సుంకవిల్లి రాజు, నకిరేడ్డి సూర్యవతి, పోట్రూ కృష్ణ, పోట్రు రాముడు, బొద్దు బుజ్జి, మీసాల సత్తిబాబు, మరోతి సూర్యచంద్ర, ఉప్పులపాటి బుల్ల బ్బులు, గోవిందపురం సర్పంచ్ కమ్మెల వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ కొల్లు బాబురావు, ఎస్టి సెల్ జిల్లా అధ్యక్షులు గద్ది అన్నవరం, కమ్మెల దుర్గాప్రసాద్, గోట్ల ముక్కల నాని, మాజీ ఉపసర్పంచ్ కొల్లు రామకృష్ణ, హనుమంతు పద్మనాభం, మన్నేపల్లి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# మంగళగిరి ప్రీమియర్ లీగ్ -2 పోటీల్లో జోష్

- సత్తాచాటుతున్న క్రీడాకారులు

మంగళగిరి (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని నియోజకవర్గ తెలుగు యువత ఆధ్వార్యాన నారా లోకేష్ క్రీడా ప్రాంగణం(భోగి ఎస్టేట్స్)లో జరుగుతున్న మంగళగిరి ప్రీమియర్ లీగ్ -2 పోటీలు క్రీడాకారుల్లో సరికొత్త ఉత్సాహాన్ని నింపుతోంది. నియోజకవర్గ స్థాయిలో జరుగుతున్న ఈ పోటీల్లో క్రీడాకారులు తమ సత్తా చాటుతున్నారు. రెండో దశ పోటీలు శుక్రవారం నుంచి ఆరంభంకావడంతో ప్రీమియర్ లీగ్-2 పోటీలు ఆశక్తికరంగా మారింది. 11వ రోజు ఎస్.సి యూత్ (దుగ్గిరాల) వర్సెస్ ఫ్రెండ్స్ లెవెన్(దుగ్గిరాల) మధ్య జరిగిన మ్యాచ్ లో ఫ్రెండ్స్ లెవన్ జట్టు విజయం సాధించింది. బెంజి వర్సెస్ డా. బాబా సాహెబ్ అంబేద్కర్ జూనియర్స్ మధ్య జరిగిన మ్యాచ్ లో డా. బాబా సాహెబ్ అంబేద్కర్ జట్టు గెలుపొందింది. ఎలెవెన్ బుల్లెట్స్ వర్సెస్ వడ్డేశ్వరం లెవెన్ వారియర్స్ మధ్య జరిగిన మ్యాచ్ లో వడ్డేశ్వరం లెవన్ వారియర్స్ జట్టు, తాడేపల్లి థండర్స్ వర్సెస్ లెజెండ్స్ లెవెన్ మధ్య జరిగిన మ్యాచ్ లో తాడేపల్లి థండర్స్ జట్టు, ఏ.ఆర్.కె బుల్స్ వర్సెస్ ఉండవల్లి రైడర్స్ మధ్య జరిగిన మ్యాచ్ లో ఉండవల్లి రైడర్స్ జట్టు, యం.ఎస్.కె సీసీ డోలాస్ నగర్ వర్సెస్ కె.ఎల్ రావ్ కాలనీ కింగ్స్ మధ్య జరిగిన మ్యాచ్ లో యం.ఎస్.కె సీసీ డోలాస్ నగర్ జట్లు గెలుపొందాయి.



ప్రతీ మ్యాచ్‌లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచిన క్రీడాకారుడికి తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జవ్వాది కిరణ్ చంద్ సహకారంతో రూ.రెండు వేల నగదు బహుమతి, ట్రోఫీ, క్రీడాకారులందరికీ ప్రశంసా పత్రాలను అందజేశారు. విజేతలకు ప్రథమ బహుమతి రూ. 2 లక్షలను నియోజకవర్గ తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి మంచికలపూడి వైష్ణవి మరియు మాలపాటి పుల్లయ్య చౌదరి, ద్వితీయ బహుమతి రూ. లక్షను సీనియర్ నాయకులు ఇట్టా పెంచలయ్య, తృతీయ బహుమతి రూ. 50 వేలను యర్రబాలెం టీడీపీ గ్రామ కమిటీ ఆర్థిక సహకారంతో అందించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.

# రాష్ట్రంలో బీసీలు బలపడకూడదన్నదే జగన్ రెడ్డి దురాలోచన

- జయహో బీసీ బహిరంగ సభలో నేతల మండిపాటు

చిలకలూరిపేట (చైతన్యరథం): బడుగుబలహీన వర్గాలు బలపడకూడదు, బాగుపడకూడదన్నదే ముఖ్యమంత్రి జగన్ రెడ్డి దురాలోచన అని ధ్వజమెత్తారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు. రాష్ట్రంలో ఐదేళ్ల వైకాపా పాలనలో జగన్ ప్రతి అడుగు అందుకు సాక్ష్యమన్నారు. నా బీసీలు అంటూ వారికి తీరని అన్యాయం చేసి, అన్ని రంగాల్లో వెనక్కు నెట్టేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధికి అవకాశం ఇవ్వక పోగా రాష్ట్రంలో బీసీలను మానసికంగా దెబ్బ తీసేందుకు వారిపై 26 వేలకుపైగా అక్రమ కేసులు మోపారని గుర్తు చేశారు. పల్నాడు జిల్లాకు చెందిన తోట చంద్రయ్య సహా 300 మంది బీసీల్ని వైకాపా ప్రభుత్వం అంతం చేయించిందని ధ్వజమెత్తారు. స్థానికంగా నాదెండ్ల మండలం సాతులూరులో శుక్రవారం జయహో బీసీ కార్యక్రమం నిర్వహించారు. నరసరావుపేట తెదేపా ఇన్‌ఛార్జి చదలవాడ అరవింద్‌బాబుతో కలిసి ఆ కార్యక్రమంలో పాల్గొన్నారు ప్రత్తిపాటి పుల్లారావు. అంతకు ముందుగా గ్రామంలో ప్రత్తిపాటి పర్యటించారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ నిజంగా జగన్‌కు బీసీలపై ప్రేమ ఉంటే



గడిచిన ఐదేళ్లలో నియమించిన 700కి పైగా నామినేటెడ్ పదవుల్లో వారికి ఇచ్చిన పోస్టులు ఎన్ని? అందులో ప్రాధాన్యత ఉన్నవి ఎన్ని? 56 బీసీ కులాల కార్పొరేషన్లకు ఇచ్చిన నిధులు ఎన్నో కూడా చెప్పగలరా అని నిలదీశారు. పేరుకు బీసీలకు పదవులు, హోదాలు ఇచ్చి వారిపై తన సామాజిక వర్గానికి చెందిన వారితో పెత్తనం చేయించడమేనా జగన్ బీసీ సాధికారిత అని ప్రశ్నించారు ప్రత్తిపాటి. ప్రస్తుతం జరుగుతున్న వైకాపా సీట్ల కేటాయింపులో కూడా అత్యధికంగా అన్యాయం జరిగింది, జరుగుతోంది ఎస్సీ, ఎస్టీ, బీసీలకు కాదా అని ప్రత్తిపాటి దుయ్యబట్టారు.

**చదలవాడ అరవిందబాబు**

ఈ సందర్భంగా నరసరావుపేట నియోజకవర్గ తెదేపా ఇన్ ఛార్జి చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ జగన్ హయాంలో బీసీలపై జరిగినన్ని దాడులు, వారి ఆస్తుల కబ్జాలు రాష్ట్ర చరిత్రలో ఎప్పుడూ జరగలేదన్నారు. నమ్మి ఓటేసిన పాపానికి నిండాముంచిన జగన్ దారుణాలు చూశాక ఏకతాటి పైకి వచ్చి జయహో చంద్రబాబు అంటున్నారని తెలిపారు. చంద్రబాబు సభలకు భారీ సంఖ్యలో తరలి వస్తోన్న ప్రజల్లో బీసీలే అత్యధికం ఉంటున్నారని... బీసీ సాధికారితకు, బీసీలు రాజకీయ అవకాశాలకు తెలుగుదేశం పార్టీ పుట్టినిల్లు లాంటిదన్నారు. కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు గుంటుపల్లి నాగేశ్వరరావు, నియోజకవర్గ జనసేన సమన్వయకర్త తోట రాజా రమేష్, నాదెండ్ల మండల తెదేపా అధ్యక్షుడు బందారుపల్లి సత్యనారాయణ, చిలకలూరిపేట నియోజకవర్గ బీసీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించే అర్హత జగన్ రెడ్డికి లేదు

- గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నేత కోవెలమూడి రవీంద్ర

గుంటూరు (చైతన్యరథం): రాష్ట్రంలో దళితులపై దమనకాండ సాగిస్తూ, ప్రజలను మభ్యపెట్టే విధంగా అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించే అర్హత జగన్‌రెడ్డికి లేదని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ కోవెలమూడి రవీంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం గుంటూరు లాడ్జి సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద కోవెలమూడి రవీంద్ర ఆధ్వర్యంలో ఎస్సీ సోదరులతో కలిసి నిరసన కార్యక్రమం నిర్వహించారు. తొలుత దళితులపై జరిగిన దాడులను వివరించే విధముగా ఏర్పాటు చేసిన ఫ్లెక్స్, ప్ల కార్డులు చేతబూని నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా కోవెలమూడి రవీంద్ర మాట్లాడుతూ... నాలుగున్నరేళ్లలో దళితులపై 6వేలకు పైగా దాడులు, 188మంది దళితుల్ని హత్య చేశారు. దళితులకు రాజ్యాంగ బద్ధంగా అమలు కావాల్సిన 27 సంక్షేమ పథకాలను రద్దు చేశారు. ఎస్సీ కార్పొరేషన్‌ను రద్దు చేసిన జగన్‌రెడ్డి ఈ రోజు ఏ మొఖం పెట్టుకొని అంబెద్కర్ విగ్రహాన్ని ప్రారంభిస్తున్నావు అని ప్రశ్నించారు. ప్రజా రాజధాని అమరావతి నడి బొడ్డున అంబెద్కర్ స్మృతివనాన్ని ఏర్పాటు చేయాలని చంద్రబాబు భావిస్తే... అక్కడే ఏర్పాటు చేస్తే చంద్రబాబుకు పేరువస్తుందని, దానిని విజయవాడకు తరలించిన నువ్వు ప్రజా పాలకుడివి ఎలా అవుతావు? నిలదీశారు. అంబెద్కర్ విగ్రహ ఏర్పాటులో అవినీతి జరిగిందని బలంగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికారంలోకి వచ్చిన వెంటనే దీని మీద విచారణ చేపిస్తాము. జగన్ రెడ్డి బ్రతుకు చివరికి అంబేద్కర్ పేరు చెప్పుకొని కూడా వందల కోట్లు దోచుకొని తిన్నారు. అంటే అతని దోపిడీ ఆలోచనలు ఎలా ఉంటాయో ప్రజలే వూహించుకోవాలి. గత 5సంవత్సరాలుగా జైలులో మగ్గిపోతున్న కోడికత్తి శ్రీను విషయంలో జగన్‌రెడ్డి కోర్టుకు వచ్చి తన వాంగ్మూలం ఇస్తే బెయిల్ ఇస్తామని కోర్ట్ చెబితే, 5సంవత్సరాలుగా వచ్చే తీరిక కూడా లేకపోవటం వెనుక కుట్రకోణం దాగి ఉందన్నారు. తనకు న్యాయం చేయాలని కోరుతూ జైల్లో నిరాహారదీక్ష చేస్తున్న అతనికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కోడికత్తి కేసులో జగన్ ఎందుకు కోర్టుకు వెళ్లడం లేదు?

- ఆయన తీరుపై అందరిలో అనుమానాలు ఉన్నాయి
- మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు



చిలకలూరిపేట (చైతన్యరథం): కోడికత్తి కేసులో సీఎం జగన్ ఎందుకు కోర్టుకు హాజరు కావడం లేదో ప్రజలకైనా సమాధానం చెప్పాలని మాజీ మంత్రి, తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లా రావు డిమాండ్ చేశారు. అన్నీ చూస్తుంటే... అయిదేళ్లుగా జైల్లో మగ్గి పోతున్న ఒక నిరుపేద, దళిత యువకు డు శ్రీను కేసులో జగన్ తీరుపైనే అందరిలో అనుమానాలు కలుగుతున్నాయని, కనీసం అతడికి బెయిల్ కూడా అడ్డుపడుతూ జగన్ వాటిని నిజం చేస్తున్నారని అభిప్రాయపడ్డారు ప్రత్తిపాటి. ఒకవైపు అంతులేని దాడులు, అత్యాచారాలు, మరోవైపు వారి హక్కులపై ఉక్కుపాదంతో జగన్ దళితుల ఉసురు తీస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. చిలకలూరిపేటలోని నివాసంలో శుక్రవారం ప్రత్తిపాటి మీడియాతో మాట్లాడారు. నాడు విశాఖ విమానాశ్రయంలో జరిగిన ఘటనలో ఎలాంటి రాజకీయ కుట్ర లేదని, జగన్‌పై అభిమానంతోనే శ్రీను ఆ పని చేసినట్లు స్వయాన జాతీయ దర్యాప్తు సంస్థనే తేల్చినా... మరింత లోతైన విచారణ కోరుతూ జగన్ కేసుని సాగలాగుతుండడం ఆయన స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం కాదా అని ప్రశ్నించారు ప్రత్తిపాటి. నాడు ఎన్నికలకు ముందు సొంత బాబాయి వైఎస్ వివేకా హత్య కేసులానే, కోడికత్తి ఘటనను రాజకీయ ప్రయోజనాలకు వాడుకున్నారు. తెలుగుదేశం పార్టీ, తెలుగుదేశం అధినేత చంద్రబాబుపై లేనిపోని అభాండాలు వేశారు. ఈ రెండు కేసుల్లో జాతీయస్థాయి దర్యాప్తు సంస్థలు అయిన సీబీఐ, ఎన్ఐఏలే వాస్తవాల్ని వెల్లడించాయని అన్నారు. ఇప్పుడు కోర్టుకు వెళితే తన భండారం పూర్తిగా బయట పడతుందనే జగన్ దొంగనాటకాలు ఆడుతున్నారని ధ్వజమెత్తారు. కోడికత్తి శ్రీను బయటకు రావడం, జగన్ నిజస్వరూపం ప్రజలందరికీ తెలియడం త్వరలోనే ఖాయమన్నారు.

# అంబేద్కర్‌ను తలచే అర్హతలేని వ్యక్తి జగన్‌రెడ్డి



- అంబేద్కర్ ఆశయాలను తుంగలో తొక్కి విగ్రహ ఏర్పాటు సిగ్గుచేటు
- వర్ల కుమార్ రాజా

పామర్రు (చైతన్యరథం): పేదల బతుకుల్ని బుగ్గిపాలు చేసిన జగన్ రెడ్డికి పేదల బాంధవుడైన అంబేద్కర్ పేరెత్తే అర్హత కనీసం కూడా లేదని తెలుగుదేశం పార్టీ పామర్రు ఇన్‌ఛార్జ్ వర్ల కుమార్ రాజా, జనసేన నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ తాడిశెట్టి నరేష్ ధ్వజమెత్తారు. అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు పేరుతో రాజకీయం చేయడం తప్ప ఏం ఉద్ధరించారని ప్రశ్నించారు. అణగారిన వర్గాలకు విద్య, ఉద్యోగ, ఉపాధి కల్పించి మెరుగైన స్థానంలో నిలిపినపుడే అసలైన స్వాతంత్ర్యమని అంబేద్కర్ నినదించారు. కానీ, జగన్ రెడ్డి పేదలకు విద్యను దూరం చేశాడు. ఉద్యోగాలు లేకుండా చేశారు. ఉపాధి కల్పించకుండా మోసం చేశాడు. అలాంటి వ్యక్తికి అంబేద్కర్ పేరెత్తే అర్హత ఉందా? పేదలు చదువుకున్నపుడే కుల మత అంతరాలు లేని సమాజం సాకారమవుతందని అంబేద్కర్ ఆశించారు. కానీ జగన్ రెడ్డి పేదలకు చదువు అందించే బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ రద్దుకోసం సుప్రీం వరకు వెళ్లి పోరాడి చీవాట్లు తిన్నాడు. విదేశీ విద్య పథకానికి అంబేద్కర్ పేరు తొలగించారు. ఎన్టీఆర్ యూనివర్శిటీ పేరు మార్చారు. ఫీజు రీయింబర్స్ మెంట్ దూరం చేశాడు. చివరికి ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించకుండా.. టీచర్ ఉద్యోగాల భర్తీని గాలికొదిలాడు. 2.30 లక్షల ఉద్యోగాల భర్తీ హామీ, ఏటా జాబ్ క్యాలెండర్ హామీ, మెగా డీఎస్సీ హామీలకు నీళ్లొదిలాడు. ఐదేళ్లవుతున్నా.. ఒక్కటంటే ఒక్క ఉద్యోగం భర్తీ చేయకుండా యువతను రోడ్డున పడేశాడు. ఉపాధి కల్పించే కార్పొరేషన్లు నిర్వీర్యం చేశాడు. పరిశ్రమల్ని తరిమేశాడు. పెట్టుబడుల్ని దూరం చేశాడు. అంబేద్కర్ ఆశయాలకు తూట్లు పొడిచే జగన్ రెడ్డి.. అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడం ద్వారా సాధించేదేంటి? మరోవైపు అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ నిరంతరం శ్రమించారు. కానీ జగన్ రెడ్డి డాక్టర్ సుధాకర్‌ను చంపారు. దళిత బిడ్డ సుబ్రహ్మణ్యాన్ని హత్య చేసి డోర్ డెలివరీ చేసిన అనంతబాబుని వెంటేసుకుని తిరుగుతున్నాడు. అమర్నాథ్ గౌడ్, తోట చంద్రయ్య లాంటి బీసీల ప్రాణాలు బలిగొన్నవారిని వైసీపీ ముఠా వెనకేసుకొస్తోంది. బీసీలపై దాడులు చేసిన వారికి పదవులిచ్చారు. అబ్దుల్ సలాం కుటుంబంతో సహా రైలు కింద పడి చనిపోవడానికి కారకులైన వారిని రక్షించారు. దళిత బిడ్డ జానపల్లి శ్రీనివాస్‌ని జైలు నుండి బయటకు రాకుండా అడ్డుకుంటున్నారు. అణగారిన వర్గాలను అణగదొక్కే జగన్ రెడ్డి ఎక్కడ.. అణగారిన వర్గాల ఆశాదీపమైన అంబేద్కర్ ఎక్కడ? పేదల జీవితాలను చిత్తు చేస్తున్న జగన్ రెడ్డి అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు ద్వారా రాజకీయ ప్రయోజనం పొందాలనుకుంటున్నాడు. అంబేద్కర్ ఆశయాలకు తూట్లు పొడుస్తూ.. విగ్రహం ఏర్పాటు చేసినంత మాత్రాన ప్రజలు నిన్ను నమ్మరు జగన్ రెడ్డీ.. అని వర్ల కుమార్ రాజా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐదు మండలాల అధ్యక్ష, కార్యదర్శులు, పార్లమెంటు నాయకులు,నియోజకవర్గ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, తెలుగుయువత నాయకులు, తెలుగుమహిళలు,జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# వెల్దుర్తిలో భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమం



మాచర్ల (చైతన్యరథం): పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం మండల కేంద్రమైన వెల్దుర్తి ఎస్సీ కాలనీలో టీడీపీ ఎస్సీ సెల్ స్టేట్ అర్‌టీఐ అల్లి అచ్చయ్య ఆధ్వర్యంలో శుక్రవారం బాబు ష్యూరిటీ- భవిష్యత్‌కు గ్యారెంటీపై విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎస్సీ కాలనీలో ఇంటింటికీ తిరిగి చంద్రబాబు హామీ ఇచ్చిన భవిష్యత్ గ్యారెంటీ పథకాల గురించి ఎస్సీ కాలనీ వాసులకు అల్లి అచ్చయ్య వివరించారు. చాలామంది ఆసక్తితో బాబు భవిష్యత్ గ్యారెంటీ పథకాల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇవే కాకుండా చంద్రబాబు అధికారంలోకి వస్తే అనేక సంక్షేమ పథకాలు అమలు అవుతాయి, మీ జీవితాలు బాగుపడతాయి అని వారికి అచ్చియ్య వివరించారు. టీడీపీ- జనసేన ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకొస్తే మీ పిల్లల భవిషత్ కూడా మెరుగు పడతుందని అచ్చయ్య వివరించి చెప్పారు. దీనిపై ఎస్సీ కాలనీవాసులు సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో అదిరాల వెంకయ్య, అదిరాల రంజిత్, అదిరాల జక్రయ్య, అల్లి ప్రవీణ్, అల్లి శివమణి, తదితరులు పాల్గొన్నారు.

# జగన్ ఆటలు ఇక సాగవు

- వచ్చే ఎన్నికల్లో వైసీపీ చాప చుట్టేయడం ఖాయం
- నగరంలో అనాలోచిత పనులు... హంగులు... ఆర్భాటాలే
- భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ఆదిరెడ్డి శ్రీనివాస్



రాజమహేంద్రవరం (చైతన్యరథం): అభివృద్ధికి చిరునామాగా ఉన్న ఏపీని జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత నాశనం చేశారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి శ్రీనివాస్ ధ్వజమెత్తారు. తెలుగుదేశం పార్టీ - జనసేన పార్టీ కూటమి నేతృత్వంలో స్థానిక 43వ డివిజన్‌లో మాజీ కార్పొరేటర్ కంటిపూడి పద్మావతి, టీడీపీ నగర కమిటీ కార్యనిర్వాహక కార్యదర్శి కంటిపూడి శ్రీనివాస్ ఆధ్వర్యంలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డివిజన్‌లోని ఇంటింటికీ వెళ్లి సూపర్ సిక్స్ మేనిఫెస్టోతో పాటు జగన్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అవలంభించిన ప్రజా వ్యతిరేక విధానాలపై ముద్రించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ 'నేను ఉన్నాను, నేను విన్నాను' అని చెప్పి ఎన్నికల్లో గెలిచిన తర్వాత అన్ని వర్గాల ప్రజలను సీఎం మోసం చేశారని మండిపడ్డారు. నాలుగున్నరేళ్ళగా ఆంధ్రప్రదేశ్ ప్రజలతో సీఎం జగన్ ఆటలు ఆడుకుంటున్నారని, ఆశావర్కర్స్, మున్సిపాలిటీ, అంగన్వాడీ ఉద్యోగులు.. ఇలా అందరితో ముఖ్యమంత్రి ఆడుకుంటున్నారని దుయ్యబట్టారు. ప్రభుత్వ ఉద్యోగులకు సమయానికి జీతాలు ఇవ్వకుండా.. మధ్యతరగతి ప్రజల జీవితాలతో ఆడుకున్నారని అన్నారు. ఉద్యోగాలు ఇవ్వకుండా యువతను మోసం చేస్తున్నారని, ఆడుదాం ఆంధ్రా కాకుండా దోచుకొంద్రా ఆంధ్ర అనే పెడితే సీఎంకు, వైసీపీ పార్టీకి సరిపోతుందన్నారు. డబ్బులను దోచుకోవడానికే అడుదాం ఆంధ్ర ప్రోగ్రాం చేస్తున్నారని విమర్శించారు. జగన్ ఎన్ని రకాలుగా ఆంధ్రప్రదేశ్ ప్రజలతో ఆడుకోవాలో అన్ని రకాలుగా ఆడుకుంటున్నారని.. ఇప్పుడు ప్రజలు జగన్, వైసీపీతో ఆడుకునే సమయం వచ్చిందని.. ఇక సీఎం జగన్ ఆటలు చెల్లవని వ్యాఖ్యానించారు.

రాష్ట్రంలో పేదవాడు బతికే పరిస్థితి లేదన్నారు. జగన్ పాలనలో వ్యవసాయ రంగం అన్ని విధాల నిర్వీర్యమైందని విమర్శించారు. పంటలు నష్టపోయి రైతులు ఇబ్బంది పడుతుంటే ఏనాడైనా వారిని పరామర్శించారా అని ప్రశ్నించారు. ప్రజా సంక్షేమం ఏ మాత్రం పట్టని వ్యక్తి ముఖ్యమంత్రిగా ఉండడం దౌర్భాగ్యమన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీ చాప చుట్టేయడం ఖాయమని స్పష్టం చేశారు. రాజారెడ్డి రాజ్యాంగం అమలు చేసి ప్రజలను ఇబ్బంది పెట్టారన్నారు. జగన్‌ను ఇంటికి పంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతి టీడీపీతోనే సాధ్యమని ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. ఇక రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గం విషయానికి వస్తే ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఇక్కడ అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు అనాలోచిత నిర్ణయాలతో చేపట్టిన పనుల వల్ల ప్రజలు అవస్థలు పడుతున్నారని అన్నారు. వారు చేసే పనులన్నీ హంగులు, ఆర్భాటాలేనని విమర్శించారు. టీడీపీ ప్రభుత్వంలోనే అభివృద్ధి సంక్షేమం సమాంతరంగా అమలయ్యాయన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు విజ్ఞతతో ఓటు హక్కు వినియోగించుకుని వైసీపీ తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. పరిపాలనాదక్షుడు, విజన్ కలిగిన తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడును గెలిపించి రాష్ట్ర భవిష్యత్తు కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నగర ప్రధాన కార్యదర్శి బుడ్డిగ రాధా, ఉపాధ్యక్షులు ఉప్పులూరి జానకి రామయ్య, పార్టీ రాష్ట్ర నాయకులు, పార్లమెంట్ నాయకులు, నగర కమిటీ నాయకులు, మాజీ కార్పొరేటర్లు, వివిధ కమిటీల సభ్యులు అధిక సంఖ్యలో మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం







# ఫిబ్రవరీ ఫుల్ రష్!

## థియేటర్లకు సినిమాల క్యూ

సంక్రాంతి సినిమాల సీజన్ చల్లబడటంతో -ఫిబ్రవరికి రానున్న సినిమాల హడావుడి మొదలైంది. రవితేజ 'ఈగల్', వరుణ్ తేజ్ 'ఆపరేషన్ వాలెంటైన్', గోపీచంద్ 'భీమా' తోపాటు.... తమిళం నుంచి రజనీకాంత్ కీలక పాత్ర పోషించిన 'లాల్ సలామ్' కూడా ఫిబ్రవరికి విడుదల తేదీలు ఖరారు చేసుకున్నాయి. ఇవి కాకుండా... పరిమిత వ్యయంతో రూపొందిన చిత్రాల జాబితా సైతయ పెద్దగానే ఉంది.హీరో రవితేజ తన ఈగల్‌ను సంక్రాంతి రేసులో పెట్టాలనుకున్నా కుదరలేదు. ఆఖరి నిమిషంలో విడుదల ఫిబ్రవరికి మారింది. అలా వాయిదా పడిన సినిమాలు... ఫిబ్రవరి టార్గెట్‌గా ముస్తాబైన సినిమాలు.. వెరసి బాక్సాఫీస్ దగ్గర గట్టి పోటీ ఉండే అవకాశాలు లేలపోలేదు.

తొలుత-పరిమిత వ్యయంతో రూపొందిన 'అంబాజీపేట మ్యారేజ్ బ్యాండు', 'ధీర', 'హ్యాపీ ఎండింగ్' చిత్రాలు ఫిబ్రవరి 2న విడుదలవుతున్నాయి. తర్వాత వచ్చే 9నుంచే అసలు సిసలు పోటీ. సోలో విడుదలకి సహకరిస్తామన్న చలన చిత్ర వాణిజ్య మండలి, నిర్మాతల మండలి హామీతో రవితేజ ఈగల్ ఫిబ్రవరి 9ని ఖరారు చేసుకుంది. అయితే అదే రోజే సందీప్ కిషన్ 'ఊరు పేరు భైరవకోన చిత్రాన్ని విడుదల చేస్తున్నట్టు చిత్రబృందం ప్రకటించింది. తమిళం నుంచి రజనీకాంత్ 'లాల్ సలామ్' విడుదలా అప్పుడే. రజనీ సినిమాకి తెలుగులో ఉండే క్రేజ్ ప్రత్యేకంగా చప్పనక్కర్లేదు. ఇలా ఫిబ్రవరి 9 కోసం సినిమాలు పోటీ పడుతుండడంతో పరిశ్రమ పెద్దలు మరోసారి కసరత్తుకి దిగక తప్పని పరిస్థితి. డిసెంబరులోనే రావల్సిన వరుణ్ తేజ్ 'ఆపరేషన్ వాలెంటైన్' ఆలస్యంగా ఫిబ్రవరి 16న ప్రేక్షకుల ముందుకొస్తోంది. ఎయిర్‌ఫోర్స్ డ్రామాతో శక్తిప్రతాప్‌సింగ్ హడా తెరకెక్కించారు. గోపీచంద్ 'భీమా' విడు దల కూడా 16నే. గోపీచంద్‌ను పోలీస్‌గా చూపిస్తూ కన్నడ దర్శకుడు ఎ.హర్ష తెరకెక్కిస్తున్నారు. హర్ష చెముడు లీడ్‌రోల్‌గా తెరకెక్కిన సుంద రం మాస్టర్', 'టిల్లు స్క్వేర్', 'భూతద్దం భాస్కర్ నారాయణ' తదితర చిత్రాలూ ఫిబ్రవరిలోనే థియేటర్లకు రానున్నాయి.

## సోలోగా.. ఈగల్?

హైదరాబాద్: రవితేజ 'ఈగల్' విడుదలకు సోలో డేట్ సంపాదించాలని నిర్మాణ సంస్థ గట్టి ప్రయత్నాలే చేస్తుంది. ఈమేరకు ఫిల్మ్ ఛాంబర్‌కు లేఖ రాసినట్టు సమాచారం. వాస్తవానికి జనవరి 13న విడుదల కావాల్సిన ఈ సినిమా, పండుగ రష్ కారణంగా ఛాంబర్ పెద్దల నిర్ణయం మేరకు రేసునుంచి తప్పుకుంది. ఫిబ్రవరి 9న ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమైంది. అయితే ఇప్పుడు అదే రోజు మరికొన్ని సినిమాలు విడుదలవుతున్నట్లు ప్రకటించాయి. ఈ నేపథ్యంలో తమకిచ్చిన 'సోలో రిలీజ్ డేట్' మాట నిలబెట్టుకోవాలని



పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ ఛాంబర్‌ను కోరింది. రవితేజ నటించిన ఈగల్ సినిమా యాక్షన్ థ్రిల్లర్ కథతో కార్తిక్ ఘట్టమనేని దర్శకత్వంలో తెరకెక్కింది. ఇందులో రవితేజ విభిన్న పార్శ్వాల్లో కనిపిస్తాడట. అనుపమ పరమేశ్వరన్, కావ్యా థాపర్ హీరోయిన్లు. నవదీప్, మధుబాల తదితరులు కీలక పాత్రలు పోషించారు. టీజర్, ట్రైలర్‌లతో ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచిన ఈగల్‌కు -సోలో డేట్ దొరుకుతుందో లేదో చూడాలి.



## ఏదేమైనా.. సారీ

'అన్నపూరణి' ఉద్దేశం మంచిదే. ప్రజల్లోకి మంచి ఆలోచన తీసుకెళ్లేందుకే రూపొందించాం. సంకల్ప బలముంటే ఏదైనా సాధించొచ్చని చెప్పే ప్రయత్నమే అది. ఈ ప్రయత్నంలో మాకు తెలియకుండానే కొందరి మనసులను గాయపరిచాం. ఏదేమైనా.. కొందరి మనోభావాలను గాయపరిచి నందుకు క్షమించండి -అంటూ ఓ నోట్ విడుదల చేసింది అగ్రకథానాయిక నయనతార. నీలేశ్ కృష్ణ దర్శకత్వంలో నయనతార 75వ చిత్రంగా వచ్చిన 'అన్నపూరణి' వివాదాస్పదమవ్వడం తెలిసిందు. తాజాగా దీనిపై నయనతార కూడా స్పందించారు. బరువెక్కిన హృదయంతో ప్రకటన చేస్తున్నా అంటూనే సెన్సార్ బోర్డు సర్టిఫికెట్ ఇచ్చిన సినిమాను ఓటీటీ వేదిక నుంచి తొలగిస్తారని ఊహించలేదన్నారు. ఎవరి మనోభావాలను దెబ్బతీయాలని చిత్రబృందం, నేను అనుకోలేదు. ఉద్దేశపూర్వక చర్యకాదని పేర్కొన్నారు. సంప్రదాయ కుటుంబంలో జన్మించిన అమ్మాయి.. చెఫ్‌గా ఎదగాలనే తన కలను ఎలా సాకారం చేసుకుందో ఇందులో చూపించే ప్రయత్నం చేశాడు దర్శకుడు. రెండు దశాబ్దాల కెరీర్‌లో నయనతార ఇలా పబ్లిక్‌గా సారీ చెప్పే సందర్భం కేవలం అన్నపూరణి వల్లే వచ్చిందన్న కామెంట్లు వినిపిస్తున్నాయి.



## అతన్ని.. వదలను

బాలీవుడ్లో స్టార్‌ఇమేజ్ నటి -తాప్సి పన్ను. దక్షిణాది సినిమాల్లో గ్లామర్ పాత్రలే చేసినా..హిందీలో మంచిపాత్రలతో నటిగా మంచిపేరు కొట్టేసింది. పింక్, బద్లా, ముల్క్, నామ్ షబానా, తప్పడ్, హసీన్ దిల్రుబా లాంటి చిత్రాలు తాప్సికి మంచి మార్కెట్‌ను క్రియేట్‌చేశాయి. ఇటీవలే షారుక్ సరసన చేసిన డంకీ సైతం తాప్సికి పేరు తెచ్చింది. దాదాపు అరడజను సినిమాలతో బిజీగా వుంది తాప్సి. కెరీర్ బిజీలోపడి 30 ఏళ్లు దాటి పోవడంతో.. పెళ్లెప్పుడన్న ప్రశ్నలు అభిమానులు, మీడియానుంచి ఎదురవుతున్నాయి తాప్సికి. ఐతే పెళ్లి ఎప్పుడో చెప్పట్లేదు కానీ.. ఎవరిని పెళ్లాడుతుందన్న విషయంపై మాత్రం తాప్సి క్లారిటీ ఇచ్చేసింది. డెన్మార్క్ బ్యాడ్మింటన్ ప్లేయర్ మథియాస్ బోతో కొంతకాలంగా తాప్సి ప్రేమలో ఉంది. అదే విషయంపై తాప్సి క్లారిటీ ఇస్తూ.. మథియాస్‌తోనే ఉన్నా. పదేళ్ల క్రితం బాలీవుడ్లోకి అడుగుపెట్టినపుడు అతనితో స్నేహం మొదలైంది. ఎంతగానో అర్థం చేసుకున్న మథియాస్‌ను వదిలి పెట్టను అంటూ క్లారిటీ ఇచ్చేసింది.

## మొదలైంది.. కుర్ర క్రికెట్

### దక్షిణాఫ్రికా ఆతిథ్యంలో అండర్ 19 టోర్నీ ఫేవరెట్‌గా భారత జట్టు

ఐదుసార్లు విజేతగా నిలిచిన భారత్ మరోసారి ఫేవరెట్‌గా.. అండర్-19 వన్డే ప్రపంచకప్పు ఆరంభమైంది. నాలుగు గ్రూపుల్లో 16 దేశాల జట్లకు దక్షిణాఫ్రికా ఆతిథ్యమిస్తోంది. యువరాజ్ సిగ్ (2000), రోహిత్ శర్మ (2006), విరాట్ కోహ్లి, రవీంద్ర జడేజా (2008), రిషబ్ పంత్, ఇషాన్ కిషన్ (2016), శుభమన్ గిల్ (2018) వంటి స్టార్ ఆటగాళ్లను టీమిండియాకు అందించిన చరిత్ర ప్రపంచకప్ అండర్-19కు ఉంది. పంజాబ్ కుర్రాడు ఉదయ్‌సహారన్ సారథ్యంలో పోటీపడుతున్న భారత యువజట్టుపై ఈసారి భారీ అంచనాలు ఉన్నాయి. తెలంగాణ నుంచి భారత అండర్-19 జట్టుకు ఎంపికైన అరవెల్లి అవనీశ్‌రావు, మురుగన్ అభిషేక్ తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. మొత్తం 16జట్లను నాలుగు గ్రూపులుగా విభజించారు. గ్రూపు దశలో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన 12జట్లు సూపర్ సిక్స్‌కు అర్హత సాధిస్తాయి. 12జట్లను రెండుగ్రూపులుగా విభజించి మ్యాచ్‌లు ఆడిస్తారు. తొలి రెండు స్థానాల్లో నిలిచిన నాలుగు జట్లు సెమీ ఫైనల్‌కు అర్హత సాధిస్తాయి. ఫిబ్రవరి 11న ఫైనల్ జరుగుతుంది. శనివారం బంగ్లాదేశ్‌తో ఆడే మ్యాచ్‌లో భారత్ తన పోరాటాన్ని ప్రారంభిస్తుంది. శుక్రవారం ఆరంభ మ్యాచ్‌లలో ఐర్లాండ్‌తో అమెరికా, దక్షిణాఫ్రికాతో వెస్టిండీస్ తలపడతాయి.

గ్రూపు-ఎ: భారత్, బంగ్లాదేశ్, ఐర్లాండ్, అమెరికా
గ్రూపు-బి: ఇంగ్లాండ్, స్కాట్లాండ్, దక్షిణాఫ్రికా, వెస్టిండీస్
గ్రూపు-సి: ఆస్ట్రేలియా, నమీబియా, శ్రీలంక, జింబాబ్వే
గ్రూపు-డి: ఆఫ్ఘనిస్తాన్, నేపాల్, న్యూజిలాండ్, పాకిస్థాన్



# తడబడిన రిబకినా

## బ్లింకోవా చేతిలో ఓటమి

## స్వైటెక్, అల్కరాస్ ముందంజ

## ఆస్ట్రేలియన్ ఓపెన్

మెల్‌బోర్న్: ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో సీడెడ్లు నిష్క్రమిస్తున్నారు. మహిళల్లో మూడో సీడ్ రిబకినా, అయిదో సీడ్ పెగులా, పురుషుల్లో ఎనిమిదో సీడ్ రూన్ రెండోరౌండులోనే ఓటమిపాలయ్యారు. మహిళల్లో టాప్‌సీడ్ స్వైటెక్, పురుషుల్లో రెండో సీడ్ అల్కరాస్ అతికష్టంతో ముందుకెళ్లారు.

వివరాల్లోకి వెళ్తే.. ఆస్ట్రేలియన్ ఓపెన్ టోర్నీ గత రన్నరప్ ఎలీనా రిబకినా (కజకిస్థాన్).. ప్రపంచ 57వ ర్యాంకర్ బ్లింకోవా (రష్యా) చేతిలో ఓటమిపాలై రెండో రౌండులోనే ఇంటిముఖం పట్టింది. గురువారం సుదీర్ఘంగా సాగిన మహిళల సింగిల్స్ రెండో రౌండ్‌లో రిబకినాను, బ్లింకోవా మట్టికరిపించింది. ఈ మ్యాచ్‌లో తొలి సెట్టును చేజార్చుకున్నా.. రెండో సెట్లో రిబకినా పుంజుకుంది. పదో గేములో ప్రత్యర్థి సర్వీస్ బ్రేక్ చేసి సెట్ గెలిచి మ్యాచులో నిలిచింది. కానీ మూడో సెట్లో ఆమెకు ప్రత్యర్థి నుంచి గట్టిపోటీ తప్పలేదు. దీంతో సెట్ ట్రైబ్రేకరు మళ్లింది. ట్రైబ్రేకర్లోనూ పోటీ నువ్వానేనా అన్నట్లు సాగి స్కోర్లు సమమవుతూ వెళ్లాయి. 20-20 వద్ద వరుసగా రెండు పాయింట్లు ఖాతాలో వేసుకున్న బ్లింకోవా.. మ్యాచ్ గెలిచి రిబకినా పోరాటానికి తెరదించింది.

మరోవైపు టైటిలే లక్ష్యంగా బరిలో దిగిన టాప్‌సీడ్ ఇగా స్వైటెక్ (పోలెండ్) కష్టంగా మూడో రౌండ్ చేరింది. రెండో రౌండ్లో ఆమె 6-4, 3-6, 6-4తో దానియలె కొలిన్స్ (అమెరికా)పై విజయంది. తొలి సెట్టు గెలిచి జోరు మీద కనిపించిన స్వైటెక్ రెండో సెట్లో తడబడింది. 2 4 గేముల్లో సర్వీస్ చేజార్చుకుని ఆపై సెట్ కోల్పోయింది. నిర్ణయాత్మక మూడో సెట్ నువ్వా నేనా అన్నట్లు సాగింది. 5-4తో ఆధిక్యంలో ఉన్నప్పుడు పదో గేములో ప్రత్యర్థి సర్వీస్ బ్రేక్ చేసిన స్వైటెక్ 6-4తో సెట్టుతోపాటు మ్యాచునీ గెలుచుకుంది. ఇక అయిదో సీడ్ పెగులా (అమెరికా) 4-6, 2-6తో అన్ సీడెడ్ క్లారా బరెల్ (ఫ్రాన్స్) చేతిలో కంగుతింది. గంట 10 నిమిషాల్లో ముగిసిన పోరులో 26 అనవసర తప్పిదాలు చేసిన పెగులా ఓటమి కొని తెచ్చుకుంది. స్లోన్ స్టీఫెన్స్ 4-6, 6-3, 6-3తో కసకీనా (రష్యా)పై నెగ్గింది. అజరెంకా (బెలారస్), ఒస్టాపెంకో (లాత్వియా), జెంగ్ (చైనా), స్విటోలి నా (ఉక్రెయిన్) మూడో రౌండ్ చేరారు.

### చెమటోడ్చిన అల్కరాస్

స్పెయిన్ కెరటం కార్లోస్ అల్కరాస్ కష్టంగా ముందంజ వేశాడు. పురుషుల సింగిల్స్ రెండో రౌండ్లో రెండోసీడ్ అల్కరాస్, సొనెగో (ఇటలీ)పై నెగ్గాడు. ఎనిమిదో సీడ్ రూన్ (డెన్మార్క్), వైల్‌కార్డ్ ఎంట్రీ కజాక్స్(ఫ్రాన్స్) చేతిలో కంగుతిన్నాడు. క్లెయిన్(స్లొవేకియా)పై జ్వెరెవ్(జర్మనీ), కొకినాకిస్ (ఆస్ట్రేలియా)పై దిమిత్రోవ్ (బల్గేరియా) విజయం సాధించి మూడో రౌండ్ చేరారు. హర్కాజ్ (పోలెండ్), పాల్ (అమెరికా), నోరి (బ్రిటన్), హంబర్ట్ (ఫ్రాన్స్) కూడా ముందంజ వేశారు.

### మెద్వెదేవ్ సుదీర్ఘ పోరాటం:

రష్యా స్టార్ డానియెల్ మెద్వెదెవ్ చెమటోడ్చి మూడో రౌండ్ చేరాడు. అయిదు సెట్ల పోరులో తొలి రెండు సెట్లు కోల్పోయి కూడా అతడు పోరాడి విజయాన్ని అందుకున్నాడు. నాలుగు గంటలకు పైగా సాగిన రెండో రౌండ్లో ఎమిల్ రుసువోరి (ఫిన్లాండ్)పై మూడో సీడ్ మెద్వెదెవ్ విజయం సాధించాడు.

### నగాల్ ఓటమి:

తొలి రౌండ్లో ప్రపంచ 31వ ర్యాంకర్ బబ్లిక్‌కు షాకిచ్చి సంచలనం సృష్టించిన భారతస్టార్ సుమిత్ నగాల్ పోరాటం ముగిసింది. రెండో రౌండ్లో అతడు 6-2, 3-6, 5-7, 4-6తో షాంగ్ జున్చెంగ్ (చైనా)పై పోరాడి ఓడాడు. తొలి సెట్ పెద్దగా కష్టపడకుండానే గెలిచి జోరు మీద కనిపించిన నగాల్, అక్కడ నుంచి ప్రత్యర్థి పోటీ ఎదుర్కోక తప్పలేదు. రెండో సెట్లో రెండుసార్లు సర్వీస్ కోల్పోయిన భారత కుర్రాడు సెట్ కూడా చేజార్చుకున్నాడు. మూడో సెట్ హెూరాహెూరీగా నడించింది. కానీ పదో గేములో సర్వీస్ కోల్పోయిన నగాల్.. ఆ తర్వాత సెట్ చేజార్చుకుని వెనుకబడ్డాడు. నాలుగో సెట్లో సర్వీసుల్లో తేలిపోయిన నగాల్ 3-5తో వెనకబడడమే కాక.. సెట్‌తోపాటు మ్యాచునీ కోల్పోయాడు. పురుషుల డబుల్స్ రోహన్ బోపన్న-మాథ్యూ ఎబ్డెన్(ఆస్ట్రేలియా) జంట ముం దంజ వేసింది. మరోవైపు విజయ్ సుందర్ అనిరుధ్ జంట 3-6, 4-6తో మారోస్- ఫాబియన్ (హంగేరి) ద్వయం చేతిలో ఓడింది.



# కొత్తమార్గంలో ఖేలో ఇండియా

## ప్రపంచ క్రీడలకు భారత్ కేంద్రబిందువు: మోదీ



చెన్నై: ప్రపంచస్థాయి క్రీడలకు భారతదేశం కేంద్రబిందువయ్యే రోజు ఎంతో దూరంలో లేదని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఖేలో ఇండియా యువజన క్రీడల్ని చెన్నైలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం నుంచి శుక్రవారం ఆయన ప్రారంభించారు. అనంతరం దేశనలుమూలల నుంచి వచ్చిన క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగించారు. 2029లో యూత్ ఒలింపిక్స్, 2036లో ఒలింపిక్స్ పోటీల్ని భారత్‌లో నిర్వహించేందుకు ఎంతో పట్టుదలతో ఉన్నట్లు వివరించారు. 2028లో లాస్ ఏంజిల్స్‌లో జరిగే ఒలింపిక్ క్రీడల్లో ఎక్కువ పతకాలు సాధించే లక్ష్యంతో సన్నద్ధమవుతున్నట్లు తెలిపారు. దశాబ్దకాలంలో క్రీడల్లో సమూల మార్పులు తీసుకొచ్చామని చెప్పారు. బీచ్‌గేమ్స్, క్రీడా పర్యాటక అధ్యాయం భారత్‌లో మొదలైందని, తీర ప్రాంతాలకు ఎంతో మేలుచేసేలా ప్రణాళికలు చేశామని వెల్లడించారు. రానున్న మూడేళ్లలో భారత్‌ను 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థను చేయాలని లక్ష్యంగా ఎంచుకున్నామని, ఇందులో క్రీడలకు చక్కటి ప్రాధాన్యమిస్తున్నట్లు చెప్పారు. ఈనెల 31 వరకు తమిళనాడులోని చెన్నై, తిరుచ్చి, మదురై, కోయంబత్తూరు వేదికలుగా జరిగే ఖేలో ఇండియా యువజన క్రీడల్లో 5,630 మంది క్రీడాకారులు పాల్గొంటున్నట్లు ప్రధాని ప్రకటించారు. ఇదే వేదిక నుంచి రూ.250కోట్ల విలువైన రేడియో, టీవీ ప్రసారాలకు సంబంధించిన ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. కార్యక్రమంలో తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్‌రవి, ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు.



చెన్నైలో 'ఖేలో ఇండియా యూత్ గేమ్స్-2023 ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్, కేంద్ర క్రీడాశాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్ పాల్గొన్నారు.




# ఏఐ టెక్నాలజీతో అయోధ్యపై ప్రత్యేక నిఘా!

**- 12 వేల పోలీస్ సిబ్బందితో పహారా**



**అయోధ్య :** అయోధ్య రామ్ లల్లా ప్రాణ ప్రతిష్ఠాపన తేదీ సమీపిస్తున్న వేళ.. అధికారులు భద్రతా ఏర్పాట్లను కట్టుదిట్టం చేస్తున్నారు. ఇందు కోసం ఏఐ సాంకేతికత ను ఉపయోగిస్తున్నారు. అయోధ్య ఆలయ అధికారులకు ఈ మధ్యే ఓ బెదిరింపు కాల్ వచ్చింది. దీంతో అప్రమత్తమైన అధికారులు అయోధ్య మొత్తాన్ని భద్రతావలయంలోకి తీసుకొచ్చారు. నగరంలో ఏకంగా 12 వేల మంది పోలీస్ సిబ్బంది పహారా కాస్తున్నారు. బెదిరింపు ఫోన్ కాల్స్, అనుమానాస్పద ఈ మెయిళ్లను గుర్తించడానికి ఏఐ టెక్నాలజీని ఉపయోగించనున్నారు. ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమానికి సైబర్ ముప్పు పొంచి ఉందన్న నిఘావర్గాల సమాచారం నేపథ్యంలో కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఉన్నత స్థాయి సైబర్ నిపుణుల బృందాన్ని అయోధ్యకు పంపింది. ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేసింది. అనుమానాస్పద వ్యక్తుల కార్యకలాపాలను గుర్తించడానికి భద్రతా ఏజెన్సీలు ఏఐ టెక్నాలజీని ఉపయోగించడం ఇదే తొలిసారి."అయోధ్య చుట్టుపక్కల 10 వేల సీసీ కెమెరాలను ఏర్పాటు చేశాం. వీటిలో 400 వరకు మందిర పరిసర ప్రాంతాల్లో, మిగతావి నగరం చుట్టు పక్కల ఉన్నాయి. తొలిసారిగా మనుషులను గుర్తించేందుకు ఏఐ టెక్నాలజీ ఉపయోగిస్తున్నాం" అని యూపీ పోలీస్ లా అండ్ ఆర్డర్ డైరెక్టర్ జనరల్ ప్రశాంత్ కుమార్ చెప్పారు. గతంలో నేరాలు చేసినవారు ఎవరైనా పట్టుబడితే వారి డేటాను పొందేందుకు ఇదివరకే నేరస్థుల డేటాబేస్‌లో వివరాలు అప్ లోడ్ చేశామన్నారు. ఏఐ ఆధారిత సీసీటీవీ నిఘా వ్యవస్థ.. జన సమూహాల్లో అనుమానాస్పద కదలికలను కనిపెట్టడంలో సాయపడతాయి. జనవరి 22న జరిగే బాల రాముడి ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమానికి ప్రధాని మోదీతో సహా దేశ విదేశాల నుంచి వేల సంఖ్యలో ప్రముఖులు తరలి రానున్నారు.

# ప్రాణప్రతిష్ఠకు ముందే బాలరాముడి దివ్యరూప దర్శనం



**అయోధ్య :** ప్రాణప్రతిష్ఠకు ముందే బాలరాముడి దివ్యరూపం భక్తులకు దర్శనమిస్తోంది. బాలరాముడి చేతిలో బంగారు వర్ణంలో ఉన్న విల్లు, బాణం ఉంది. బాలరాముడి విగ్రహం తయారీ తర్వాత కార్యశాలలో దించిన ఫోటో బయటకు వచ్చింది. అయితే శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు ఆ ఫోటోపై స్పందించింది. అదే బాలరాముడి దివ్యరూపం అని తెలిపింది. శుక్రవారం ఉదయం కళ్లకు గంతలతో ఉన్న బాలరాముడి విగ్రహం ఫోటో బయటకు వచ్చింది. నల్లటి (కృష్ణశిల) పద్మపీఠంపై బాలరాముడు దర్శన మచ్చాడు. ఈ రామ్ లల్లా విగ్రహాన్ని కర్ణాటకకు చెందిన అరుణ్ యోగిరాజ్ అనే శిల్పి రూపొందించిన విషయం తెలుసు..!

అయోధ్యలో ఈ నెల 22న జరిగే ప్రాణ ప్రతిష్ఠ క్రతువుల్లో భాగంగా గురువారం కీలక ఘట్టం ఆవిష్కృతమైన విషయం తెలిసిందే. అయోధ్య రామాలయ గర్భగుడిలోకి రామ్ లల్లా విగ్రహాన్ని చేర్చారు. 51 అంగుళాల ఈ విగ్రహం బుధవారం రాత్రి అయోధ్యకు చేరగా, క్రేన్ సహాయంతో దానికి ఆలయ ప్రాంగణానికి చేర్చారు. అక్కడి నుంచి జై శ్రీరామ్ నినాదాలు, పండితుల వేద మంత్రోచ్ఛారణల మధ్య క్రేన్ సహాయంతో విగ్రహాన్ని గర్భగుడిలోకి తీసుకొచ్చారు. అనంతరం బాల రామునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.వాస్తవానికి గర్భాలయంలో ప్రాణ ప్రతిష్ఠ కోసం మూడు విగ్రహాలను ఆలయ ట్రస్ట్ నిర్వాహకులు సిద్ధం చేయించారు. వాటిల్లో కర్ణాటకకు చెందిన శిల్పకళాకారుడు అరుణ్ యోగిరాజ్ చెక్కిన శిల్పం గర్భ గుడిలో కొలువుదీరనుంది. ఈ విగ్రహాన్ని కోట్లాది మంది భక్తులు దర్శించుకుని పూజలు నిర్వహించనున్నారు. మరో రెండు రోజుల్లో ప్రాణ ప్రతిష్ఠ జరుపుకోనున్న ఈ బాల రామయ్య రూపాన్ని తొలిసారిగా ప్రపంచానికి చూపించారు.

# భారత్ వేదికపై ప్రపంచ సుందరి పోటీ



- 2017లో భారత్ నుంచి ప్రపంచ సుందరి కిరీటాన్ని సాధించిన మానుషీ చిల్లర్

**ఢిల్లీ:** 71వ ప్రపంచ సుందరి పోటీలకు భారత్ ఆతిథ్యమివ్వనుంది. మిస్ వరల్డ్ ఆర్గనైజేషన్ చైర్పర్సన్, సీఈవో జూలియా మోర్లే అధికారిక 'ఎక్స్' వాల్‌పై వెల్లడించారు. "మిస్ వరల్డ్ ఆతిథ్య దేశంగా భారత్‌ను ప్రకటిస్తున్నందుకు సంతోషంగా ఉంది. అందం, వైవిధ్యం, సాధికారత కలగలిపిన అద్భుత వేడుకను ఆస్వాదించేందుకు సిద్ధమవ్వండి" అని రాసుకొచ్చారు. భారత్ ఆతిథ్యంలో ప్రపంచ సుందరి పోటీలను 1996లో బెంగళూరులో నిర్వహించారు. 28 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత ఈ పోటీలకు మళ్లీ భారత్ వేదికవుతుంది. 1966లో భారత్‌కు చెందిన రీటా ఫారియా తొలిసారి ప్రపంచ సుందరి కిరీటాన్ని కైవసం చేసుకున్నారు. తర్వాత 1994లో ఐశ్వర్యరాయ్ బచ్చన్, 1997లో డయానా హేడెన్, 1999లో యుక్తా ముఖీ, 2000లో ప్రియాంక చోప్రా, 2017లో మానుషి చిల్లర్ 'మిస్ వరల్డ్'గా ఎంపికయ్యారు. ఫిబ్రవరి 18నుంచి మార్చి 9 వరకు ఢిల్లీలోని భారత్ మండపం, ముంబయిలోని జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్లో మిస్ వరల్డ్ పోటీలు నిర్వహించనున్నారు. ఫైనల్స్ ముంబయిలో జరగనున్నాయి. మార్చి 9న నిర్వహించే ఫైనల్ పోటీలను రాత్రి 7.30 గంటల నుంచి 10.30 గంటల వరకు ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించవచ్చు.

# ఓలా సీఈవో మనసు దోచిన నాలుగేళ్ల బాలుడు



**తమిళనాడు :** ఓ నాలుగేళ్ల బాలుడు తన హావభావాలు, డ్యాన్స్‌తో.. ఓలా వ్యవస్థాపకుడు, సీఈవో అయిన భవీశ్ అగర్వాల్ మనసు దోచాడు. ఖుష్వవ్ బిన్సర్ అనే నాలుగేళ్ల బాలుడు 'ఓలా ఎలక్ట్రిక్', 'ఓలా డ్యాన్స్' ఇలా ఓలా అనే పదం తప్పకుండా వచ్చేలా కొన్ని పదాలను ఉచ్చరిస్తూ ముద్దుముద్దుగా డ్యాన్స్‌లు వేస్తున్నాడు. ఆ డ్యాన్స్‌లకు సంబంధించిన వీడియోలను సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నాడు. ఈ క్రమంలో తాజాగా అలాంటిదే ఓ వీడియోను ఎక్స్ లో షేర్ చేస్తూ.. దానికి ఇచ్చిన క్యాప్షన్‌లో ఓలా సీఈవో అగర్వాల్‌కు ఒక అభ్యర్థన చేశాడు. ఓలా కొత్తగా నిర్మిస్తున్న ఫ్యాక్టరీని సందర్శించే అవకాశం తనకు కల్పించాలని కోరాడు. 'భవీశ్ అంకుల్.. నేను ఆగ్రా నుంచి రాక్‌స్టార్ ఖుష్వవ్‌ను. దయచేసి నాకు ఓలా ఫ్యూచర్ ఫ్యాక్టరీని సందర్శించే అవకాశం కల్పించండి' అంటూ హిందీలో క్యాప్షన్ ఇచ్చాడు. ఖుష్వవ్ అభ్యర్థనకు భవీశ్ అగర్వాల్ ముగ్ధుడయ్యారు. బాలుడి పోస్టుపై సానుకూలంగా స్పందించారు. 'నీవు వేస్తున్న స్టెప్పులు నాకు బాగా నచ్చాయి. ఓలా ఫ్యూచర్ ఫ్యాక్టరీ మీద, ఓలా కంపెనీ మీద నువ్వు చూపిస్తున్న ఉత్సుకత నాకు చాలా సంతోషాన్ని కలిగిస్తున్నది' అని రిప్లై ఇచ్చారు. ఓలా ఫ్యూచర్ ఫ్యాక్టరీ సందర్శనకు తల్లిదండ్రులతో కలిసి రావాలని ఆహ్వానించారు. 'ఖుష్వవ్.. వచ్చేసెయ్. ఫ్యూచర్ ఫ్యాక్టరీ సందర్శనకు ప్లాన్ చేసుకో. మీ పేరెంట్స్‌ను కూడా తీసుకురా. ఆనందభరిత క్షణాలను వాళ్లు మిస్ కావద్దు' అని భవీశ్ అగర్వాల్ పేర్కొన్నారు. కాగా తమిళనాడులోని కృష్ణగిరిలో దాదాపు 500 ఎకరాల విస్తీర్ణంలో 'ఓలా ఎలక్ట్రిక్' సంస్థ.. ప్రపంచంలోనే అతిపెద్ద ఎలక్ట్రిక్ వాహనాల తయారీ కర్మాగారాన్ని ప్రారంభించనుంది. ఈ కంపెనీని పూర్తిగా మహిళలే నడుపుతారని ఇప్పటికే ఓలా సీఈవో భవీశ్ అగర్వాల్ ప్రకటించారు. ప్రపంచంలో అందరూ మహిళలే పనిచేస్తున్న అతిపెద్ద కంపెనీగా ఈ ఫ్యూచర్ ఫ్యాక్టరీ నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు.


ఓ జగన్..
నీ పాలనలో,
దళితుల
బాధలు
చూడు
దళితులకు సంబంధించి
చంద్రబాబు తెచ్చిన 27 పథకాలు
రద్దు చేసింది నువ్వే కదా ?